RNI.No.TELTEL/2013/52694
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 || సంచిక : 05 || ఆదిలాబాద్ || గురువారం, మే 08, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12




# కమాండ్ కంట్రోల్ సెంటర్ ని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

### ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ

## అందుబాటులో ఉండాలి

- విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలి
- సైన్యానికి మనం అండగా నిలుద్దాం
- 'ఆపరేషన్ సిందూర్' పై సమీక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్ : 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సైన్యంతో మనమంతా ఉన్నామనే సందేశం ఇవ్వాలని ఆయన సూచించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి బుధవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు.

## ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ మిలిటరీ కేంద్రాలను టార్గెట్ చేయలేదు


న్యూఢిల్లీ మే 7 : పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి భారత సర్కారు మీడియాకు వెల్లడించింది. ఆ మీడియా సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రితో పాటు ఇద్దరు మహిళా ఆఫీసర్లు పాల్గొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు కల్నల్ సోఫియా ఖురేషి ఆ ఆపరేషన్ గురించి వివరించారు. ఇద్దరు మహిళా ఆఫీసర్లతో మీడియా సమావేశాన్ని నిర్వహించి మహిళా శక్తిని ఇండియా చాటింది. ఆపరేషన్‌కు సిందూర్ అని పేరు పెట్టడంలో నిగూఢ అర్థం దాగి ఉన్నది. పెహల్గామ్ ఉగ్రదాడిలో భర్తలు కోల్పోయిన మహిళలు తమ సిందూరాన్ని కోల్పోయారు. ఆ మహిళలను గౌరవిస్తున్న రీతిలో సిందూర్ అనే పేరు పెట్టారు. విశ్వసనీయమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేశామని, ఆ ఉగ్రవాదులు




సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడ్డారని, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ మిలిటరీ కేంద్రాలను టార్గెట్ చేయలేదని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు. మొత్తం 9 ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. ప్రతిదాడి అంశంలో భారత్ నిగ్రహాన్ని ప్రదర్శించిందని, పాకిస్థాన్ కవ్వింపు చర్యలను ధీటుగా ఎదుర్కొనేందుకు సమాయత్తం అయి ఉన్నామని తెలిపారు. వింగ్ కమాండ్ వ్యోమికా సింగ్.. భారతీయ వైమానిక దళంలో హెలికాప్టర్ పైలెట్. నేషనల్ క్యాడెట్ కార్ప్స్‌లో ఆమె చేశారు. ఇంజినీరింగ్ చదివారు. 2019, డిసెంబర్ 18వ తేదీన ఫ్లయింగ్ బ్రాంచ్‌లో పర్మనెంట్ కమిషన్‌లో చేరారు. కల్నల్ సోఫియా ఖురేషి.. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌లో ఉన్నత అధికారి. భారతీయ సైన్యంలో ఓ ఆర్మీ కాంటింజెంట్‌కు నాయకత్వం వహిస్తున్న తొలి మహిళా ఆఫీసర్‌గా ఉన్నారు.

# గ్రామీణ పర్యాటకంపై ప్రభుత్వ ప్రత్యేక ఫోకస్

- మిస్ వరల్డ్ ఈవెంట్ షెడ్యూల్ లో ప్రభుత్వం
- రూరల్ టూరిజంను ప్రమోట్ చేసేందుకు కంటెస్టెంట్ ల కు ఫీల్డ్ టూర్
- అందాల పోటీలతో తెలంగాణ గ్రామీణ అందాలకు దక్కనున్న ప్రపంచవ్యాప్త ప్రచారం
- మిస్ వరల్డ్ ఈవెంట్ రాష్ట్రంలో గ్రామీణ పర్యాటక వృద్ధికి తోడ్పాటు.


హైదరాబాద్ 07, మే 2025:తెలంగాణ పర్యాటకం అంటే .... ఇప్పటి వరకూ మనకు ఎక్కువ వినిపించే పేరు ఒక్కటే.. అదే తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్. మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణ ను పురస్కరించుకుని సీఎం శ్రీ రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకం ను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యతను ఇస్తుంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్ ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.... 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్ లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు సందర్శించనున్నారు.

ఈవెంట్ లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్టు థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. ఈ నెల 14 న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్ లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్ట్ ను సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన పేరిణి నృత్యం ను తిలకిస్తారు. ఈ నెల15 న మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు ఆధ్యాత్మిక టూరిజం లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్ లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. ఈ నెల 16 న మహబూబ్ నగర్ జిల్లాలోని లోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామం లో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్ హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యత ను ప్రపంచానికి తెలుపడంతో పాటు తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది.

మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు సందర్శించనున్న గ్రామీణ పర్యాటక ప్రదేశాల ప్రత్యేకతలు ఇవే...

**బుద్ధవనం,బౌద్ధ థీమ్ పార్క్...**

తెలంగాణలోని నాగార్జునసాగర్ వద్ద అమరి ఉన్న బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ మరియు సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ధ్యానం, యోగా కార్యక్రమాలు, మైండ్ఫుల్నెస్ ప్రాక్టీస్ల ద్వారా మానసిక ప్రశాంతతను ప్రోత్సహిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి మరియు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. బౌద్ధమతం పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ స్థలాన్ని తప్పక సందర్శించాలి. ప్రకృతి సౌందర్యం, నిశ్శబ్దత మనస్సును ఆత్మావలోకనం చేయడానికి అనువైన వాతావరణాన్ని ఇస్తాయి. బుద్ధవనం ఆధ్యాత్మిక పునరుజ్జీవనం మరియు స్వీయ-అన్వేషణకు ఒక పవిత్ర కేంద్రంగా నిలిచింది!

**వేయి స్థంభాల గుడి...**

హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం యొక్క శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం యొక్క అద్భుతమైన నమూనాగా ఇది. ప్రతి సంవత్సరం వేలాది పర్యాటకులు ఈ గుడిని సందర్శిస్తారు.

**వరంగల్ కోట...**

కాకతీయ రాజవంశం యొక్క వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా మరియు వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళా తోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోట యొక్క ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియజేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది.

**రామప్ప గుడి...**

ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం యొక్క వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. ప్రత్యేకత ఏమిటంటే, గర్భగుడి పైకప్పు తేలికైన ఇటుకలతో నిర్మించబడి, శబ్ద ప్రతిధ్వనిని మార్చే సామర్థ్యం కలిగి ఉంది. ఈ గుడి భూకంపన-నిరోధక నిర్మాణ శైలికి ప్రసిద్ధి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఇక్కడికి వచ్చే పర్యాటకులు కాకతీయుల శాశ్వత కళా వైభవాన్ని తప్పక ప్రశంసిస్తారు.

**పోచంపల్లి చీరలు...**

పోచంపల్లి (పుట్టపాక) ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టు దారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. "ఇకత్" టెక్నిక్లో రంగు వేసిన దారాలు సరిగ్గా మ్యాచ్ అయ్యేలా నేతగార్లు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శిస్తారు. ప్రతి చీర తయారీకి 10-20 రోజులు వరకు సమయం పడుతుంది. 2005లో జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ పొందిన ఈ చీరలు యునెస్కో యొక్క "సిటీ ఆఫ్ క్రాఫ్ట్" గా గుర్తింపు పొందాయి. సాంప్రదాయ రంగులతో పాటు ఆధునిక డిజైన్లతో కూడిన పోచంపల్లి చీరలు భారతదేశం తో సహా విదేశీ మార్కెట్లలోనూ డిమాండ్ కలిగివున్నాయి. సహజ రంగులను ఉపయోగించడం వల్ల ఎకో ఫ్రెండ్లీ గా ఉండటం వీటి ప్రత్యేకత. ప్రపంచ వేదికపై తెలంగాణ సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి ఈ చీరలు.

**పిల్లల మర్రి వృక్షం...**

మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్న పిల్లల మర్రి వృక్షం (పిల్లలమర్రి) ఒక అద్వితీయ ప్రకృతి ఆశ్చర్యం. ఫికస్ బెంగాలెన్సిస్ జాతికి చెందిన ఈ ప్రాచీన వృక్షం సుమారు 700 ఏళ్లకు పైగా చరిత్ర కలిగి ఉంది. 3 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఈ వృక్షం యొక్క ఎయిరియల్ రూట్లు భూమిపైకి వేలాడుతూ, సహజ "స్తంభాల" సృష్టిస్తాయి. స్థానికులకు ఇది సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు సహజ వేదికగా పనిచేస్తుంది. పక్షులు, కీటకాలు, చిన్న జంతువుల ఆవాసానికి ఆశ్రయం ఇచ్చి జీవవైవిధ్యాన్ని కాపాడుతుంది. స్థానిక పురాణాల ప్రకారం. ప్రతి సంవత్సరం ఇక్కడికి వేలాది పర్యాటకులు విచ్చేసి, ఈ ప్రకృతి విస్మయాన్ని ఆరాధిస్తారు. ప్రభుత్వం ఇది ఒక పరిరక్షిత స్మారకంగా గుర్తించింది. ప్రాచుర్యం, పర్యావరణ ప్రాధాన్యతలతో ఈ వృక్షం తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి సంకేతం!

**యాదగిరిగుట్ట దేవాలయం...**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటి. ఇది పంచముఖ నరసింహ స్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందింది. గుట్ట పైకి 120 మెట్లు ఎక్కి చేరుకునే ఈ దేవస్థానం చరిత్ర చాళుక్యుల కాలానికి చెందినది. 2016లో ప్రభుత్వం దీన్ని రాజస్థాన్ మార్బుల్, బంగారు పూతలతో అలంకరించింది. ప్రధాన గర్భగుడిలో స్వయంభూ శిలారూపంలో నరసింహుడు, లక్ష్మీదేవి ఏకీభావంతో కనిపిస్తారు. ద్రవిడ, చాళుక్య వాస్తుశైలి మిళితమైన ఈ ఆలయం తెలంగాణలో ఆధ్యాత్మిక-పర్యాటక మహత్వాన్ని సార్థకం చేస్తోంది.



### నాకు భయం లేదు.. నిరాశ లేదు.. విచారం లేదు.

## భారత్ పై ప్రతీకారం తీర్చుకుంటా.

### ప్రధాని మోడీని, భారత్ ను నాశనం చేస్తా" : మసూద్ అజార్ లేఖ

న్యూ డిల్లీ మే 7: భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పై మసూద్ అజార్ లేఖ విడుదల చేశాడు. "నాకు భయం లేదు.. నిరాశ లేదు.. విచారం లేదు. భారత్ పై ప్రతీకారం తీర్చుకుంటా. ప్రధాని మోడీని, భారత్ ను నాశనం చేస్తా" అంటూ లేఖలో పేర్కొన్నాడు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు భారత ఆర్మీ.. పాక్ లోని ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో విరుచుకుపడింది. మంగళవారం అర్ధరాత్రి ఉగ్రస్థావరాలపై భారత సైన్యం బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని 10 మందితోపాటు నలుగురు సన్నిహితులు భారత ఆర్మీ దాడుల్లో ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

## సరిహద్దులో ఉద్రిక్తత ప్రధాని మూడు యూరప్ దేశాల పర్యటనలు రద్దు

న్యూ డిల్లీ మే 7 : పహల్గామ్ టెర్రర్ ఎటాక్ కు ప్రతీకారంగా భారత సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్(పిఓకె)లో తొమ్మిది ఉగ్రస్థావరాలపై దాడులు చేసింది. తాము కూడా సరైన సమయం చూసి భారత్ పై దాడి చేస్తామని పాక్ ప్రకటించింది. దీంతో భారత్, పాక్ సరిహద్దులో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలను రద్దుచేసుకున్నారు. మే 13 నుంచి 17వ తేదీ వరకు క్రొయేషియా, నార్వే, నెదర్లాండ్స్‌లో ప్రధాని మోడీ పర్యటించాల్సి ఉంది. అయితే, 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ప్రస్తుతం సరిహద్దులో టెన్షన్ వాతావరణం నెలకొనడంతో మూడు యూరప్ దేశాల పర్యటనలు ప్రధాని రద్దు చేసుకున్నారు.

## సంపాదకీయం

### అనారోగ్యాన్ని'కొని' తెచ్చుకోవద్దు!

మండు వేసవికాలం. రంగురంగుల మామిడి పండ్లతో మార్కెట్లు కళకళలాడు తుంటాయి. "పళ్లల్లో రారాజు" అని ముద్దుగా పిలుచుకునే ఈపండు కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, ఈమధ్యకాలంలో "అంతా మాయాబజార్" అన్న చందంగా, సహజ సిద్ధంగా కాకుండా కృత్రిమ పద్ధతుల్లో మామిడి పండ్లను త్వరగా పండించేస్తున్నారు. ఇలాంటి "పైపూతలు" పూసిన పండ్ల వల్ల ప్రజల ఆరోగ్యం ఆగమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మార్కెట్‌కు వచ్చిన మామిడి పండ్లు మంచివా? లేదంటే కృత్రిమంగా పండించినవా? వాటిని ఎలా గుర్తించాలన్న విషయంలో ప్రజలకు సరైన అవగాహన లేదు. దీంతో అనారోగ్యాన్ని 'కొని'తెచ్చుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బంగనపల్లి, నీలం, రసం, తోతాపురి, బేనిషన్ వంటి రకాలకు మంచి పేరుంది. కానీ, నాసిరకం పండ్లను గుర్తించక అనారోగ్యం బారినపడుతున్నారు. మామిడి కాయలను "నిమిషాల్లో నిప్పులు కక్కేలా" పండించడానికి వ్యాపారులు ఎక్కువగా వాడుతున్న రసాయనం కార్బైడ్, దీనినే కాల్షియం కార్బైడ్ అని కూడా అంటారు. ఇది చూడటానికి పైకి మెత్తగా లోపల వెన్నపూస అన్నట్లు తెల్లగా లేదా బూడిద రంగులో ఉంటుంది. ఈ కార్బైడ్‌ను మామిడి కాయల మధ్యలో పెట్టి నీళ్లు చల్లితే చాలు, అగ్గి రాజుకున్నట్టు ఎసిటిలీన్ అనే వాయువు విడుదలవుతుంది. ఇది సహజంగా పండ్లు పండడానికి కారణమయ్యే ఇథిలీన్ వాయువును పోలి ఉన్నప్పటికీ, అసలు సిసలైంది కాదు, అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కొంతమంది వ్యాపారులు తక్కువ ఖర్చు ఎక్కువ లాభం అనే సూత్రంతో నిషేధిత రసాయనమైన ఇథిఫోన్‌ను కూడా అధిక మోతాదులో వాడుతున్నారు. ఈ రసాయనాన్ని మామిడి పండ్లు ముగ్గేందుకు ప్రత్యక్షంగా ఉపయోగం చడానికి అనుమతి లేదు. ఇది కూడా ఇథిలీన్‌ను విడుదల చేస్తుంది, కానీ దీని అధిక వినియోగం పండ్ల నాణ్యతనుమట్టి కొట్టేలా చేస్తుంది, ఆరోగ్యానికి 'చేటు చేస్తుంది. ఇథిఫోన్‌ను పొడి రూపంలో చిన్న సాచెట్‌లలో ప్యాక్ చేసి పండ్లతో నేరుగా సంబంధం లేకుండా ఉపయోగించవచ్చు. ఈ సాచెట్లు ఇథిలీన్ గ్యాస్‌ను విడుదల చేస్తాయి. తద్వారా పండ్లు పండుతాయి. అయితే, ఇథిఫోన్‌ను నేరుగా పండ్లపై చల్లడం లేదా అధిక మోతాదులో ఉపయోగించడం ఆహార భద్రత ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఎఐ) నిబంధనలకు విరుద్ధం. ఎఫ్ఎస్ఎస్ఎఐ చట్టాల ప్రకారం కాకుండా విరుద్ధంగా వీటిని వాడితే "మూల్యం చెల్లించక తప్పదు". ఈ విషయంలో కోర్టులు కూడా కాల్షియం కార్బైడ్ వాడకాన్ని తీవ్రంగా పరిగణించాయి. ఢిల్లీ హైకోర్టు దీన్ని విషం ఇవ్వడం తో సమానమని "తీర్పు చెప్పింది". ఇతర రాష్ట్రాల కోర్టులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాయి.

కార్బైడ్, ఇథిఫోన్ వంటివాటితో పండించిన మామిడి పండ్లను తింటే ఆరోగ్యం గుల్లనే అవుతుంది. కార్బైడ్‌లో ఆర్సెనిక్, ఫాస్పరస్ వంటి విషపు కుంపట్లు ఉంటాయి. వీటి ప్రభావంతో తలనొప్పి, కళ్లు తిరగడం, వికారం, వాంతులు, కడుపు నొప్పి, అతిసారం వంటి సమ స్యలు చుట్టుముడతాయి. దీర్ఘకాలికంగా ఇది నాడీ వ్యవస్థను కుప్పకూల్చే ప్రమాదం ఉంది. గర్భిణులు, పిల్లలపై దీని ప్రభావం ఉంటుంది. ఇంకా చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కడుపులో మంట వంటి ఇబ్బందులు కూడా ఉంటాయి. ఇది కాలేయం, మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. దీన్ని గుర్తించేదెలా?అన్న సందేహం ఎవరికైనా వస్తుంది. సహజంగా పండిన పండ్లు ఒకే రంగులా ఉండదు, అక్కడక్కడ కొద్దిగా ఆకుపచ్చగా ఉంటాయి. కృత్రిమంగా పండించినవి మాత్రం మెరుగు పెట్టినట్టు ఒకే రంగులో మెరిసిపోతుం టాయి. సహజ పండ్లకు నోరూరించే తీయటి వాసన ఉంటుంది, కానీ వీటికి అంత వాసన ఉండదు, లేదా రసాయనాల ముక్కు చీదుకునే వాసన వస్తుంది. సహజ పండ్లు మెత్తగా ఉంటే, కృతిమపండ్లు పైకి మెత్తగా ఉన్నా లోపల రాయిలా గట్టిగా ఉంటాయి. కొన్నిసార్లు వాటిపై నల్లటి మచ్చలు కూడా కనిపిస్తాయి.రుచిలో కూడా తేడా ఉంటుంది, సహజ పండ్లు పూర్తిగా తియ్యగా ఉంటే, వీటికి రుచి అంతగా ఉండదు లేదా పుల్లగా అనిపించవచ్చు. ఒకవేళ మీరు పొర పాటున ఇలాంటి పండ్లను కొంటే, వాటిపై ఉండే రసాయనాలను కొంత వరకు తగ్గించడానికి నీటితో బాగా కడగడం, ఉప్పు నీటిలో, వెనిగర్ లేదా బేకింగ్ సోడా ద్రావణంలో నానబెట్టడం వల్ల ఉపరి తలంపై ఉండే రసాయనాలు కొంత వరకు పనిచేస్తా యి. కానీ పూర్తిగా తొలగించలేమన్నది గుర్తుంచు కోవాలి. అధికారులు కూడా కృత్రిమపండ్లు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మార్కెట్లలో విరివిగా నాణ్యత పరీక్షలు చేయాలి.ప్రజలకు కూడా సరైన అవగాహన కల్పించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యతగా భావించాలి.

# ముందడుగు వేయని 'స్టార్టప్'

భారతదేశంలో అధిక శాతం మంది స్వయం ఉపాధి రంగంలో ఉపాధి పొందుతున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికమని ఐఎస్ఒ నివేదించింది. ఒకరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి చూసుకోవాలి అని మన నేతలు నిత్యం చేసే ప్రచారాన్ని చూసి ఇది మంచిది అని అనుకోడానికి లేదు. ఎందుకంటే భారతదేశంలో ముఖ్యంగా స్వయం ఉపాధి రంగం దారుణంగా ఉంది. స్వయం ఉపాధి రంగం లో స్థిరపడాలనుకునే వారికి ప్రోత్సాహం ఉండదు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థలలో భారతదేశం అగ్రగామిగా ఉండేది. ప్రతి సంవత్సరం వేలాది కొత్త ఆలోచనలతో, వెంచర్లు, ప్రణాళికలు ఉద్భవిస్తున్నాయి. స్టార్టప్ ఇండియా వంటి ప్రభుత్వ చొరవతో ప్రోత్సహించబడిన సహాయక వాతావరణం ఉన్నప్పటికీ, అద్భుతమైన సంఖ్యలో స్టార్టప్‌లు ఒకటి రెండు సంవత్సరాలకు మించి మనుగడ సాగించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. దాదాపు 80% - 90% భారతీయ స్టార్టప్‌లు మొదటి ఐదు సంవత్సరాలలోపు మూసివేయబడుతున్నాయని. 8 శాతం మాత్రమే దశాబ్దం దాటి మనుగడ సాగిస్తున్నాయి అని పరిశ్రమ డేటా వెల్లడిస్తుంది. ఈ వైఫల్యాల మూల కారణాలపై ఇటీవల లోతైన పరిశోధన క్లిష్టమైన సర్వే, నిజ నిర్ధారణ కమిటీలు, నిర్లక్ష్యం చేయబడిన ప్రాథమికాలను వెల్లడిస్తుంది. ఉత్పత్తి మార్కెట్ ఫిట్ లేకపోవడం, అనేక స్టార్టప్‌లు తమ సమర్పణలను నిజమైన మార్కెట్ అవసరాలకు సమలేఖనం చేయడంలో విఫలమవుతాయి. వినూత్న ఆలోచనలు తరచుగా తమ సమయానికి చాలా ముందుండటం లేదా లక్ష్య జనాభాకు అసంబద్ధంగా ఉండటం ద్వారా మార్క్‌ను కోల్పోతాయి. పేలవమైన ఆర్థిక ప్రణాళిక, అసమర్థమైన నగదు ప్రవాహ నిర్వహణ, ప్రారంభ దశ ఆదాయ అంచనాలలో అతిగా చూపించడం, ఆశావాదం స్థిరమైన కార్యకలాపాలకు దారితీస్తాయి. అసమర్థ నాయకత్వం, కోర్ టీంలో సఖ్యత లేకపోవడం, ఆలోచనల్లో సారూప్యత లేకపోవడం, బృంద సంఘర్షణలు, వ్యవస్థాపకులు తరచుగా నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. స్టార్టప్ ప్రధాన భాగాన్ని బలహీనపరుస్తున్నారు. తగినంత నిధులు లేకపోవడం లేదా తప్పుదారి పట్టించడం, స్టార్టప్‌లు తగినంత మూలధనాన్ని సేకరించడం లేదా నిధులను దుర్వినియోగం చేయడం వలన అకాల స్కేలింగ్ లేదా కార్యాచరణ విచ్ఛిన్నం సంభవిస్తాయి. బలహీనమైన మార్కెటింగ్, కస్టమర్ సముపార్జన వ్యూహా లు, బలమైన బ్రాండింగ్, లక్షిత ప్రచారం లేకుండా అనేక స్టార్టప్‌లు పోటీ మార్కెట్లలో పట్టు సాధించడంలో విఫలమవుతాయి. నియంత్రణ, సమ్మతి సవాళ్లు, నిపుణుల మార్గదర్శకత్వం లేకుండా భారతదేశం సంక్లిష్టమైన చట్టపరమైన దృశ్యాన్ని నావిగేట్ చేయడం తరచుగా వైఫల్యాలకు దారితీస్తుంది.

సాంకేతికత ఉత్పత్తి, అభివృద్ధి సమస్యలు, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, పేలవమైన స్కేబిలిటీ తరచుగా ఉత్పత్తి విశ్వసనీయతను అలాగే వినియోగదారు సంతృప్తిని దెబ్బతీస్తాయి. సరికాని స్కేలింగ్ వ్యూహాలు, స్థిరమైన కార్యాచరణ పునాది లేకుండా చాలా వేగంగా లేదా చాలా నెమ్మదిగా స్కేలింగ్ చేయడం వల్ల అవకాశాలు లేదా ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుంది. కస్టమర్ ఫీడ్ బ్యాక్‌ను నిర్లక్ష్యం చేయడం, వినియోగదారు ఇన్‌పుట్‌ను విస్మరించడం, ఫీడ్ బ్యాక్ ఆధారంగా పునరావృతం చేయడంలో విఫలమవడం నిష్క్రమణ, గందరగోళానికి దారితీస్తుంది. తీవ్రమైన మార్కెట్ పోటీ, తమను తాము వేరు చేసుకోలేని స్టార్టప్‌లు బాగా నిధులు సమకూర్చుకున్న లేదా మరింత వినూత్నమైన పోటీదారులకు నష్టపోతాయి. పేలవమైన నియామకం, బృంద నిర్మాణం, బలహీనమైన టీం డైనమిక్స్, అస్పష్టమైన పాత్రలు తక్కువ ధైర్యం, అసమర్థతకు దారితీస్తాయి. మార్కెట్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనా వేయడం, సమగ్ర పరిశోధన లేకుండా అతిగా సంతృప్త లేదా తక్కువ డిమాండ్ ఉన్న మార్కెట్లలోకి ప్రవేశించడం వల్ల పనితీరు తగ్గడం వలన నిష్క్రమణ జరుగుతుంది. భారతదేశం ఫ్లిప్‌కార్ట్, జొమాటో, పెటిఎం వంటి యునికార్న్‌ల విజయగాథలు ఉన్నప్పటికీ అధిక వైఫల్య రేటు వాస్తవిక ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన అమలు, నిరంతర మార్కెట్ తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ఔత్సాహిక వ్యవస్థాపకులకు సందేశం స్పష్టంగా ఉంది. ఆవిష్కరణ మార్కెట్ వాస్తవాలపై ఆధారపడి ఉండాలి. బలమైన నాయకత్వం ద్వారా మద్దతు ఇవ్వాలి. అలాగే దృఢమైన ఆర్థిక కార్యాచరణ వ్యూహాలపై నిర్మించబడాలి. స్వభావ రీత్యా భారతీయులు రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడనివారు, స్వార్థపరులు, దురాశపరులు. ఇలాంటి లక్షణాలు కొత్త వెంచర్‌కు అసురక్షిత వాతావరణాన్ని సృష్టిస్తాయి. వాస్తవానికి బ్యాంకులు, ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి నిధులు పొందడం ఒక సమస్య.

ప్రభుత్వ మద్దతు కేవలం ప్రచారం తప్ప ఆచరణలో శూన్యం. కొత్త ఆలోచనలు ప్రోత్సహించడానికి ఎటువంటి వ్యవస్థ లేదు. భారతీయ ప్రజలు కొత్త ఉత్పత్తులను అంగీకరించరు. స్టార్టప్‌ల వైపు నుండి, ఇందులో పాల్గొన్న వ్యక్తులు వారు అందించే దానికంటే డబ్బుపై ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. పని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉండదు. పని సంస్కృతి చెత్తగా ఉంటుంది, కంపెనీ పట్ల విధేయత లేదు. వ్యవస్థాపకుడు ఉద్యోగుల పట్ల, ఉద్యోగులు యజమాని పట్ల విధేయత చూపరు. క్లుప్తంగా చెప్పాలంటే, భారతదేశానికి మెదడు లేదు, శక్తి లేదు, పర్యావరణం లేదు లేదా కొత్త ఆలోచనలను పెంపొందించడానికి వాటిని లాభదాయక వ్యాపారాలుగా మార్చడానికి డబ్బు లేదు.

# విజ్ఞత కోల్పోతున్న ట్రోల్ దాడులు

కాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడిలో భర్తను కోల్పోయిన హిమాన్షి, తండ్రిని కోల్పోయిన ఆరతి మీనన్‌పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వ్యక్తిత్వ హననం జరుగుతున్నది. భర్త వినయ్ నర్వాల్ మృతదేహం ముందు కూర్చుని విలపిస్తున్న హిమాన్షి నర్వాల్ ఫోటో ప్రపంచమంతా వైరల్ అయ్యింది. ఆ ఫోటో ఒక్కటి చాలు! దేశమంతటా ఉగ్రవాద వ్యతిరేకత వెల్లువెత్తడానికి. తండ్రిని కోల్పోయిన కేరళకు చెందిన ఆరతి మీనన్ తన పిల్లలను కాపాడుకున్న తీరు మానవత్వం వున్న ప్రతి ఒక్కరిని కన్నీరు కార్చేలా చేసింది. మన రాష్ట్రానికి చెందిన చంద్రమౌళిని మోకాళ్ళపై కూర్చోబెట్టి భార్య, కూతురు ఎదురుగానే తలలోకి బుల్లెట్లు దించిన తీరును వారు చెబుతుంటే మన ఎదురుగానే జరిగినంత భీతి కలిగింది. ఈ తల్లులు ఇంత శోకంలో కూడా దేశ హితం కోసం ఏది చెప్పాలో, ఏది చెప్పకూడదో విచక్షణతో మాట్లాడారు. శాంతి కావాలి, ఉగ్రవాదాన్ని అంతం చేయండి, చంపిన వారు ముస్లింలే కానీ తిరిగి వెనక్కి రావడానికి సహాయపడిన వారు కూడా ముస్లింలే, కాల్చిన వారి మతాన్ని బట్టి వ్యవహరించకండి.. అని గొప్పగా హితవు పలికారు. మన దేశ గౌరవాన్ని మరో మెట్టు ఎక్కించారు. ఇలాంటి మహోన్నతులపై ఉన్మాదం తలకెక్కిన ముష్కరులు సభ్య సమాజం సిగ్గుపడేలా, నాగరికతను సింధూ నదికి దూరంగా విసిరేసేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. వారు ఉగ్రవాద బాధితులన్న సానుభూతి, మహిళలన్న విజ్ఞత కోల్పోయి నీచాతినీచంగా ట్రోల్ చేస్తున్నారు. హిమాన్షిపై చేసిన ఒక క్రూరమైన పోస్టు "ఈనీ కూడా చంపితే అప్పుడు సపోర్టు చేసేది తురకలకి", "ఇదే తన భర్తను చంపడంలో సహాయం చేసింది". ఆరతి మీనన్‌పై కూడా ఇలాంటి ఘోరమైన పోస్టులు పెడుతున్నారు. సాయుధ ఉగ్రవాదులు వారి ఆత్మీయులను బలిగొంటే, ఈ సోషల్ మీడియా ఉగ్రవాదులు వారి వ్యక్తిత్వాన్ని, వాక్ స్వాతం త్ర్యాన్ని, దేశం పట్ల వారి నిబద్ధతను బలి తీసుకుంటున్నారు. ఉన్మాదం తలకెక్కిన వారి చేతిలో వున్న ఆయుధాలే కాదు, సామాజిక మాధ్యామాలు కూడా మనల్ని బలి తీసుకుంటాయి. వాటి నుండి వచ్చిన తూటాలు శరీరాన్ని ఛిద్రం చేస్తే, వీటి నుండి వచ్చే పోస్టులు మనసును ధ్వంసం చేస్తాయి. వాడు మతాన్ని అడిగి మరీ కాల్చేస్తే, వీడు మానవత్వాన్ని మొలకెత్తకుండా కాల్చేయజూస్తున్నాడు. బయటకు వేర్వేరుగా కనిపించే ఈ ఉగ్రవాదులు నిజంగా వేరు కాదు. వారి లక్ష్యం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం, మత ఘర్షణలు పెట్టడం, ప్రజల ఐక్యతను చీల్చడం. ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్ పెహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని దేశం యావత్తు నిరసించింది, బాధితులను తమ కుటుంబ సభ్యులుగా భావించి విలపించింది. మతాలకు, ప్రాంతాలకు అతీతంగా దేశమంతటా ఒకే కంఠంతో ఉగ్రవాద చర్యలను ఖండించింది. గతంలో ఎన్నడూ లేనంతగా కాశ్మీర్ ప్రజలు కూడా ఈ అమానుష కాండను తీవ్రంగా వ్యతిరేకించారు. అందరికంటే ముందుగా అక్కడ బంద్ పాటించారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలను అక్కున చేర్చుకున్నారు, మనో ధైర్యాన్ని ఇచ్చారు, తక్షణ సపర్యలు చేశారు. గాయపడిన వారిని కిలో మీటర్ల కొద్దీ మోసుకు వచ్చారు. చనిపోయినవారికి మార్చురీ వద్ద ఏర్పాట్లు చేసి శోక హృదయాలతో సాగనంపారు. బాధితులకు ఆశ్రయం ఇచ్చారు. కలిగిన దాంట్లోనే భోజనాలు పెట్టారు. ఉచితంగా ఆటో, ట్యాక్సీల్లో రైల్వేస్టేషన్, విమానాశ్రయాలకు చేర్చారు. ఇలాంటి కొన్ని సంఘటనలు సోషల్ మీడియా ద్వారా బయట ప్రపంచానికి తెలిశాయి. బయటకు రాని, రికార్డు కాని అనేక రూపాల్లో స్థానికులు మతం, కులం, ప్రాంతం బట్టి కాకుండా సాటి మనుషులుగా, తమ అతిథులుగా అనుకుని స్పందించారు. మానవత్వంతో, భారతీయులమనే భావనతో చేశారు. వారికి తెలుసు ఉగ్రవాదానికి భిన్నంగా ప్రవర్తించినా, విమర్శించినా జరిగే పరిణామాలు ఏమిటో వారికి అనుభవంలో చాలా తెలుసు, అయినా ఎందుకు స్పందించారు. మేము వారు వేరువేరు, మతం చాటున ఒకే తీరుగా చూడద్దొండి అంటూ పర్యాటకులను వేడుకున్నారు. మనమంతా భారతీయులం అని గొంతెత్తి చాటారు. ఆయుధాలు కలిగిన ఉన్మాదులతో తలపడితే ఏం జరుగుతుందో తెలిసి కూడా సయ్యద్ ఆదిల్ షా ను ఆత్మార్పణకు సిద్ధపడేలా చేసింది ఒకవైపు కాల్పులు జరుగుతుంటే గాయపడిన పిల్లవాడిని 11 కి.మీటర్లకు పైగా వీపున మోసుకుంటూ హుస్సేన్‌ను ఆ కొండల్లో నడిచేలా చేసింది నిజమైన మానవత్వం, అదే నిజమైన భారతీయత. కళ్ళ ముందు తమ వారిని కోల్పోయి దుఖ:ంలో వున్నవారికి ఈ దృశ్యాలు ఎక్కడో జీవితం పట్ల, దేశం పట్ల ప్రేమను, నమ్మకాన్ని నిలిపాయి. అందుకే ఇళ్ళకు తిరిగివచ్చిన బాధితుల్లో ఏ ఒక్కరూ కూడా స్థానిక ముస్లింలను ఒక్క మాట అనకపోగా వారిని అనేక విధాలుగా మెచ్చుకున్నారు.

ఇదే దేశంలోని సామాజిక మాధ్యమాల ముష్కరులకు కోపం తెప్పించింది. ఈ దాడులను ఆధారంగా చేసుకుని హిందూ, ముస్లిం మత ఘర్షణలు పెట్టాలనుకునే వారు విచక్షణ కోల్పోయేలా చేసింది. భర్తలను, తండ్రులను, అన్నలను కోల్పోయిన బాధితులంతా ఉగ్రవాదుల దుర్మార్గాలతో పాటు దేశీయ ముస్లింల మీద ఏదో రూపంలో విరుచుకుపడాలని భావించిన ఉన్మాదుల ఆగ్రహానికి కారణమైంది. హిమాన్షి ఏం మాట్లాడింది! "నా భర్త ఎక్కడున్నా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని%ొ%దేశం మొత్తం అతని కోసం ప్రార్థించాలని%ొ%నేను కోరుకుంటున్నాను. ముస్లింలు లేదా కాశ్మీరీలను ప్రజలు వ్యతిరేకించాలని మేం కోరుకోవడంలేదు. మాకు శాంతి కావాలి, శాంతి మాత్రమే కావాలి. అయితే మాకు న్యాయం కావాలి". ఈ వాఖ్యలు చేసిన ఆమెలో ఎంతటి స్థిరచిత్తం వుందో, ఎంతటి విజ్ఞత వుందో మెదడు వున్న ప్రతి ఒక్కరిని ఆలోచింపచేసింది. తమ ఆయుష్షు కూడా పోసుకుని నూరేళ్ళు బతకమని ఎన్ని హృదయాలు దీవించాయో! ఈ ఆణిముత్యాలు కొందరికి రుచించలేదు. ద్వేషంతో ఊగిపోయే కషాయ నెటిజన్లు ఆమెపై విరుచకు పడ్డారు. హిమాన్షి జెఎన్‌యు లో చదివిందని, తన భర్త మరణాన్ని సామాజిక, రాజకీయ నిచ్చెన ఎక్కడానికి ఒక అవకాశంగా చేసుకొని ఇలాంటి శాంతి సందేశాలు ఇస్తుందని, కాశ్మీరు హనీమూన్ 'ఆమె ఏర్పాటు చేసిందని' ప్రభుత్వం ఇచ్చే పరిహారం, పెన్షన్ ఆమెకు ఇవ్వకూడదని, ఆమెకు ముస్లిం స్నేహితులు వున్నారని, 'ఆమె జాతి వ్యతిరేకి', 'వారి%ొ%సానుభూతిపరురాలు' అంటూ తమ చేతికి, నోటికి అడ్డూ అదుపు లేకుండా పోస్టులు పెడుతున్నారు. ఈ దుర్మార్గంపై జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ స్పందించారు. ఇలాంటి పోస్టులు వెంటనే ఆపండి, మహిళకు తన అభిప్రాయాలు, ఆలోచనలు చెప్పే హక్కును కాలరాస్తారా? అంటూ ప్రశ్నించారు. ఏదైనా అంగీకారం లేదా భిన్నాభిప్రాయాన్ని ఎల్లపుడూ మర్యాదగా, రాజ్యాంగ హద్దులకు లోబడి స్పందించాలని చెప్పారు. కేరళకు చెందిన ఆరతి మీనన్ తన పిల్లలను వెంటబెట్టుకుని తండ్రితో కలిసి కాశ్మీరుకు వెళ్లింది. తన తండ్రిని కాల్చవద్దని ఉగ్రవాదులను ఎంతగా వేడుకున్నా కనికరించకుండా అతి సమీపం నుండి ఆయునను కాల్చేశారు. తీవ్ర విషాదంలో కూరుకుపోయిన ఆరతి మీనన్‌కు ఇద్దరు స్థానిక యువకులు అండగా నిలిచి ఆమె పిల్లలను చేరదీసి, ఆమె తండ్రి శవానికి పరీక్షలు పూర్తి చేయించి, ప్రయాణ ఏర్పాట్లు చేసి పంపారు. కేరళకు తిరిగివచ్చిన ఆరతి స్పందిస్తూ "ఈ ప్రయాణం నాకు ప్రియమైన తండ్రిని దూరం చేసింది. కానీ ఇద్దరు సోదరులను ఇచ్చింది. ఒకరు డ్రైవర్ ముసాఫిర్, మరొకరు సమీర్. వారు ప్రతి విషయంలో నాకు తోడుగా నిలిచారు. తెల్లవారుజామున మూడు గంటల వరకు నా దగ్గరే వుండి నన్ను ఒక సోదరిగా చూసుకున్నారు" అని చెప్పింది. మతం-ఉగ్రవాదం- మానవత్వం వేర్వేరు అని తన అనుభవం నుండి చెప్పడాన్ని భారత్ మాతా కీ జై అనే వారు సహించలేకపోయారు. "ఆమె లాంటి పిల్లలు పుట్టడం కంటే లేకుండా వుండటమే మంచిది", "ఆమె మాటలు అసహ్యకరం" అంటూ అత్యంత నీచంగా దుర్భాషలాడుతూ పోస్టులు పెట్టారు.

ఇలాంటి పోస్టులు పెడుతున్నవారి ఫేస్‌బుక్ ప్రొఫైల్ ఫోటోల్లో శ్రీరాముడు, ఆంజనేయస్వామి బొమ్మలు, కాషాయ జెండా, అఖండ భారత ఫోటోలు వుంటున్నాయి. ఇంత నీచంగా ట్రోల్ చేసే ధైర్యం వీరికి అక్కడి నుండే అందుతుంది. శీలం, జ్ఞానం, గర్భ సాంస్కారం, హిందూ సంస్కృతి, 'నారీ శక్తి వందన్ చట్టం', బేటీ బచావో' అంటూ చెప్పే మాటలకు వీరి చేతలకు నకశిఖ పర్యంతమంత తేడా వుంది. కాశ్మీర్ దారుణంపై దేశమంతా ఉగ్రవాదం, దానికి ఆధారంగా వున్న పొరుగు దేశంపై ఆగ్రహావేశాలతో వుంటే, ఉగ్ర బాధితులనే బాధించగల వారిని మనుషులు అనగలమా? బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారి విడుదల ఉత్సవాలు, ఉత్తరప్రదేశ్ ఉన్నావోలో దళిత మహిళపై హత్యాచారానికి పాల్పడిన నేరగాళ్ళ ఊరేగింపు, కాశ్మీర్ కథువాలో ఎనిమిదేళ్ళ బాలికను గుడిలో అత్యాచారం చేసి చంపేసిన నిందితులు తల ఎత్తుకుని దేశ పాలకుల పక్కన నిలచిన ఫోటోలు, మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన వీడియోలు దేశమంతా ప్రచారం చేయగలిగే నీచ మనస్తత్వం ఎవరికి వుంటుంది? ఆధునిక సమాజంలో ఉన్నత చదువులు చదివి స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను చెప్పడానికి ప్రయత్నిస్తున్న అనేక మంది మహిళలు తీవ్రమైన సామాజిక మాధ్యమాల హింసకు గురవుతున్నారు. ప్రముఖ సామాజికవేత్తలు స్వాతి చతుర్వేది, అరుంధతీ రారు, గుజరాత్ ఫైల్స్ రచయిత రాణా ఆయూబ్, తులసీ చందు ఇలా ఒక్కరేమిటి అనేక మంది ఇలాంటి హింసను నిత్యం అనుభవిస్తున్నారు. హత్యాచారాలకు, హత్యలకు పాల్పడే ఉన్మాదులను వ్యతిరేకించినంత మాత్రాన ఈ సమస్య తీరదు. ఇలాంటి వారిని ఎందుకు శిక్షించడం లేదని దేశ పాలకులను ప్రశ్నించాలి. ఇలాంటి వారి వెనుక వున్న మతోన్మాద సంస్థలను నిలదీయాలి. బాధితుల పక్షాన నిలవాలి.

# అనువంశిక ఎర్ర రక్తకణాల

## రుగ్మతగా తలసేమియా

అనువంశిక రక్త రుగ్మతగా గుర్తించబడిన తససేమియా వ్యాధితో దాదాపు 3.4 శాతం ప్రపంచ జనాభా బాధపడుతున్నట్లు అంచనా. భారత్‌లో ప్రతి ఏట పది వేలకు పైగా పిల్లలు తలసేమియా వ్యాధి బారిన పడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తలసేమియా వ్యాధిగ్రస్థుల్లో తరుచుగా హీమోగ్లోబిన్ శాతం తగ్గడం, త్వరగా అలసిపోవడం కనిపిస్తుంది. వ్యాధి తీవ్రత మరింత పెరిగితే రక్తహీనత ఏర్పడి రక్త మార్పిడి ద్వారా రక్తాన్ని అందించడం చేయవలసిన అత్యవసర పరిస్థితులు కూడా వస్తాయి. తలసేమియాకు పూర్తి వైద్య చికిత్స లేదు, కాని వ్యాధి అదుపులో ఉంచుకోవడం మాత్రవే మన చేతిలో ఉందని తెలుసుకోవాలి. తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ చొరవతో 1994లో ఏర్పడిన అంతర్జాతీయ తలసేమియా దినం రోజున వ్యాధిగ్రస్తులకు, సహాయకులను తగు అవగాహనలు కల్పించడం, వ్యాధి లక్షణాలను వివరించడం, వైద్య సూచనలు తీసుకోవడం లాంటి అంశాలను చర్చించడం జరుగుతుంది. తలసేమియా రోగుల్లో అవగాహన పెంచడం, ఆత్మవిశ్వాసం ఇవ్వడం, తగు చేయూతలను ఇవ్వడం లాంటి అంశాలను చర్చించడానికి ప్రతి ఏట 08 మే రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ తలసేమియా దినం (ఇంటర్నేషనల్ తలసేమియా డే)"గా పాటించడం ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ తలసేమియా దినం-2025 ఇతివృత్తంగా "టుగెదర్ ఫర్ తలసేమియా : యునైటింగ్ కమ్యూనిటీస్, ప్రియారిటైజింగ్ పేషంట్స్" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. అనువంశిక వ్యాధి కావడంతో పెళ్లికి ముందు జంట తలసేమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవడం ఒక ఉత్తమ మార్గంగా గుర్తించాలి. తలసేమియా రోగులు పోషకాహారం తీసుకోవడం, శారీరక శ్రమను వైద్యుల అనుమతుల మేరకు చేయడం, సాధారణ పిల్లలకు టీకాలు ఇప్పించడం, రోగులకు అవగాహన కల్పించడం నిరంతరం కొనసాగాలి. ఎముకల బలహీనత, గుండె సంబంధ సమస్యలు, యెల్లో చర్మం, పిల్లల్లో పెరుగుదల మందగించడం, కడుపు వాపు, ముదరు రంగులో మూత్రం రావడం లాంటి లక్షణాలు అధికంగా కనిపిస్తాయి. వ్యాధిగ్రస్తుల్లో కాలేయం, నుదురు, చెంపలు, ప్లీహం వాపు లాంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. తలసేమియా రోగుల్లో కామెర్ల వ్యాధి కూడా సోకే ప్రమాదం లేకపోలేదు. అనువంశిక రక్త రుగ్మత అయిన తలసేమియాకు సరైన చికిత్స లేనప్పటికీ, వ్యాధి అదుపు చేయడంలో వైద్య చికిత్సలు దోహదపడతాయని తెలుసుకోవాలి. ఎర్ర రక్త కణాల్లో లోపం వల్ల ఏర్పడిన తలసేమియా వ్యాధి ఆల్ఫా, బీటా, డెల్టా అనబడే మూడు రకాల తలసేమియాలు కనిపిస్తాయి. తలసేమియా రకాన్ని బట్టి వ్యాధి చికిత్సలు వేరు వేరుగా ఉంటాయి. అంతర్జాతీయ తలసేమియా దినం వేదికగా పౌర సమాజం తలసేమియా రోగులకు తగు ధైర్యాన్ని అందించడం, ఆపన్నహస్తాల గొడుగులు పట్టడం మన కనీస కర్తవ్యంగా భావిద్దాం, తలసేమియా మరణాలను కట్టడి చేద్దాం.

# మానవీయ స్వచ్ఛంద సేవలో అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ

నోబెల్ శాంతి బహుమతి-1901 గ్రహీత హెన్రీ డ్యునాంట్ 1864లో నిర్వహించిన జెనీవా సమావేశంలో తీర్మానించిన ప్రకారం అంతర్జాతీయ మానవీయ దాతృత్వ స్వచ్ఛంధ సంస్థగా రెడ్ క్రాస్ ప్రారంభం కావడం, 192 నేషనల్ సొసైటీస్గా విస్తరించి 17 మిలియన్ల స్వచ్ఛంధ కార్యకర్తలతో నేడు ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంధ సంస్థగా నేటికీ అప్రతిహతంగా తన మానవీయ సేవలకు ప్రపంచ నలుమూల విస్తరించి కొనసాగుతున్నది. హెన్రీ డ్యునాంట్ జన్మదినం 08 మే రోజున ప్రతి ఏట "ప్రపంచ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రిసెంట్ దినోత్సవం'' పాటించుట 1948 నుంచి ఆనవాయితీగా మారింది.

"మానవత్వంతో శాంతి వైపు (విత్ హుమానిటీ, టువర్డ్స్ పీస్)" అనే నినాదంతో ఒక తటస్థ, నిష్పాక్షిక మానవీయ సంస్థగా రెడ్ క్రాస్ నేడు ప్రపంచవ్యాప్తంగా తన సేవాహస్తాలను విస్తరించి ముందుకు సాగుతోంది. ప్రపంచ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రిసెంట్ దినోత్సవం-2025 ఇతివృత్తంగా "మానవీయతను పోషిస్తూనే: విశ్వాసం, సహాయం, స్వస్థత (కీపింగ్ హుమానిటీ ఎలైవ్ : హోప్, హెల్ప్, హీల్)" అను అంశాన్ని తీసుకోని అవగాహన కార్యక్రమాలను రూపొదించారు. రెడ్ క్రాస్ స్వచ్ఛంధ సేవకులు ప్రతికూలమైన ప్రమాదకరమైన మారుమూల ప్రాంతాల్లో సహితం ధైర్యంగా తమ అత్యవసర సేవలైన ఆహారాన్ని అందించి ఆకలి చావులు ఆపడం, ప్రకృతి వైపరీత్యాల సమయం అవసర సేవలు అందించడం, వైద్య ఆరోగ్య సేవలను అందుబాటులోకి తేవడం, యుద్ధ బాధితులను ఆదుకొని సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆపన్నహస్తం అందించడం, అంటువ్యాధులు ప్రభలినపుడు రక్షణ గొడుగుగా నిలవడం లాంటి అసంఖ్యాక అత్యవసర సేవలను కొనసాగిస్తున్నారు. ప్రపంచ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రిసెంట్ దినోత్సవం రోజున రెడ్ క్రాస్ స్వచ్ఛంధ సేవకుల త్యాగం, అంకితభావం, ధైర్యాలను కొనియాడుతూ వారిని సముచితంగా గౌరవించుకోవడం మానవత్వం కలిగిన పౌర సమాజ కనీస బాధ్యత. ఏడు మౌళిక సూత్రాల పునాదిగా రెడ్ క్రాస్ సొసైటీలు ఏర్పడ్డాయి. మానవత్వం, నిష్పక్షపాతం, తటస్థ స్థితి, స్వయం ప్రతిపత్తి, స్వచ్ఛంధ సేవలు, ఏకత, విశ్వవ్యాప్తం అనబడే ఏడు ప్రధాన సూత్రాల ఆధారంగా రెడ్ క్రాస్ సొసైటీల సేవలు నిరాటకంగా, వేగంగా కొనసాగుతున్నాయి. భారతీయ రెడ్ క్రాస్ సేవలు దాదాపు 1100ల సొసైటీల ద్వారా తమ సేవలను కొనసాగిస్తున్నాయి.

నిత్యం జరిగిగే సేవా కార్యక్రమాల్లో రక్త దాన శిబిరాల నిర్వహణ, అవసర పేదలకు కనీస ధరలకు రక్తాన్ని అందించడం "రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్"ల ద్వారా కొనసాగుతున్నది. సహజ విపత్తులు, యుద్ధ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు సహితం ముందుగా చేరి తమ అమూల్య సేవాహస్తాలను అందిస్తున్న రెడ్ క్రాస్ సంస్థ సదా మానవీయతను, ప్రేమను నింపుకున్న అమ్మ వలె ఆపన్నహస్తం అందించాలని కోరుకుందాం, అనుకూలంగా ఉంటే రెడ్ క్రాస్ కార్యకర్తగా పేరు నమోదు చేసుకొని సేవకులుగా మారుదాం, మానవత్వాన్ని నిలుపుదాం.

# రైతులకు వెన్నుదన్నుగా నిలిస్తున్న వ్యాపారస్తులు

- రైతులు ఏజెంట్లకు పత్తి అమ్మడంతో ప్రభుత్వానికి నష్టంలేదు
- ప్రతిగ్రామంలో సీసీఐ కొనుగోలుకేంద్రం ఏర్పాటుచేయాలి

హనుమకొండ, మే 07(ఉదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ ప్రభుత్వం పత్తిరైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) పొందే అవకాశం కల్పించడానికి సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి టీఆర్ పుస్తకాలు (తాత్కాలిక రిజిస్ట్రేషన్) మంజూరు చేసే విధానం ప్రవేశపెట్టింది. ఇందులో రైతు ఎంత ఎకరాలల్లో పత్తిసాగుచేశాడో..ఆధారంగా వ్యవసాయ విస్తరణాధికారులు సమాచారాన్ని సేకరించి, ప్రభుత్వ పోర్టల్‌లోనమోదు చేస్తారు. దీనివల్ల రైతులు నేరుగా సీసీఐ కొనుగోలు కేంద్రానికి వెళ్లినప్పుడు అతని డేటా సిస్టంలో ఉండి చెల్లింపులకు నేరుగా బ్యాంకుల్లో రైతు ఖాతాలల్లో జమవుతాయి. ఇది పద్ధతిపరంగా మంచివిధానమేనైనా...గ్రామీణస్థాయిలో చూస్తే అసలు రైతులు ఎవరిపైన ఆధారపడి జీవిస్తున్నారో అసలైన వ్యవసాయ మిత్రుడు ఎవరో కోణంలో చూడాలి.

**రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న వ్యాపారస్తులు, ఏజెంట్లు..**

గ్రామాలల్లో చిన్న, మధ్యతరగతి రైతులు పత్తిసాగు చేయాలంటే పెట్టుబడుల కోసం ముందుగానే వడ్డీ లేకుండా, నమ్మకంతో సహాయం చేస్తే వ్యక్తులను ఆశ్రయిస్తారు. వీరే వ్యాపారస్తులు, ఏజెంట్లు, ఎరువుల దుకాణాలు, మార్కెటింగ్ శాఖ, బ్యాంకులు మొదలగునవి, రైతు మొదటి అవసర సమయంలో ఎక్కడ కనిపించవు. కానీ ఆ చిన్న మహామ్మారి నుండి పెద్ద కష్టం వరకు, కుటుంబ సాంఘీక అవసరాలవరకు రైతులకు అండగా నిలిచేది వ్యాపారస్తులు, ఏజెంట్లు, ఎరువుల దుకాణాదారులే. ఎందుకంటే రైతుకు ప్రతి కష్టం వచ్చినప్పుడు ఆదుకుంటారు.

**ఎంఎస్పీ వ్యవస్థలో అమలులో వాస్తవ పరిస్థితి..**

ఎంఎస్పీ ప్రక్రియ సంవత్సరానికి కొన్ని వారాల పాటే ఉంటుంది. ప్రభుత్వం ధర నిర్దేశించిన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పుడే మాత్రమే రైతు ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తారు. మిగిలిన 10 నుండి 11 నెలలు రైతులు ఎవరి మీద ఆధారపడాలి..?ఎంఎస్పీ రాని సంవత్సరాలల్లో రైతుల పరిస్థితేంటి..ఎవరు కొనాలి..? స్పష్టంగా చెప్పాలంటే ఎంఎస్పీ ధర కంటే మార్కెట్ ధర ఎక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వ ఏజెన్సీలు చేతులెత్తిస్తాయి. అదేసమయంలో ఏజెంట్లు రైతుల తలుపుదగ్గరికి వచ్చి చెల్లింపులు వెంటనే చేస్తారు. ఖర్చులేకుండా, బరువుమోస్తే నగదువస్తోంది . రవాణా, లోడింగ్, కూలీలు ఖాలీసమయం ఇవన్నీరైతుమీద ప్రభుత్వ కొనుగోళ్లల్లోభారంగా మారుతాయి. పైగా చెల్లింపుకూడా 15రోజుల తర్వాతనే వస్తోంది.

**ఏజెంట్లపై దుష్ప్రచారం అర్హతలేని ఆరోపణ..**

రైతులే తన పత్తి పెట్టుబడికి సాయం చేసిన ఏజెంట్లకు విక్రయిస్తారు. అది వారికి తెలుసు, రెతులు ఇప్పుడేం అజ్ఞానులు కారు. ధర తక్కువగా ఉంటే అమ్మరు. కొందరు ఏజెంట్లపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది సరికాదని రైతులు బహిరంగంగానే చెబుతున్నారు. వ్యాపారస్తులు రైతు పత్తివిత్తనప్పటి నుంచి పత్తి తీసేవరకు అండగాఉంటారు.

రైతులు నమ్మకం కలిగిన వారివద్దేనే పత్తిని అమ్ముతారు..

రైతులు తమకు నమ్మకం కలిగినవారివద్దనే పత్తిని అమ్ముతారు. ఎందుకంటే రైతుకు వాళ్లపై విశ్వాసం ఉంది. దీంతో ప్రభుత్వానికిఎలాంటి నష్టం వాటిల్లదని స్పష్టంగా అర్థమవుతోంది. ప్రభుత్వంపై ధర్నాలు, ఆందోళనలు చేశారు. కాని ఏజెంట్లు, వ్యాపారస్తులపై ధర్నాలుచేసిన సంఘటనలు లేవు. దీన్ని చూస్తే ఎవరు రైతులకు మిత్రులు ఎవరో స్పష్టంగా అర్థమౌతుంది. వ్యవహారాన్ని నేలమీద నుంచి అర్థం చేసుకోవాలి. ఈ వ్యవహారం లో రైతు తప్పు చేయలేదు. ఏజెంట్లు-, ఎరువుల దుకాణదారులు తన సేవలు, పెట్టు-బడికి తగ్గ వసూలు చేసుకున్నారు - దానికన్న ఎక్కువ కాదు. వ్యవసాయ అధికారులు వ్యవస్థ సాఫీగా నడవడానికి సహకరించారు. సీసీఐ దేనికి ఎంత డబ్బు ఇవ్వాలో దానికే ఇచ్చింది. ఎటు-వంటి దుర్వినియోగానికి ఆస్కారం లేదు. ఈ వ్యవహారాన్ని సాంకేతికంగా కాకుండా - మానవీయంగా, గ్రామీణ వాస్తవికతల ఆధారంగా చూడాలి. రైతు సత్యం తెలుసుకొని వ్యవస్థను పునరాలోచించాలి.

**సీసీఐ కేంద్రాలు ఏర్పాటుచేయాలి..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో రైతులు పండి ంచిన ధాన్యానికి ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. అదేతరహాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి గ్రామంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసి రైతులకు చేయూతనందివ్వాలని పలువురు రైతులు కోరుతున్నారు. దీంతో ట్రాన్స్‌ఫోర్టేషన్ తగ్గుతోంది. దళారులు, టీఆర్ వ్యవస్థ ఉండబోదు. వచ్చే ఏడాదికైనా..ఇది పకడ్బంది గా అమలుచేయాలని రైతులు ముక్తకంఠంతో ప్రభుత్వాలను వేడుకుంటున్నారు.

**పెట్టుబడి సరిపోక నే వ్యాపారులను ఆశ్రయిస్తా... రాము (రైతు)**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడికి సరిపోకపోవడంతో ఏజెంట్లను, వ్యాపారస్తులనుఆశ్రయిస్తా..ఎకరంలోపత్తి పండించాలంటే రూ. 30నుంచి 40వేల వరకు ఖర్చు అవుతుందని రైతు రాము వాపోయారు. పంటలు కాపాడుకోవడానికి పలు రకాలమందు పిచికారి చేసేందుకు వ్యాపారులను ఆశ్రయిస్తుంటారు. దీంతో పత్తిపంట చేతికొచ్చిన వెంటనే మాకు సాయం చేసిన వ్యాపారస్తులకే కొనుగోలుచేస్తాం.ఇది మా ఇష్టపూర్వకంగానే పత్తిని అమ్ముతామని పేర్కొన్నారు.

# సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు

**జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవి కిరణ్**

మంచిర్యాల జిల్లా మే07(ఉదయం ప్రతినిధి):జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంస్థాగత మద్దతు బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో ఎం ఎస్ ఎం ఈ క్రింద తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలోని జిల్లా పరిశ్రమల కేంద్రాలలో ఎంటర్‌ప్రైజెస్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని, తద్వారా మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లభ్యత, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత, అనుభవం కలిగిన వృత్తుల నుండి ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను ప్రతి జిల్లాకు నియమించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మేనేజ్మెంట్/కామర్స్, ఇంజనీరింగ్ నేపథ్యంలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కు ప్రాధాన్యత ఉంటుందని, అర్హత, ఆసక్తి గలవారు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆన్లైన్ %.ఊ.ఊ.అఆఎంఏ.ౖశ్ఠీ.అ%అ వెబ్ సైట్ లో, జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎస్ -25 లో గల జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడా కిట్లు పంపిణీ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా మే07(ఉదయం ప్రతినిధి):వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, క్రీడాకారులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖాధికారి కీర్తి రాజ్ వీరు తో కలిసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు అందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సందర్భంగా ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా సెంటర్ బాక్సింగ్ కోచ్ దిలావేరు రాజేష్, ఫుట్బాల్, వాలీబాల్, కరాటే శిక్షకులు వనిత, పుష్పం చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ పెసిసైడ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా అశోక్ ఎన్నిక





జయశంకర్ భూపాలపల్లి మే 07(ఉదయం ప్రతినిధి) ఫెర్టిలైజర్ పెసిసైడ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా కట్కూరి అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అసోసియేషన్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు దానిలో భాగంగా మహదేవపూర్ కు చెందిన అశోక్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు గౌరవ అధ్యక్షులుగా యాంసాని వెంకటేశ్వర్లు, తొగరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మామిడి తిరుపతి, కోశాధికారి కందునూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా నలిగేటి సతీష్, కార్యనిర్వాహక కార్యదర్శి వల్లాల రాంబాబు గౌడ్ లను జిల్లా కమిటీలో ఏకవీరియంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్షునితోపాటు కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఎన్నిక సహకరించిన జిల్లాలోని డీలర్ మిత్రులకు మండలాల అధ్యక్షులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు జిల్లా లోని అసోసియేషన్ సభ్యులందరికీ ఎలాంటి కష్టం వచ్చినా జిల్లా కమిటీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఫెర్టిలైజర్ పెసిసైడ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్ లు పంపిణి చేసిన నూనె కుమార్

కొండపాక మే07(ఉదయం ప్రతినిధి): మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎండి జానీ కి 21000,బనవరాజు ప్రవళికకు 18000,చిలుముల కనకయ్య కు12000,కూరాటి లావణ్యకు 8000 రూపాయల చెక్ లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాగా బుధవారం రోజు దుద్దెడ బిఆర్ఎస్ కార్యాలయం లో వారికి అందించారు మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ చెక్ లు మంజూరు చేయడానికి సహకరించినమాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు గత సమైక్యాంధ్రలో పాలనలో తెలంగాణ ప్రజలకు సీఎంఆర్ఎఫ్ అంటే ఏంటో కూడా ఎవరికీ తెలిసేది కాదన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి, మన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఏదైనా అనారోగ్య బారిన పడి ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబానికి పెద్దన్నలాగ తోడుగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు చిక్కుడు భాను ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు,మైనార్టీ నాయకులు ఎండి మగ్దుమ్, విద్యార్థి నాయకులు బస్వరాజు నవీన్ చంద్, గాడుగౌని రాజేష్ గౌడ్,చిక్కుడు సాయి కిరణ్, కురాటి రాజు, బనవరాజు ప్రవీణ్, మహమ్మద్ అన్వ పాష తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సిందూర్ పై హర్షం



అందోల్ , మే07(ఉదయం ప్రతినిధి): ఉగ్రవాదుల ఏరివేతలో భాగంగా.. పాకిస్తాన్ భూభాగం పై నిన్న జరిపిన ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై భారతదేశ ఖ్యాతి ప్రపంచానికి చాటడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మెదక్ జిల్లా అల్లాదుర్గం లో బీజేపీ జిల్లా నాయకులు బ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ జమ్ములోని పహల్గాం లో అమాయకులైన పర్యాటకులను చంపడం క్షమించరానీ నేరమని, దేశ ప్రజలు, ప్రపంచం మొత్తం ఈ దాడిని ఖండించిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఇండియన్ ఆర్మీ సింధూర్ఆపరేషన్తో ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడం భారతదేశంతో పాటు ప్రపంచం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. ఉగ్రవాదులు ఏ మూలన ఉన్న తుద ముట్టించాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వల్లే ఇది సాధ్యమని దేశ ప్రజల ఐక్యతే ఈ దేశానికి శ్రీరామరక్ష అని ప్రధాని మోదీతో దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

-మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్లు.





రామకృష్ణాపూర్/మే 07(ఉదయం ప్రతినిధి)నిజమైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రాజుకు మాజీ కౌన్సిలర్లు రామిడి ఉమాదేవి-కుమార్, జిలకర మహేష్ లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వెల్లడించిన డబుల్ బెడ్రూం ఇండ్లలో అవకతవకలు జరిగాయని, అర్హత లేని వారికి ఇండ్లను కేటాయించారని ఆరోపించారు. నిలువనా నీడ లేనివారికి కేటాయించకుండా ఇండ్లు, జాగా ఉన్నవారికి కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. తమ వార్డులో చాలామంది ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని అర్హులైన లబ్ధిదారులపై మరోసారి పున: పరిశీలన చేయాలని కమిషనర్ ని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కౌన్సిలర్లతో పాటు వార్డు ప్రజలు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**



కుత్బుల్లాపూర్, మే 7,(ఉదయం ప్రతినిధి),132 - జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో "గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, బైబిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యశిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, ఈ వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగ పరచుకోవాలి. మానవ సేవయే పరమావధిగా ముందుకు సాగుతున్న గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ కు, పేదలు అధికంగా నివసించే అయోధ్య నగర్ వంటి ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసిన బైబిల్ మిషన్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైబిల్ మిషన్ పాస్టర్ చిట్టి బాబు, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నదీమ్ రాయ్, ఎల్లా గౌడ్, విజయ్ హరీష్, శ్రీకాంత్, పందిరి అయోధ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యేసు, ఉపాధ్యక్షులు ఉమేష్‌సింగ్, సత్యనారాయణ, బాల్ రాజ్ గౌడ్, సోమనర్సయ్య, నర్మదా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ వేత్తలను ఆహ్వానించి సాహిత్య కల వైభవాలపై చర్చ



హనుమకొండ, మే 07(ఉదయం జిల్లా ప్రతినిధి) : మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య స్వగృహంలో వరంగల్ లో ఉన్న పలువురు సాహితీ వేత్తలను ఆహ్వానించి సాహిత్య కల తీరు తెన్నుల వైభవాలపై చర్చించారు ఈ సందర్భంగా సాహితీ కళా రంగానికి తోడ్పాటు అందిస్తానని సాహిత్యం పై ఉన్న నా అభిరుచిని పలువురు సాహిత్య వేత్తలకు ప్రోత్సాహంగా ఏదైనా చేయాలని తన మనసులోని భావ ప్రకటన తెలియజేశారు. ఈ సందర్భంగా సాహితీవేత్తలు తమ తమ అభిప్రాయాలు పొన్నల లక్ష్మయ్య గారితో పంచుకున్నారు విధి విధానాల గురించి చర్చించి సాహిత్య కార్యక్రమాలు చేపడతామన్నారు

ఈ కార్యక్రమంలో సాహిత్య వేత్తలు డాక్టర్ బన్న ఐలయ్య, పొట్లపల్లి శ్రీనివాసరావు, గన్నమరాజు గిరిజ మనోహర్ బాబు,పి చందా, సీనియర్ కవి వీఆర్ విద్యార్థి, మంతెన శంకర్ తదితరులు పాల్గొన్నారు

# వేసవి శిక్షణ శిబిరాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య





కాసిపేట మే 7 (ఉదయం విలేకరి) మండలంలోని లంబాడి తండా సోమవారం (కె) ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే వేసవి శిబిరాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య సందర్శించారు విద్యార్థులు ఏం నేర్చుకున్నారు అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఉదయం ఎనిమిది గంటల నుండి పది గంటల 30 నిమిషాల వరకు నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సందర్భంగా వాలంటీర్లకు తగు సూచనలు చేశారు

# వాసవి మాత పారాయణం విజేతలకు బహుమతులు అందజేత



జన్నారం, మే 7(ఉదయం విలేకరి) శ్రీ వాసవి మాత పారాయణం విజేతలకు బహుమతులను అందజేశారు. బుధవారం రోజున శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకొని జన్నారం పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో గత 45 రోజులుగా శ్రీ వాసవి మాత పారాయణం ఎక్కువ రోజులు పట్టణం చేసిన ముగ్గురు భక్తులకు నిర్మల్ కు చెందిన పిప్పర సుజన్- స్నేహ దంపతులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మనస్సు ప్రశాంతంగా ఉ ంటుందని ఆధ్యాత్మిక చింతనతో మనస్సు ప్రశాంతంగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ ప్రతిరోజు నిత్యం పారాయణాలు చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా దళిత రత్న అవార్డుల ప్రధానోత్సవం చేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాగరిగారి ప్రీతం



కొండపాక మే07(వుదయం (ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా దళిత సామజిక వర్గంలో విశిష్ణ సేవలు అందించిన పలువురు దళిత నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అందించే దళిత రత్న అవార్డులను రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆధ్వర్యంలో జరుగుతున్న అవార్డుల ప్రదానోత్సవం లో భాగంగా సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య కు బుధవారం రోజు' దళిత రత్న' అవార్డు అందించారు. ఈ సందర్బంగా నర్సయ్య మాట్లాడుతూ నా సామజిక ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించి నాకు ఈ అవార్డు ప్రధానం చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజానర్సింహా , ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం లకు ధన్యవాదాలు తెలిపుతున్నా అన్నాడు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఏర్పుల రామకృష్ణ, టీచర్ కోరబోయిన కనకయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ తో పాటు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



గద్వాల మే 7(వుదయం ప్రతినిధి) వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందు తూ పాఠ్య పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల్ లో హైదరాబాద్ లెర్న్ ఓరామ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వం సమ్మర్ క్యాంప్ ని బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో పుస్తకాలకే పరిమితమైన విద్యార్థులను ఎంతో సంతోషకరం గా ఎన్నో రకాల అంశాలతో వారి నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ క్యాంపు ఉపయోగ పడుతుందని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ మాట్లాడుతూ గద్వాల్ జిల్లా విద్యార్థులకు మొట్టమొదటిసారిగా రోబోటిక్స్, ఏఐ టెక్నాలజీ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రోగ్రామ్స్ ని అందించి వారిని కంప్యూటర్ రంగంలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు బాబు నాయుడు, బీచుపల్లి, ప్రదీప్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపల్స్ రత్నం, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు...

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న కాసాని వీరేష్ ముదిరాజ్**



కుత్బుల్లాపూర్, మే 7,(వుదయం ప్రతినిధి),శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి పురస్కరించుకొని ఇంటర్ నేషనల్ వైశ్య పెడరేషన్ బాచుపల్లి ఆధ్వర్యంలో మమత హాస్పిటల్ వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా జాతీయ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ పాల్గొని అన్న ప్రసాద వితరణ చేసారు. సభ్యులు కాసాని వీరేష్ ముదిరాజ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిశక్తి స్వరూపిణీ శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ జననం ధర్మం, అహింస, సత్యం, స్త్రీ గౌరవానికి ప్రతీక, అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని తెలిపారు. అనంతరం ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరెషన్ బాచుపల్లి అధ్యక్షులు వంగపల్లి నవీన్ కుమార్ ని అబినదించారు. దాత కట్ట కళ్యణి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యసాగర్, కిరణ్, సంతొష్, విరేష్, వెంకటెశ్వర్లు, మహిళ అద్యక్షురాలు వి.కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రి పొన్నం



కొండపాక మే07(వుదయం (ప్రతినిధి): రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం రోజు హైదరాబాదు నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న క్రమంలో దుద్దెడ టోల్గేట్ వద్ద తన కార్ ను రోడ్డు పక్కన ఆపి కరీంనగర్ డిపో ఆర్టీసీ బస్సులో సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ వరకు ప్రయాణం చేశారు. ఈ సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులతో ముచ్చటిస్తూ ఉచిత బస్ ప్రయాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడగడమే కాకుండా వారి యోగక్షేమాలు తెలుసుకోవడం తో హర్షం వ్యక్తం ప్రయాణికులు, కరీంనగర్ డిపో కి చెందిన ఎక్స్ప్రెస్ బస్సులో చాలావరకు మహిళ ప్రయాణికులు ఉండడంతో మహాలక్ష్మి పథకాన్ని మహిళా ప్రయాణికులు చాలా బాగా ఉపయోగించుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కి ప్రతినెల ప్రభుత్వం 330 కోట్లు చెల్లిస్తుందని తెలిపారు.

గత ప్రభుత్వం ఆర్టీసీ నీ నిర్వీర్యం చేస్తా తాము ఆర్టీసీని నిలబెట్టామని తెలిపారు, కొత్త బస్సులు కొనుగోలు చేశామని దేశానికి తెలంగాణ ఆర్టీసీ రోల్ మోడల్ గా నిలుస్తుంది అన్నారు, తమకు బస్సులో ఉచిత ప్రయాణం వల్ల చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు, విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకోవాలని సూచించారు, అనంతరం ఆర్టిసి డ్రైవర్ కండక్టర్ తో మాట్లాడుతూ ఆర్టీసీ సమస్యల పరిష్కారం చేస్తామని, మొన్న జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో కూడా చెప్పామన్నారు.

సమ్మెపై వెనక్కి తగ్గి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసినందుకు ఆర్టీసీ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల మనో ఉల్లాసానికి వేసవి శిక్షణా శిబిరాలు



కాసిపేట మే 7 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లోని గట్రాపల్లి గ్రామ పంచాయతీ పరిధి గ్రామాల విద్యార్థులు వేసవి సెలవులలో సమయాన్ని వృథా చేయకుండా వేసవి శిక్షణా శిబిరం ద్వారా భవిష్యత్తులో ముందుకు వెళుటకు చదువుతో పాటు ఆట పాటల అవసరం ఎంతో ఉంది అని పెందుర్ ప్రభాకర్ సాలెగూడ యూత్ ప్రధాన కార్యదర్శి శిక్షణ వాలంటరీ సిడం గణపతి అన్నారు నెల రోజులపాటు జరగనున్న వేసవి శిబిరం ను, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పలు రకాలైన క్రీడా పరికరాల వల్ల పిల్లల ఆటపాటల కు ఏమాత్రం కొదవుండదు అని ఆటపాటలతో పాటు వీలుకుదిరినపుడు పిల్లలు వచ్చే విద్యాసంవత్సరంలో వెళ్లబోయే పై తరగతుల పాఠాలను వారికి కొద్దికొద్దిగా పరిచయం చేయడం ద్వారా వారికి ఓ రకమైన ముందస్తు శిక్షణ లభించినట్టే. దీంతో పిల్లలు వచ్చే ఏడాది క్లాసులకు కూడా మంచి ఆత్మస్థైర్యంతో వెల్లగల్గుతారు అని అన్నారు వినోదం, విజ్ఞానం కలగలసి లభించే ఈ వేసవి శిబిరం ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతుల మీదుగా అవార్డు ప్రధానోత్సవం



కొండపాక మే07(వుదయం (ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా దళిత సామజిక వర్గంలో విశిష్ణ సేవలు అందించిన పలువురు దళిత నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అందించే దళిత రత్న అవార్డులను రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆధ్వర్యంలో జరుగుతున్న అవార్డుల ప్రదానోత్సవం లో భాగంగా సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య కు బుధవారం రోజు' దళిత రత్న' అవార్డు అందించారు. ఈ సందర్బంగా నర్సయ్య మాట్లాడుతూ నా సామజిక ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించి నాకు ఈ అవార్డు ప్రధానం చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజానర్సింహా , ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం లకు ధన్యవాదాలు తెలిపుతున్నా అన్నాడు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఏర్పుల రామకృష్ణ, టీచర్ కోరబోయిన కనకయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ తో పాటు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల పై చర్యలు తీసుకోవాలి...

- బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో వినతి పత్ర సమర్పణ
- సానుకూలంగా స్పందించిన సీఐ ఉపేందర్



కుత్బుల్లాపూర్, మే 7,(వుదయం ప్రతినిధి),నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ధ్రువపత్రాలు లేని, లేదా తప్పుడు దోపత్రాలతో చట్టవిరుద్ధమైన బంగ్లాదేశీ, పాకిస్తాన్, రోహింగ్యాలు అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బాచుపల్లి స్టేషన్ ఆఫీసర్ ఉపేందర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ భారత్ పాకుల మధ్య ఉద్రిక్తత నైపద్యంలో భారత విదేశాంగ శాఖ ప్రకటించిన డేటా ప్రకారం దేశంలో అక్రమంగా నివసిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని అందులో భాగంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో గత కొన్ని సంవత్సరాలలో దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి ముఖ్యంగా వెస్ట్ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి వర్తక వ్యాపారాలతో పాటు ఇతర పనులు చేస్తూ చాలా మంది కార్పొరేషన్ పరిధిలో నివసిస్తూ ఉంటున్నారని వారిలో మెజార్టీ వ్యక్తులకు మన దేశానికి సంబంధించిన ఐడి ప్రూఫ్ ఆధార్ లేకపోవడం మరి కొంతమంది అక్రమ డాక్యుమెంట్లతో ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నారని ఇలా తప్పుడు దృవీకరణ పత్రాలు పొందిన వారు మనలో కలిసిపోయి స్థానికంగా వివిధ వ్యాపారాలు నిర్వర్తిస్తున్నారని వారి ఐడెంటినీ ప్రజల సంక్షేమ దృష్ట వెరిఫై చేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ తరపున సీఐ ఉపేందర్ కోరడం జరిగిందని తెలిపారు. సానుకూలంగా స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని సి ఐ ఉపేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు సచిన్ మల్లిక్ , శ్రీనివాస్ గుప్తా, కౌశిక్ నాయుడు, వెంకటేష్ ముదిరాజ్, సిద్దు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ టీచర్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్

తిరుపతి, మే 6,2025: కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, కోటక్ మహీంద్రా గ్రూప్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యతకార్యక్రమాల అమలుకు అధికారం కలిగిన ఏజెన్సీ, ఆంధ్రప్రదేశ్లో తన ప్రతిష్ఠాత్మక టీచర్ కెపాసిటీ-బిల్డింగ్ ప్రోగ్రామ్ క్షమత ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఉపాధ్యాయులు పాఠశాల నాయకుల కోసం రూపొందించిన ఈ కార్యక్రమంలో భాగంగా, తమ ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ ను కూడా ప్రారంభించింది. ఈ వినూత్న చొరవ డిజిటల్ విద్యా ప్రారంభంలో గణనీయమైన ముందడుగు వేసింది. ఇది నాణ్యమైన బోధనా వనరులు ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అవకాశాలను నేరుగా విద్యావేత్తల స్మార్ట్ఫోన్లలో అందుబాటులోకి తీసుకువస్తుంది.

మొత్తం 186 ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీపాఠశాలలు మరియు 108 మహాత్మా జ్యోతిబా ఫూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పాఠశాలల్లో కార్యక్రమం అమలులోకి రానుంది. ఈ కార్యక్రమం మెరుగైన బోధనా పద్ధతులు, ఆంగ్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వృద్ధి ఆధారిత మనస్తత్వం బలమైన నాయకత్వ నైపుణ్యాలతో ఉపాధ్యాయులను శక్తివంతం చేయడాన్ని లక్ష్యంగా చేసుకుంది.

రాబోయే కొన్ని నెలల్లో, యొక్క కెపాసిటీ బిల్డింగ్ వర్క్షాపులు రాష్ట్రవ్యాప్తంగా 1,600 మంది అంకితమైన విద్యావేత్తలను ఒకే వేదికపై తీసుకువస్తాయి. ఈ వర్క్షాపులు స్వీయ నాయకత్వ సామర్థ్యాల అభివృద్ధి కోసం ఉద్దేశపూర్వకంగా డిజైన్ చేయబడిన అనుభవాలపై కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ %-% ఫ్యూచర్ రెడినెస్ పెంపొందించడంపై దృష్టి కేంద్రీకరిస్తాయి. ఈ కార్యక్రమం పాఠశాలలు సమాజాల్లో స్కేలబుల్ ఫలితాలను అందించే విధంగా రూపొందించబడింది. ఇది అవసరాల ఆధారంగా, స్కేలబుల్ రూపంలో, విభిన్నమైన పరిష్కారాలను అందిస్తూ, క్యాస్కేడింగ్ ప్రభావాన్ని కలిగించే సామర్థ్యం కలిగి ఉంది.

డాక్టర్ గణేష్ రాజా, సిఇఒ, కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అన్నారు, “విద్యా పరివర్తన దిశగా మన ప్రయాణంలో యాప్ ఒక మైలురాయి. ఇది కేవలం ఒక అనువర్తనం కాదు విద్యావేత్తలు అభ్యాసకుల్ని సమానంగా శక్తివంతం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన, శక్తివంతమైన, అనుకూలమైన స్కేలబుల్ వ్యవస్థ. AI ఆధారిత మూల్యాంకనాలు, కేంద్రీకృత కంటెంట్ రిపోజిటరీ, సహకారం కమ్యూనికేషన్కు మద్దతిచ్చే ఫీచర్ల ద్వారా, ఈ వేదిక ఉపాధ్యాయ సామర్థ్యాన్ని పెంపొందించడంలో డేటా ఆధారిత వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకోవడంలో ఒక కొత్త ప్రమాణాన్ని స్థాపిస్తోంది.”డాక్టర్ ఫర్హీజ్ పంతకీ, హెడ్, కెపాసిటీ బిల్డింగ్ ప్రాజెక్ట్ అన్నారు, “21వ శతాబ్దపు అభ్యాసకులకు కేవలం సమాచారమే కాదు, ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యాశాస్త్రం, డిజిటల్ మనస్తత్వం, సంభాషణా ఆంగ్ల నైపుణ్యాలు, వ్యక్తులను తయారుచేయడంలో వారికి ఒక కొత్త అర్థాన్ని మరియు గర్వాన్ని అందిస్తుందన్నారు.

# విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు కు ఘన నివాళులు...



కుత్బుల్లాపూర్, మే 7,(వుదయం ప్రతినిధి),రవి అస్తమించని రాజ్యం అని చెప్పుకొన్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమర యోధుడు, మన్యం వీరుడు, తెలుగుజాతి గర్వించ దగ్గ భరతమాత ముద్దుబిడ్డ, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామ రాజు వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ప్రగతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ సెంటర్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి భారతీయ జనతా పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రగతి నగర్ బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్రమౌళి, జిల్లా నాయకులు డాక్టర్ ఎం ఆర్ ఎస్ రాజు, సుమన్ రావు, పద్మ ప్రసాద్ మదన్ మోహన్ గౌడ్, చక్రధర్, శివకుమార్ గుప్తా, సురేష్, ఉదయ్, భూపాల్, సీతారామరాజు, విహెచ్పి నాయకులు వెంకటేశం, అల్లూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని అంతం చేయడమే భారత్ లక్ష్యం

ఆదిలాబాద్, మే07(వుదయం (ప్రతినిధి): ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి ప్రపంచ దేశాలు భారతదేశానికి మద్దతు పలుకుతున్నాయని మఠాధిపతి యోగానంద సరస్వతి అన్నారు. ఉగ్రస్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరిట మెరుపు దాడిని హర్షిస్తూ ఆదిలాబాద్ లో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని వినాయక్ చౌక్‌లో టపాసులు కాల్చారు. పాకిస్థాన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ ఆర్మీ జవాన్లు ఉన్నారు.

## నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 3. 5 మి మీ వర్షపాతం

నిర్మల్, మే07(వుదయం (ప్రతినిధి): నిర్మల్ గడిచిన 24 గంటల్లో జిల్లా వ్యాప్తంగా 3.5 మిమీ వర్షపాతం నమోదైనట్లు బుధవారం అధికారులు తెలిపారు. అత్యధికంగా సారంగపూర్ మండలంలో 16.4 నమోదైంది. మామడ 11.2, కడెం పెద్దూర్ 9.4, దాస్తురాబాద్ 6.4, పెంబి, లక్ష్మణచందా 5.2, మామడ 11.2, సోన్ 3.2, నిర్మల్ 2.2, నిర్మల్ రూరల్ 2.6, దిల్వార్పూర్ 2.8, ఖానాపూర్ 0.6 మిమీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు.

# శ్రీ మానస దేవి ఆలయ సప్తమ వార్షికోత్సవాలు

మానకొండూరు, మే07(వుదయం (ప్రతినిధి):గన్నేరువరం మండలం ఖాసింపేట సుప్రసిద్ధ స్వయంభు మానసా దేవి ఆలయ సప్తమ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డి బుదవారం తెలిపారు. కార్యక్రమంలో తొలి రోజు గోపూజ, గురువందనం, గణపతి పూజ, హెూమములు, మానసా దేవికి 54 కిలోల పసుపుతో హరిద్రాభిషేకం, అపురూప లక్ష్మికి 54 కిలోల కుంకుమాభిషేకం నిర్వహించనున్నారు.

# బోనాల మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది

సిరిసిల్ల, మే07(వుదయం (ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని మునిరాజుల బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకొన్నారు.

# సంగారెడ్డి జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం

సంగారెడ్డి, మే07(వుదయం (ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. ముందుగా ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం వద్ద టూరిస్ట్‌లపై జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి మౌనంగా నివాళులు అర్పించరు. అనంతరం సమావేశం నిర్వహించారు.

# అంజన్నకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని వికలాంగుల సంఘం వినతి

మక్తల్, మే07(వుదయం (ప్రతినిధి): నారాయణపేట జిల్లా ధన్వాడలో అంజన్నకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని వికలాంగుల సంఘం వినతిపత్రం అందించారు. మండల కేంద్రమైన ధన్వాడలో పలు అభివృద్ధి పనులు చేపట్టిన అంజన్నకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందించారు.
పెండింగ్ బిల్లులు అందించి ఆదుకోవాలని కోరారు.

# భారీగా బెల్లం పట్టివేత

దేవరకొండ, మే07(వుదయం (ప్రతినిధి): హైదరాబాద్ నుంచి నల్గొండ జిల్లా దేవరకొండకు తరలిస్తున్న 570 కేజీల బెల్లం, 50 కేజీల ఆలాన్ని ఎస్టిఎఫ్ ఎస్సై బాలరాజు నేతృత్వంలోని బృందం బుధవారం ఇబ్రహీంపట్నం బి. యన్. రెడ్డి కాలనీ సమీపంలో పట్టుకుంది. స్వాధీనం చేసుకున్న బెల్లం విలువ రూ. 62 వేలు కాగా, తరలించేందుకు ఉపయోగించిన రూ. 3 లక్షల విలువైన కారును సీజ్ చేశారు.
డ్రైవర్ రాజును అరెస్ట్ చేశారు.

# పేదలకు దక్కని ఇందిరమ్మ ఇండ్లు

నల్లగొండ, మే07(వుదయం (ప్రతినిధి): చింతపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. భూములు ఇండ్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ చెందిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆరోపిస్తూ ధర్నాకు దిగారు. ఎంపీడీవో కూడా అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నాడని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రతిభ వున్న తమ పిల్లలను తల్లిదండ్రులు మరింత ప్రోత్సహించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



హనుమకొండ, మే 07(ఉదయం జిల్లా ప్రతినిధి) : ప్రతిభ వున్న పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి పిల్లల అభ్యున్నతికి కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకున్న ఎస్.ఐ కుమారుడిని వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అభినందించారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా పనిచేస్తున్న దామెరుప్పుల దేవేందర్ తనయుడు మాస్టర్ దామెరుప్పుల అక్షిత్ రవీంద్ర రాగూర్ వ్రాసిన లి"వేర్ ది మైండ్ ఈజ్ విత్అవుట్ ఫీయర్"లి రచనను ఏడు భాషల్లైన తెలుగు,కన్నడ,హిందీ,బెంగాలీ,మరాఠితో పాటు ఇంగ్లీష్,స్పానిష్ భాషల్లో మూడు నిమిషాల పది గడియల్లో కంఠస్తంతో అనర్గళంగా చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సాధించాడు. ఈ సంస్థవారు జీవిత మాస్టర్ అక్షిత్ పేరును ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ నమోదు చేసినట్లుగా జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మాస్టర్ అక్షిత్‌కు అందజేసారు. ఈ సందర్భంగా అక్షిత్ సాధించిన ఘనతకు పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా తిలకించి మాస్టర్ అక్షిత్‌తో పాటు తల్లిదండ్రులు దేవేందర్, స్వప్న, మెంటల్ కోమనేని రఘునుబ్బ పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధినిర్వహణ భాగంగా పోలీసులు బీజీగా వున్న తమ పిల్లల అభ్యున్నతి కోసం కొద్ది సమయాన్ని కేటాయిస్తూ తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో నిలుపుతున్న పోలీస్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ప్రపంచ అథ్లెటిక్స్ దినం సందర్భంగా

**పిడి లక్ష్మీరాజంను సన్మానించిన విశ్రాంత అధ్యాపకులు**



మే 7 :( వుదయం ప్రతినిధి) ప్రపంచ అథ్లెటిక్స్ దినం సందర్భంగా కరీంనగర్ శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ కళాశాల విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ కె లక్ష్మీరాజంను అదే కళాశాల విశ్రాంత ఆచార్యులు ఘనంగా సన్మానించి, నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితంలో ఆయన క్రీడాకారులను తయారు చేయడంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. లక్ష్మీరాజం నేతృత్వంలో వేల మంది కళాశాల యువత వివిధ క్రీడల్లో మెలకువలు పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించారని, వారందరికీ వివిధ ప్రభుత్వ శాఖల్లో క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. ఆ సన్మాన కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్స్ డా కె మురళి, డా బుర్ర మధుసూదన్ రెడ్డి, సీనియర్ విశ్రాంత అధ్యాపకులు ఏ ఆనందరావు, బండి చంద్రశేఖర్‌లతో పాటు విశ్రాంత ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె లక్ష్మిరాజం మాట్లాడుతూ తన విధులను తాను నిర్వహించానని, ఈ సన్మానం ఏర్పాటు చేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు

# అన్నపురెడ్డిపల్లిలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





అన్నపురెడ్డిపల్లి మే 7 :( వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన చైర్మన్‌గా నియమించిన మల్లేల నరసింహారావు. ప్రమాణ స్వీకారోత్సవం ఈ రోజు ఆలయంలో ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ తో పాటు పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని నూతన చైర్మన్ నరసింహారావు, సారథ్యంలో దేవస్థానం మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు కార్యక్రమానికి మండల స్థాయి ప్రజాప్రతినిధులు దేవాదాయ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తజనసమూహం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు...

# ప్రభుత్వ పథకాలు పేదలకు పారదర్శకంగా అందిస్తాం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





అన్నపురెడ్డిపల్లి మే 7 :(వుదయం ప్రతినిధి ) మండలంలోని మంగయ్య బంజర గ్రామంలో పేదలకు ఆవాసం కల్పించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా విజయవంతంగా జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు ఇందిరమ్మ ఇళ్లతోపాటు ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూడటం తన ప్రాధాన్య లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ కుమార్, హౌసింగ్ జేఈ జి రాము, మండలఅధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు....

# రైలు క్రిందపడి యువకుడు ఆత్మహత్య




మరికల్ మండల మే 7 :( వుదయం ప్రతినిధి) కేంద్ర పరిధిలోని పసుపుల గ్రామ శివారులో బుధవారం రైలు క్రింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు వివరాలు ఇలా ఉన్నాయి చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన గుడ్డు 26 సంవత్సరాలు పసుపుల గ్రామానికి చెందిన యజమాని దగ్గర బోర్ బండి మీద పనిచేసేవాడు మధ్యమత్తులో రైలు కట్టాల మీద పడి రెండు భాగాలుగా శరీరం విడిపోయింది కాళ్లు మరియు శరీర భాగం రెండు విడిపోయాయి పసుపుల గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి, మహబూబ్నగర్ రైల్వే ఎస్సై కి ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# నిరుద్యోగులకు టాటా కంపెనీ శుభవార్త

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా**



వు దయం ప్రతినిధి (బోడపాటి వరప్రసాద్ ) లిసత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్‌లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిరుద్యోగాన్ని రూపుమాపే ఉన్నత ఆశయంతో "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్'' ఆధ్వర్యంలో ఈనెల 10న రామచంద్రపురం విఎస్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రికల్స్ వారితో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఇది నిరుద్యోగులకు శుభవార్తని వెల్లడించారు. బుధవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రప్రదముగా ప్రముఖ టాటా ఎలక్ట్రానిక్స్ వారి (బెంగళూరు సమీపంలోని –హొసూరు) వారితో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళాలో మూడు వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపడతారన్నారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా చదివిన వారు అర్హులని, 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉండాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ టాటా ఎలక్ట్రికల్స్ యాజమాన్యంతో మాట్లాడి కోనసీమ జిల్లాలో ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రముఖ టాటా ఎలక్ట్రికల్స్ ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారికి మొదట అప్రెంటిస్షిప్ శిక్షణ ఇచ్చి ఆ శిక్షణా కాలంలో స్టైపండు ఇస్తారన్నారు. శిక్షణానంతరం పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తారని వెల్లడించారు. టాటా ఎలక్ట్రానిక్స్ %వీచీజ% కంపెనీ హొసూరులో వెయ్యి ఎకరాలకు పైగా విస్తీర్ణంలో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో, వసతులతో ఏర్పాటు చేయబడిందని, అర్హులైన వారు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తారని, శిక్షణ కాలంలో ఉచిత భోజనం, రవాణా ఇతర సదుపాయాలన్నీ కల్పిస్తారు అన్నారు. ఈ కంపెనీలో ఉద్యోగం సంపాదించిన వారందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని సత్యం గారు ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి సుభాష్ కోరిక మేరకు రామచంద్రపురంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్న టాటా ఎలక్ట్రికల్స్ కంపెనీ కృతజ్ఞతలు తెలిపారు

# బేస్ బాల్ నేషనల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ ముచ్కూర్ విద్యార్థిని ఎంపిక.



బాల్కొండ ఏప్రిల్ 20.(వుదయం–ప్రతినిధి) భీంగల్ మండల్, ముచ్కూర్ గ్రామం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని "కరోల్ల హారిక" జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం సుజాత గారు తెలిపారు గత సంవత్సరము నవంబర్ 16 నుండి 18 వరకు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్మల్ జిల్లాలో 68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్ 17 బేస్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేసిన కర్రోళ్ల హారిక ఈనెల 22 నుండి 26 వరకు చిత్ర చాలు స్టేడియం మోడల్ టౌన్ న్యూఢిల్లీ లో జరిగే 68వ జాతీయ పోటీలలో పాల్గొంటున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరే రమేష్ గారు, గడ్డి రమేష్ గారు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ అభివృద్ధి కమిటీ అంతం గంగ గౌడ్ గారు, కోడిగెల గణేష్ గారు కర్రోళ్ల గంగారెడ్డి గారు ఎన్ గణేష్ గారు జాతీయ స్థాయి క్రీడాకారుడికి ఆర్థిక సహాయము అందించి అభినందించారు మరియు జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థిని అభినందించారు.

# ఘనంగా మాధవరం ల ఎల్లమ్మ పండుగ



మరికల్ మండల మే 7 :( వుదయం ప్రతినిధి) పరిధిలోని మాధవరం గ్రామంలో బుధవారం ఘనంగా ఎల్లమ్మ దేవత పండుగ జరుపుకున్నారు కురువ కాట్యప్ప విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి దేవర్ ఇంటి గోత్రం గలవారు ఎల్లమ్మ పండుగ జరుపుకుంటామని ఎల్లమ్మ పట్టం పండుగను ఘనంగా నిర్వహించారు ఎల్లమ్మ దేవతల%అబ% పూజించి బండారు వేయించుకున్నారు తర్వాత అన్నదానాలు చేశారు ఎల్లమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని వాళ్లు కోరారు ఈ కార్యక్రమంలో కురువ యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నిహారిక నూతన చిల్డ్రన్ ఆసుపత్రి ప్రారంభం



బాల్కొండ మే 01.(వుదయం–ప్రతినిధి) భీంగల్ పట్టణంలోని వేల్పూర్ రోడ్ ఎల్ జి ఫంక్షన్ హాల్ పక్కన నూతనంగా నిర్మించిన నిహారిక పిల్లల ఆసుపత్రిని బుధవారం రోజున ముఖ్యఅతిథిగా ప్రభుత్వ రిటైర్డ్ డాక్టర్ బసంత రెడ్డి, ఎస్సై మహేష్ కుమార్ విచ్చేసి నూతన ఆసుపత్రి భవనాన్ని, ఆస్పత్రి వారి బృందం తో పాటు పూజా కార్యక్రమాలను నిర్వహించి క ప్రారంభించారు. ఈ సందర్భంగా బసంత రెడ్డి మాట్లాడుతూ,: పట్టణంలో ఎక్కడ లేని విధంగా ఎన్ ఐ సి యు ను అందుబాటులో అన్ని వస్తువులతో సదుపాయాలతో కూడిన పిల్లల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయం అని తెలిపారు. నిజామాబాద్ ఆర్మూర్ ఏరియాలకు వెళ్లకుండా ఈ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందించే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నారని నిర్వాహకులకు అభినందించారు.అలాగే హాస్పిటల్ నిర్వాహకులకు బసంత్ రెడ్డి, ఎస్సై మహేష్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. హాస్పిటల్ నిర్వాహకులు మాట్లాడుతూ: చిన్నారులకు సంరక్షణ మరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ప్రాథమిక చికిత్స మొదలు చిన్నారులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందించుటట్లు చిన్నారులకు పూర్తి వైద్యం అందించే విధంగా కొత్త సేవలు తెచ్చామని తెలిపారు.ఈ ఆసుపత్రిని ప్రారంభించామని, ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వహకులు మల్లెల క్రాంతి, నంద కిషోర్, శేఖర్, తరుణ్, విశాల్, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ రామాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ రజిత రెడ్డి ప్రత్యేక పూజలు.



కోదాడ టౌన్ మే 7(వుదయం) శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సిఐ రజిత రెడ్డి లు అన్నారు. బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదినం సందర్భంగా కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిలుగా హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణ కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతానురాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని తిరొక్క పూలతో పుష్పాలంకరణ చేసి అందంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు నాగు బండి. వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్ర. వెంకటనారాయణ జ్ఞాపకార్థం వేలాది మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని రూరల్ సీఐ రజిత రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, జ్యోతి, యర్ర భారతమ్మ, యర్ర. శ్రీనివాసరావు,జ్యోతి, చంద్రశేఖర్,అనూష,యర్ర వశిష్ట, గాయత్రి, విదిగ్న చారుహాసిని, పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి. వెంకటనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు గరిడేపల్లి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధానికి మేము రెడీ భారత మాజీ సైనికుడు



మరికల్ మండల మే 7 :( వుదయం ప్రతినిధి) కేంద్ర పరిధిలోని అప్పంపల్లి గ్రామానికి చెందిన భారత మాజీ సైనికుడు తిరుపతయ్య బుధవారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ పాకిస్తాన్ ప ప్రభుత్వం అనుమతిస్తే యుద్ధానికి రెడీ అని మాజీ సైనికుడు పిలుపునిచ్చారు మన భారత ప్రధానమంత్రి పిలుపుమేరకు భారత సైనికులు తమ ప్రాణాలకు లెక్కచేయకుండా అర్ధరాత్రి పాకిస్తాన్ ఉగ్రవాదులపై దాడి చేసి వాళ్ళని మట్టి పెట్టడంలో మనం విజయం సాధించామని ఆయన అన్నారు ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయినందుకు భారతదేశ ప్రజలంతా గర్వ పడుతున్నారని మరి పాకిస్తాన్ భారత సైన్యం రెడీ ఉందని ఆయన అన్నారు మా ఇంటిలో ముగ్గురం మాజీ సైనికులం ఉన్నామని ఎప్పుడైతే మాకు పిలుపు వస్తే బార్డర్ కి వెళ్లడానికి సిద్ధమని ఆయన అన్నారు

# ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



వెల్దండ మే 7 (వు దయం ప్రతినిధి) గొప్ప కాలజ్ఞాని, హేతువాది, సంఘసంస్కర్త, మహాయోగి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాన్ని మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు యజ్ఞ హోమాలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఏ న్నం శేఖర్ రెడ్డి, జూలూరి బాలస్వామి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నదానం కృష్ణయ్య, రామాచారి, జంగా చారి, పాండు చారి, జగన్ చారి, పురుషోత్తం చారి, గెల్వలాచారి, రాఘవాచారి, అంజయ్య చారి, ప్రసాద్ చారి, చెన్నయ్య చారి, శ్రీను చారి, రామకృష్ణ చారి, శ్రీశైలం చారి, రాజు చారి, మిరియాల రాజయ్య, పద్మ, సావిత్రమ్మ తోపాటు పలువురు నాయకులు భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్ర ఇంచార్జికి "షోకాజ్ నోటీస్"... కలెక్టర్ ఇలా త్రిపాఠి





తుంగతుర్తి/ శాలిగౌరారం, మే 7, (వుదయం ప్రతినిధి): తాలు, తరుగు తీయకుండానే ధాన్యాన్ని మిల్లులకు పంపిస్తుండడం పట్ల ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ కి షోకాజ్ నోటెస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం పరిధిలోని రామగిరి శివారు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనకి చేశారు.ఈ సందర్భంగా... ధాన్యం కొనుగోలు కేంద్రం ఎప్పటినుండి నడుస్తున్నదని ? ఎన్ని రైస్ మిల్లులకు ధాన్యం వెళుతున్నదని? ధాన్యాన్ని తరలించేందుకు లారీలు ఎప్పుడు వచ్చాయని ? ధాన్యం కొనుగోలు నిర్వాహకుని కలెక్టర్ వివరాలు అడిగారు. గత నెల 9వ తేది నుండి నిర్వహిస్తున్నామని, 4 రైస్ మిల్లులకు ధాన్యం వెళుర్తున్నదని కేంద్ర నిర్వాహకుడు కలెక్టర్ తెలిపారు.గత రెండు రోజుల నుండి లారీలు రాలేదని రైతులు తమ దృష్టికి తీసుకు రాగా, ఇకనుండి ప్రతిరోజు రెండు లారీలు కేంద్రానికి వచ్చేలా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం ఇంకా ఎన్ని రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ నిర్వహించాలనె వివరాలు కనుక్కుని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ధాన్యాన్ని కొనుగోలు చేసి పంపించాలని ఆదేశించారు. మిల్లులకు పంపించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాలను కలెక్టర్ తనిఖీ చేయగా, బస్తాలలో తాలు, తరుగు ఉండడంపై సెంటర్ నిర్వాహకులపై అగ్ర వ్యక్తం చేశారు.తాలు, తరుగు తీయకుండా పంపిస్తే మిల్లుల వద్ద ధాన్యం తిరస్కరించడం జరుగుతుందని, అలా ఎందుకు పంపిస్తున్నారని? సెంటర్ ఇన్చార్జి పై ఆగ్రాహం వ్యక్తం చేయడమే కాక షో కాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించినందుకు గాను అవసరమైతే వచ్చే సంవత్సరం నుండి ఈ సెంటర్ బాధ్యతలను వేరొకరికి అప్పగిస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, సరైన తేమ శాతం ఉండి, తాలూ ,తరుగు లేకుండా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. అంతేకాక ఈ ధాన్యం కొనుగోలు కేంద్రం చెరువుకు సమీపంలో ఏర్పాటు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, వచ్చే సంవత్సరం కొనుగోలు కేంద్రాన్ని మార్చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,ఆర్డీవో వై అశోక్ రెడ్డి, డిసిఓ పత్యా నాయక్, తహసిల్దార్ యాదగిరి, సివిల్ సప్లై డిటి జ్యోతి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అజారుద్దీన్, ఏఈఓ కీర్తి తదితరులు ఉన్నారు.

# గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలి

**మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్**



వెల్దండ మే 7 (వు దయం ప్రతినిధి) క్రీడల్లో గెలుపు ఓటమిలు సమానంగా స్వీకరించాలని వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్పిఎల్ 5 సీజన్ పోటీలను అనిల్ కుమార్ సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఓటమిని చూసి నిరాశ చెంద కూడదని,క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని పేర్కొన్నారు.యువత బెట్టింగ్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,చిన్న తనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ పర్వతాలు క్రీడాకారులు నాగేష్ రాజు పురాన్ చంద్ శ్రీనివాస్ నిరంజన్ క్రాంతి రమేష్ రామార్జున్ వెంకటేష్ ప్రహ్లాద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో రైతు వేదిక ఏర్పాటు చేయండి

**జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కు రాతపూర్వక వినతులు**
**బికెఎస్ డిమాండ్**



నారాయణపేట టౌన్ మే 07(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలో రైతు వేదికను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కు గతంలో ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసిన నేటికీ రైతు వేదిక ఏర్పాటు చేయలేదని నారాయణపేట భారతీయ కిసాన్ సాంగ్ నాయకులు ఆరోపించారు. ఆ సంఘం రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా మాట్లాడుతూ రైతుకు ఐడి కార్డ్ పేరు నమోదు చేసుకోవాలంటే ఆరు కిలోమీటర్ల దూరంలో మరుమూల ప్రాంతంలో ఉన్న సింగారం గ్రామ రైతు వేదికకు పోవాల్సిందేనని లేదంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. లేదంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలను రైతులు ఆ పథకాలను కోల్పోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగారం గ్రామంలో వెలిసిన రైతు వేదిక నారాయణపేట పట్టణానికి వర్తిస్తుంది కానీ ఆరు కిలోమీటర్ల దూరంలో ఒక గుట్ట మీద ఉంది అక్కడికి పోవాలన్నా ఏ రైతుకు 200 లేక 300 రూపాయల ఖర్చు లేనిదే పోలేరు. నారాయణపేటకు 24 వార్డులు ఉన్న ఎంతో విస్తీర్ణగలిగిన వ్యవసాయ భూములు ఉన్న రైతులు అధిక సంఖ్యలో ఇక్కడ ఉంటారు. కానీ రైతు వేదిక మాత్రం సింగారంలో నిర్మించడం వల్ల ఎవ్వరు పోలేకపోతున్నారు. నారాయణపేట పళ్ళబురుజు శివారు నందు ఎంతో భూమి ఉన్న ప్రభుత్వం రైతు వేదిక నిర్మించలేకపోయినందున ప్రభుత్వ వ్యవసాయానికి సంబంధించిన అధికారులు రైతుల కొరకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్న గత కొన్ని సంవత్సరాల నుండి పళ్ళ హనుమాన్ మందిర్ దగ్గర నిర్వహించేవారు. ఈ ప్రాంతంలో రైతులు ఎన్నోమార్లు సింగారం గ్రామ రైతు వేదిక దగ్గర కార్యక్రమాలు నిర్వహించిన కూడా ఏ ఒక్క రైత అక్కడకి వెళ్లలేని పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో ఎంతో మంది రైతులు వికలాంగులు వృద్ధులు మహిళలు అక్కడికి పోయే అవకాశం లేదు కాబట్టి ఇట్టి విషయాన్ని గతంలో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కి ఎన్నో మార్లు ఫిర్యాదు చేసిన నేటికీ స్పందించడం లేదన్నారు. వ్యవసాయానికి సంబంధించిన ఉద్యాన శాఖ,రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ,పశువర్ధన శాఖ, వ్యవసాయ మార్కెట్ శాఖ ఇతర సామాజిక సేవా సంస్థలు కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించాలన్న ప్రైవేటు ఫంక్షన్ హాలు అద్దెకు తీసుకొని సమావేశంలో నిర్వహించవలసిన దుస్థితి నెలకొన్నది అన్నారు. జిల్లా కేంద్రంలో రైతు వేదిక ఏర్పాటు చేయాలనే విషయాన్ని గత ఐదు సంవత్సరాల నుండి భారతీయ కిసాన్ సాంగ్ నారాయణపేట జిల్లా కమిటీ వ్యవసాయ అధికారులకు పట్టణ తహసిల్దార్ కి ఆర్డీవో కి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కు వినతి పత్రం రూపంలో తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా కేంద్రంలో వెంటనే రైతు వేదిక ఏర్పాటు చేసి రైతు సమస్యలను పరిష్కరించాలని లేదంటే భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో చేపడతామని ఆ సంఘం నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు శాసమోల బాలప్ప, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పటేల్ రంగారెడ్డి, జిల్లా సహా కార్యదర్శి ప్రభు మిస్కిన్, నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప, ఉపాధ్యక్షుడు తంగు విశ్వనాథ్, నగర కార్యదర్శి అంజన్న యాదవ్, ఉపాధ్యక్షుడు గౌడుగు లక్ష్మీనారాయణ, నగర మాజీ కార్యదర్శి జెంగిడి శీను లు ఈ సందర్భంగా ఉన్నత స్థాయి అధికారులను కోరారు.

# బీద ప్రజల సొంతింటి కల నెరవేరే విధంగా కృషి చేయండి



జయశంకర్ భూపాలపల్లి మే 07(వుదయం ప్రతినిధి) బీద ప్రజల సొంతింటి కల నెరవేరే విధంగా అధికారులు నాయకులు చర్యలు చేపట్టాలని అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అన్నట్లు ఇందిరమ్మ కమిటీల తీరు నడుస్తోందని నెహ్రూ యువజన సంఘం ఉపాధ్యక్షుడు,జామ మస్జిద్ కమిటీ మాజీ అధ్యక్షుడు మహిమూద్ ఖాన్ బుధవారం ప్రకటనలో ఆరోపించారు.నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మిస్తామనే ప్రభుత్వ సంకల్పానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు నీరుగారుస్తూ తమతో పాటు తమ బంధువుల పేర్ల లిస్టులో చేర్చుతున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ స్థలంలోనే డబుల్ బెడ్రూం లను ప్రభుత్వం పూర్తి చేసి పేద ప్రజలకు ఇచ్చిందని గుర్తు చేస్తున్నానని అన్నారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేపట్టాక దశలవారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు.మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండలంలో ముస్లిం మైనారిటీ ప్రజలు ఎందరో పక్కా ఇల్లు లేక ఇబ్బందులెదుకొంటున్నారని తెలిపారు అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పూర్తి పనులు అయ్యాక లబ్ధిదారులకు అందించాలని తెలిపారు మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని కమిటీలతో కాకుండా అధికారుల పర్యవేక్షణలో నిరుపేద ప్రజలను గుర్తించి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని అలాగే ఎక్కువ మొత్తంలో మహాదేవపూర్ మండలానికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కల నెరవేద విధంగా నాయకులు అధికారులు కృషి చేయాలని కోరారు.

# భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీకళ్యాణ శ్రీ బ్రహ్మోత్సవాలను జయప్రదం చేద్దాం.

**– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్**



హనుమకొండ, మే 07(ఉదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగాఈ నెల 9 శుక్రవారం తెలంగాణ శక్తి పీఠం శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలను కౌండిన్య శ్రీ గౌడ జన బంధువులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్ కోరారు. బుధవారం వడ్డేపల్లి ప్రశాంత్ నగర్ లో ఏర్పాటు చేసినసమావేశములో రవి కృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గౌడ సంఘాల ఆధ్వర్యంలో జరుగు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గౌడ కులస్తులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యంగా ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలనిఅమ్మవారిని వేడుకున్నారు. బ్రహ్మోత్సవాలకు గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు బోనగాని యాదగిరి గౌడ్,జనగాం శ్రీనివాస్ గౌడ్,పులి మోహన్ గౌడ్, మారగొని రవీందర్ గౌడ్,దూలం రాజు గౌడ్, ఎరుకొండ రమేష్ గౌడ్ పాల్గొన్నారు.


# ఘనంగా వాసవి మాత జన్మదినోత్సవ వేడుకలు





మే 7 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): దమ్మపేట మండలపల్లి మధ్యలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో వెంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలోవాసవి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ నేపథ్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణాన్ని శోభయమానంగా అలంకరించారు ఉదయం 6 గంటలకు కలిశ స్థాపన, వాసవి మాతకు పంచామృత అభిషేకాలు నూతన వస్త్రాలంకరణ అనంతరం చిన్నారులచే కన్యక పూజలు నిర్వహించారు తదనంతరం సంఘ%శీ% అయ్యప్ప స్వామి ఆలయం నుండి దమ్మపేట పుర వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం పదో తరగతి, ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్యులు విద్యార్థులు ను సన్మానించారు అనంతరం నారాయణ సేవ అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్,వెంకటేశ్వరవు, అత్తులూరి పోసి, పసుమర్తి రాంభద్రం, దారా యుగంధర్, మాడా లక్ష్మీనారాయణ, ప్రదీప్, వినోద్, అడపా సాయి,సాయిరాం, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు

# చిన్నారులను ఆశీర్వదించిన లింగాల కమల్ రాజు




మధిర మే 7 (వుదయం ప్రతినిధి) బిఆర్ఎస్ మధిర మండలం ఉపాధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి మేనకోడలు యరమల యశస్విని రెడ్డి ఓణీల, మేనల్లుడు యరమల అశ్విన్ రెడ్డి పంచల ఫంక్షన్ సందర్భంగా జాలిముడి గ్రామంలోని వారి గృహం వద్ద జరుగుతున్న ఫంక్షన్ లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు. ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి బొగ్గుల వీరారెడ్డి, ఆళ్ల నాగబాబు, చీదిరాల రాంబాబు, పరిశ శ్రీనివాస రావు, అబ్దుల్ ఖురేష్, శెట్టి మోర్ దిల్ కుమార్,వీరంశెట్టి సీతారామయ్య, కొంగర విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాత కీ.శే.సింగారపు అశోక్ సంస్మరణ సభ



వరంగల్, మే 07(వుదయం జిల్లా ప్రతినిధి): వరంగల్ పాపయ్య పేట చమన్ కు చెందిన నేత్రదాత కీ.శే.సింగారపు అశోక్ సంస్మరణ సభ ను సదాశయ ఫౌండేషన్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ సింగారపు అశోక్ కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ యం. భీష్మాచారి,యం,నరహరీలు అభినందించారు.జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరిలు అవయవ, శరీర,నేత్ర దానాలపై అవగాహన కల్పించారు.అలాగే దివంగత సింగారపు అశోక్ నేత్ర దానం చేయడం మూలంగా ఇద్దరు అంధులకు దృష్టి ప్రసాదించారని జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ కొనియాడారు.అశోక్ సతీమణి సరస్వతి, కుమారుడు,కోడలు సురేష్,అనూష, కూతురు,అల్లుడు స్రవంతి,కిరణ్ సహకరించిన చెరుకు సదానందంకు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల కన్వీనర్ దళపతి, వరంగల్ జిల్లా అధ్యక్షులు వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు శంకర్రావు, ప్రధాన కార్యదర్శి సదానందం,నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కస్తూరి సతీష్ పాల్గొని అభినందనలు తెలిపారు.

# తూనికాకు సేకరణకు అడవిలోకి వెళ్లవద్దు : ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్




జన్నారం, మే 7(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని ఇందనపల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ కోరారు.బుధవారం ఇందనపల్లిలో ఆయన మాట్లాడుతూ కవ్వాల్ అభయారణ్యంలో తూనికాకు సేకరణ నిషేధించడం జరిగిందన్నారు. అలాగే అడవి నుండి ఇసుక, మొరం తరలింపును చేయవద్దని కోరారు.అడవి,వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని దీనికి అందరూ సహకరించాలన్నారు.వన్యప్రాణులకు నీటిఎద్దడి ఏర్పడకుండా చూస్తున్నామన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఫౌండేషన్ చైర్మన్ పెరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 7 (వుదయం ప్రతినిధి)బీమండలం జగన్నధపల్లి గ్రామంలో అడ్లూరి దేవేందర్, దికొండ రామ, గుగులోత్ వెంకటేష్, పానిష్ తండ గ్రామంలో బానోత్ లాల్య నాయక్ భార్య కైక , కొండూరు గ్రామంలో జక్కుల అనిల్ వివిధ కారణాలు అనారోగ్యంతో బాధపడిన కుటుంబాలను, ఉక్కల్ గ్రామానికి చెందిన కురాకుల యాకయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలనులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులను అందించారు.ఈ కార్యక్రమం లో ఫ్యాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతఆకుల రంగారెడ్డి, మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు, మండలాధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్ , మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్ల స్వామి,బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి,గ్రామ పార్టీ ఇంచార్జి పరుపాటి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆనంతుల కృష్ణ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు ఎండి యూసుఫ్, గజావెల్లి ప్రసాద్, ఎద్దు రమేష్, సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, దికొండ సంతోష్, సదా శ్రీనివాస్, చందు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్తిశ్రద్ధల మధ్య వాసవి మాత జయంతి



జన్నారం, మే 7(వుదయం విలేకరి) ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జన్నారం మండల కేంద్రంలో బుధవారం రోజున శ్రీ మహాలక్ష్మి సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ మాత జయంతిని ఆర్యవైశ్య సంఘం మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బుధవారం వేద పండితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 14న స్వామివారి సింహద్వారం ఎమ్మెల్యే దొంతిచే ప్రారంభోత్సవం.

**పుష్కర బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ తరపున ఎమ్మెల్యే దొంతికి ప్రత్యేక ఆహ్వానం.**
**ఈనెల 14 నుండి 18 వరకు శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి 12వ పుష్కర బ్రహ్మోత్సవాలు.**
**శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ.**



ఖానాపురం మే 7 వుదయం ప్రతినిధి. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ సింహద్వారం (ఆర్చి) ఈ నెల 14న నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు గిరగాని నరసయ్య, సహాయ కార్యదర్శి చెడిపాక ఉపేందర్ తెలిపారు. ఈనెల 14 నుండి 18 వరకు శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి 12వ పుష్కర బ్రహ్మోత్సవాలలో నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొనాలని ఆలయ కమిటీ తరపున ప్రత్యేకంగా ఆహ్వానించి ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేసినట్లు ఆలయ కమిటీ బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు సహాయ కార్యదర్శి మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయానికి గతంలో స్టీల్ రేలింగ్ వేయించారని అలాగే ప్రస్తుతం ఆలయ సింహద్వారం (ఆర్చి) నిర్మాణం ఎమ్మెల్యే సొంత ఖర్చులతో నిర్మాణం చేయించారని ఆలయ కమిటీ తరపున గ్రామస్తులు తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఈనెల 14 నుంచి 18 వరకు జరిగే 12వ పుష్కర బ్రహ్మోత్సవలలో ప్రజలు భక్తులు పాల్గొని స్వామివారి కార్యక్రమాలలో కళ్యాణ మహోత్సవ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల ప్రజలను భక్తులను ఆలయ కమిటీ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు బిక్కి మురళి, ఎస్.కె లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీలు చేశారు సరే చర్యలు తీసుకోవడం మర్చిపోయారా మరమ్మత్తు పనులైనా చేపట్టండి.?





జయశంకర్ భూపాలపల్లి మే 07(వుదయం ప్రతినిధి) జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాల క్రితం చేపట్టిన రహదారి నిర్మాణ పనుల నాణ్యత పై ఆరోపణలు వెలువడిన నేపథ్యంలో అధికారులు పనుల నాణ్యతపై తనిఖీలు చేశారు కానీ చర్యలు తీసుకోవడం మర్చిపోయారని, రహదారి మరమ్మతులు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల్లో చర్చలు జరుగుతున్నాయి అధికారుల సహకారంతోనే ప్రభుత్వ ఖజానా అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తుందా అని మహాదేవపూర్ మండల వ్యాప్తంగా అధికారుల తీరుపై ఆరోపణలు వెలువెత్తుతున్నాయి ? గత రెండు సంవత్సరాల క్రితం 20 లక్షల సినరేజి నిధులతోపాటు ఎంపీపీ నిధుల నుంచి 5 లక్షల ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుంచి మొత్తం 25 లక్షల రూపాయలతో కుదురుపల్లి బస్టాండ్ నుంచి కుదురుపల్లి పాత సీసీ రోడ్ చివరివరకు రహదారి నిర్మాణ పనులు చేపట్టారని తెలిసింది. నాణ్యత లేని తక్కువ సిమెంట్ కలిపి ఎక్కువ ఇసుక పోసి రోడ్డు నిర్మాణం చేపట్టడంతో అతి తక్కువ సమయంలో ఆ రోడ్డు కంకర రాళ్లు బయట పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రహదారి నిర్మాణ పనులు చేపట్టిన సమయంలోనే నిర్మాణంలో నాణ్యత లోపించిందంటూ భారీగా ఆరోపణలు వచ్చాయి. నాణ్యత లేకుండా నిర్మిస్తున్న రోడ్డు పనులపై సంబంధిత శాఖ అధికారి పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇష్టారీతిగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని ఈ విషయాన్ని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అప్పటి జిల్లా కలెక్టర్ కీ ఫిర్యాదు చయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీలు చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా సంబంధిత శాఖ అధికారులపై గాని కాంట్రాక్టర్లపై గాని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోపాటు రహదారి మరమ్మతు పనులైనా చేపట్టకాపోవడం గమనార్హమని ప్రజలనుకుంటున్నారు రహదారి నిర్మాణ పనులు చేపట్టేటప్పుడు అధికారులు పర్యవేక్షణలో ఉన్నారా లేరా? అధికారుల సహకారంతో రహదారి నిర్మాణ పనులు నాడీ రకంగా చేపట్టారా అని ప్రజలలో ఆరోపణలు వెలువెత్తుతున్నాయి ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం మహాదేవపూర్ శివారులో ప్రభుత్వ ఇసుక క్వారీలకు అనుమతులు ఇవ్వడంతో పలు క్వారీల నిర్వహణ కొనసాగుతుందని క్వారీలలో ఇసుక నింపుకోవడానికి వెళ్లే లారీలు ఈ రహదారి పైనుండే రవాణా జరుగుతుండడంతో రహదారి అంతట గుంతలు ఏర్పడి ప్రయాణికులు వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉంటే ఇసుక క్వారీల లారీల రవాణా వల్ల క్వారీల సమీపంలోని గ్రామాల రహదారులన్నీ చెడిపోతున్నాయని ఇసుక క్వారీల నిర్వహణ వల్ల నష్టపోవడమే తప్పప ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఉపయోగాలు లేవని గతంలో మాదిరిగా క్వారీల సంబంధించిన సీనరేజ్ నిధులు గ్రామపంచాయతీలకు అందించి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని ప్రజలు కోరుతున్నారు ప్రభుత్వం గ్రామాలన్నింటినీ సుందరికారంగా తీర్చిదిద్దడానికి నిధులను మంజూరు చేసి గ్రామాలలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిర్మాణ పనులు చేపడుతుంటే సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం ధోరణి వల్ల కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా నిర్మాణ పనులు చేపడుతున్నారని ప్రజలు అనుకుంటున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ముందుగా రహదారి మరమ్మతు పనులు చేపట్టి రహదారి నిర్మాణ పనులు చేపట్టినప్పుడు నాణ్యత పాటించారా లేదా అనే విషయం పై విచారణ చేపట్టి ప్రభుత్వ ఖజానా వృధా కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.?

# మధిర లో ఘనంగా అమ్మవారి జయంతి ఉత్సవాలు



మధిర మే 7 (వుదయం ప్రతినిధి) శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం అమ్మవారి పుట్టినరోజు సందర్భంగ పతాకావిష్కరణ కార్యక్రమం అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ శేషాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు శ్రీ వాసవి సహస్రనామ స్తోత్ర పారాయణం శ్రీ వాసవి హెూమం, పూర్ణాహుతి, సాయంత్రం 5 గంటల 6 నిమిషాలకు గ్రామీణ మడిపల్లి పంచముఖ ఆంజనేయ స్వామి వారి దీక్షాపరులు ఊరేగింపులో పాల్గొన్నారు. సాయంత్రం ఏడు గంటలకు దేవాలయంలో ఉయ్యాల సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కపిలవాయి జగన్ మోహన్ రావు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేసి నారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించగలరు.

# పార్టీ కార్యకర్తలకు కంటికి రెప్పలాగా కాపాడుకుంటూనాని మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి మే 07 (వుదయం ప్రతినిధి):మండలం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ అధ్యక్షత న బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశంనిర్వహించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే దిశ గా కార్యకర్తలు అందరు కలిసి పనిచేయాలి అని పిలుపునిచ్చారు. కొలనపల్లి జయరాం తండా చెందిన లావుద్య నరేష్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మళ్లీ తిరిగి సొంత పార్టీ లోకి గులాబీ కండువకపి మాజీ మంత్రి ఆహ్వానించారు .ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ,రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు , మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# భూ భారతి చట్టం రైతులకు ఒక చుట్టం..

ఏ ఎం సి చైర్మన్ నరకుడు వెంకటయ్య..



వర్ధన్నపేట మే 07(ప్రుదయం ప్రతినిధి):మండలంలోని కట్రియాల,ఇల్లంద గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరకుడు వెంకటయ్య మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ రెవెన్యూ సదస్సు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ... భూభారతి చట్టం అమలుపై వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగింది.వరంగల్ జిల్లాలో 12 మండలాలు ఉన్నప్పటికీ మన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్.నాగరాజు ప్రత్యేక చొరవతో వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలం పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపికావడం జరిగిందని అన్నారు.ప్రజాకోణంలో తీసుకువచ్చిన భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కాబడిన ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య , ఎద్దు సత్యనారాయణ అన్నారు.రెవెన్యూ సదస్సులలో రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి రైతుల సమస్యలకు తగిన పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో సమగ్రమైన అధ్యయనంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని క్షేత్రస్థాయికి సమర్థవంతంగా తీసుకుపోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశం,గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో కుటుంబాలు భూసంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య , ఎద్దు సత్యం లు ఆరోపించారు.ఒక కుటుంబపాలనగా, దురుద్దేశ్యముతో తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులు ఇప్పటికీ అవస్థలు పడుతున్నారని అన్నారు. ధరణి ప్రజల జీవితాలు ఆగం చేసింది.ధరణి వల్ల ఎన్నో రైతు కుటుంబాలు చిన్నభిన్నాం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పెద్దలే ధరణి దంతాలకు అండగా నిలిచారని ఆరోపించారు.అందుకే సీఎం రేవంత్ రెడ్డి సలహాలు, సూచనలు ఆలోచనలకు అనుగుణంగా రైతు కళ్ళలో ఆనందం చూడాలనే సంకల్పంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,బిసి సెల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య,సీనియర్ నాయకులు నాంపల్లి రవీందర్,నియోజకవర్గ మండల అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ ఎండీ అక్బర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాటికాయాల కుమారస్వామి,బిసి సెల్ నాయకులు గుంటి కుమారస్వామి,జోగుల పరిశారాములు,దేవస్థాన చైర్మన్ మైదం బుచ్చిమల్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గద్దం సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# యం.బి.బేతేలు చర్చి నూతన మందిర ప్రతిష్టా కార్యక్రమం





అలంపూర్ మే 7 (ప్రుదయం ప్రతినిధి) జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలోని అయిజ పట్టణం నందు ఎస్.సి. కాలనీలో దాదాపు 6 కోట్లతో నిర్మించిన నూతన యం. బి.బేతేలు చర్చి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలు మే 8,9,10,11న జరుగునని చర్చి కమిటీ పెద్దలు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఆరాధనలు జరుగునని తెలిపారు. ఈ చర్చి 2/10/2011 న పునాది వేసుకొని దాదాపు 14 సంవత్సరాలు నిర్మాణం కావించబడింది. దీని నిర్మాణం కొరకు దాదాపు 6కోట్ల ఖర్చు అయినట్లు సంఘ పెద్దలు తెలిపారు. ఇటువంటి చర్చి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కడ నిర్మితమైలేదని దాదాపు 25 సెంట్ల స్థలంలో (9x125) కట్టబడినదని దీని నిర్మాణానికి దాతల సహకారం ఎంతో ఉందని తెలిపారు. ఎస్.సి కాలనీకి చెందిన అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల ఉద్యోగస్తులు 2 నెలల పూర్తి జీతాన్ని చర్చి నిర్మాణానికి ఇచ్చారని, అలాగే చర్చి నిర్మాణానికి కాలనీ వాసులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా సేవ చేసి నిర్మించారని సంఘ పెద్దలు తెలిపారు. అలాగే కాలనీ లోని ప్రతి జంట 2వేల రూపాయలు చర్చి నిర్మాణానికి ఇచ్చారని తెలిపారు. అందరి సహకారంతో నిర్మించుకొని 11/05/2025 ఆదివారం నాడు ప్రారంభించు కుంటున్నామని సంఘ పెద్దలు తెలిపారు. మందిరాన్ని డా.పి.బి.ఆర్నాల్డ్, డా.లేమ్యూలు, డా.మార్గరెట్, డా. జోయల్ ప్రారంభిస్తారు. వాక్యోప దేశం డా.జోన్ వెస్లీ, పాస్టర్ జాన్ వెస్లీ, యేసు, బ్ర.శ్యామ్ గుంటి, డేవిడ్ జోషువా, ఇమ్మాయెల్, ఉపేందర్, జె.పి. ఎస్తేర్ చేస్తారని సంఘ పెద్దలు తెలిపారు. ఈ మందిర ప్రతిష్ఠ మహోత్సవంలో అద్భుతమైన సంగీతం చర్చి క్వాయర్ వారిచే కీర్తనలు, బలమైన స్తుతి, ఆరాధన తుమ్మలగుంట గ్రౌండ్ ఎన్సీ కాలనీ ఎం. బి. బేతేలు చర్చి ప్రక్కన జరుపబడునని, అందరికీ భోజనం వసతి కలదని రెవరెండ్ ఎమ్.సీమోన్ పాస్టర్, ఎమ్.సుజాత పాస్టర్, సంఘ పెద్దలు, కమిటీ పెద్దలు, స్త్రీలు, యవనస్తులు, సంఘ సభ్యులు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసంలో దరఖాస్తుదారులందరికి రుణాలు ఇవ్వాలి

పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య



గద్వాల మే 7 (ప్రుదయం ప్రతినిధి) జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో బీరెల్లి దానయ్య మాట్లాడుతూ రాష్ట్ర%శీ% లో నిరుద్యోగుల కు ఉద్యోగ, ఉపాధి అవకాశం ఇవ్వడం చేతకాని ప్రభుత్వం, రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగుల నుండి స్వయం ఉపాధి కోసం దరఖాస్తులు కోరిందని, రాష్ట్ర వ్యాప్తంగా 16.50 లక్షల మంది ప్రభుత్వం కి దరఖాస్తు లు చేసుకున్నారని, అందరికి రుణాలు మంజూరు చేయడం చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం,సిబిల్ స్కోర్ పేరుతో, బ్యాంకు పూచీ, బ్యాంకు డిపాజిట్ పేరు తో,అర్ధమైన నిబంధనల పేరుతో యువ వికాసం రుణాలు ఇవ్వకుండా మోసం చేసే ప్రయత్నం చేస్తూ నిరుద్యోగ యువత తో ప్రభుత్వం ఆడుకుంటుందని, ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం ని ప్రభుత్వంమే నిరుగార్చిందని, ఇది అసమర్థత ప్రభుత్వం అని బీరెల్లి దానయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర%శీ% లో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క నిరుద్యోగుల కి రాజీవ్ యువ వికాసం లో రుణాలు మంజూరు చేయాలని అన్నారు.లేకపోతే ప్రగతిశీల యువజనసంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని, నియోజకవర్గ ఎమ్మెల్యేల కార్యాలయం ముందు ధర్నా చేస్తామని, మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాళీ గా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల ను వెంటనే డి ఎస్ సి. ద్వారా భర్తి చేయాలని, అలాగే రాష్ట్రం లో అన్ని శాఖ లలో ఖాళీగా ఉద్యోగాలను వెంటనే నిరుద్యోగు తో భర్తి చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల తో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, వెంటనే ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఇప్పు జిల్లా కార్యదర్శి జమ్మి చెడు కార్తీక్, కోళ్ల అంజి, రామకృష్ణ, పగలు రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల మే 7(ప్రుదయం ప్రతినిధి) వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందు తూ పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్ ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల్ లో హైదరాబాద్ లెర్న్ ఓరామ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వం సమ్మర్ క్యాంప్ ని బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో పుస్తకాలకే పరిమితమైన విద్యార్థులను ఎంతో సంతోషకరం గా ఎన్నో రకాల అంశాలతో వారి నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ క్యాంపు ఉపయోగ పడుతుందని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ మాట్లాడుతూ గద్వాల్ జిల్లా విద్యార్థులకు మొట్టమొదటిసారిగా రోబోటిక్స్, ఏఐ టెక్నాలజీ వంటి ప్రతిష్ఠాత్మకమైన ప్రోగ్రామ్స్ ని అందించి వారిని కంప్యూటర్ రంగంలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు బాబు నాయుడు, బీచుపల్లి, ప్రదీప్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపల్స్ రత్నం, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు బైక్ దొంగల అరెస్ట్. మరో ఇద్దరు పరారీ



జన్నారం,మే 7(ప్రుదయం విలేఖరి) బైక్ దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు బైక్ దొంగలను అరెస్ట్ చేశామని మంచిర్యాల డిసిపి భాస్కర్ తెలిపారు.బుధవారం జన్నారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు.జన్నారం,దస్తురాబాద్ మండలాలకు చెందిన ఐదుగురు ఒక ముఠాగా ఏర్పడి బెల్లంపల్లి, మంచిర్యాల, జన్నారం, తదితర ప్రాంతాలలో బైక్ లను దొంగతనం చేశారన్నారు.వారిలో బత్తుల పరమేష్, రెంకల నరేష్, లావుడియా హరికృష్ణ లను అరెస్టు చేశామని, సంపంగి రమేష్,కొట్టే జానేష్ పరారీలో ఉన్నారన్నారు.వారి నుండి 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బందిని డీసీపీ అభినందించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్,ఏసీపీ ప్రకాష్,సిఐ అల్లం నరేందర్,స్థానిక ఎస్సై రాజ వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలతోనే ఇంటికి పరిపూర్ణత: మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు



మధిర మే 7 ప్రుదయం (ప్రతినిధి) మధిర పట్టణం లడక బజారు నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మా ఇంటి మని దీపం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రేమానురాగాలకు ప్రతికైనా అమ్మాయి పుట్టడం వలన తల్లిదండ్రులను షేక్ సుభాని కరిష్మాలను సన్మానించి స్వీట్ బాక్సు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధిర మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్, మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టటం అదృష్టమని మా ఇంట్లో పుట్టిన ఆడపిల్లలను మగ పిల్లోడితో పాటు సమానంగా చూడాలని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ బాల త్రిపుర సుందరి, సూపర్వైజర్లు కె జ్యోతి కుమారి, టి సుజాత కుమారి పి అన్నపూర్ణ ,జె సత్యవతి వార్డు ఆఫీసర్ షేక్ గౌసాబేగం,ఆశ వర్కర్ ముంతాజ్ ఏఎన్ఎం వై లక్ష్మి ,హెల్త్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, లంకా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేటలో స్వీట్లు పంచుకున్న బిజెపి నాయకులు





నారాయణపేట టౌన్ మే 07(ప్రుదయం (ప్రతినిధి) పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలపై భారత్ చేసిన దాడికి ఆనందంగా నారాయణపేట బిజెపి నాయకులు ప్రెస్ క్లబ్ లో బుధవారం స్వీట్లు పంచుకున్నారు. అంతకుముందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు నాగూజీ మాట్లాడుతూ భారత్ పేరుకు మరోసారి పాకిస్తాన్ వస్తే భూస్థాపితం చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కేవలం 24 నిమిషాలలో పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ సైన్యం దాడిచేసి భూస్థాపితం చేశాయని మరోసారి భారత్ జోలికి వస్తే ఇంతకంటే ఘోరమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, వెంకటయ్య లు ఉన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు.

# ప్రజా సేవకుడిగా ఆకాశం ఇవ్వాలి



మహబూబాబాద్ జిల్లా గార్ల / (ప్రుదయం (ప్రతినిధి) మండలం పుల్లూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో కార్యక్రమాలు సేవలు చేశారు గ్రామ సర్పంచిగా పోటీ చేద్దాం అని అనుకున్నారు రిజర్వేషన్ అవకాశం లేకుండా పోయింది కాంగ్రెస్ పార్టీ గుర్తించి వెంకటేశ్వర్లు గారి సేవలను గుర్తించి జిల్లా మండల స్థాయిలో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు వీరు సేవలను కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకోవాలని వీరి సలహా సూచనలతో కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేయాలని మండల స్థాయి నాయకులు సీనియర్ నాయకుడిని గుర్తించి జెండా మోసిన వ్యక్తి కాబట్టి కచ్చితంగా నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని కోరారు

# రైతు ట్రాక్టర్ ను అగ్నికి ఆహుతి చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



గద్వాల మే 7 (ప్రుదయం ప్రతినిధి) జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని విఠలపురం గ్రామంలో టైలర్ ఆనంద్ కు చెందిన పొలం దగ్గర ఉన్న సొంత ట్రాక్టర్ ను మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినారు. ఈ ఘటన లో ట్రాక్టర్ పూర్తిగా కాలిపోయినదని రైతు టైలర్ ఆనంద్ తెలిపారు. రైతు మాట్లాడుతూ ఇట్టి విషయం పై మల్దకల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశామని తెలిపారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి:

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు



మధిర మే 7 (ప్రుదయం (ప్రతినిధి) రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని, ఎక్స్ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలను పెంచాలని, ప్రయాణికులకు మెరుగైన భద్రత కల్పించాలని మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మధిర స్టేషన్ మాస్టర్ సుధీర్ బాబు కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శీలం నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా (రైతు-వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక) 2025 మే 20న దేశవ్యాపిత సమ్మెకు పిలుపునిచ్చాయి .సౌత్ సెంట్రల్ రైల్వేలో కూడా కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, బోనస్, కార్మిక చట్టాలు అమలు చేయడంలేదు. అందువల్ల వీటి పరిష్కారం కొరకు కూడా సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అత్యధిక సంపన్నుల పైన, కార్పొరేట్లపైన విధిస్తున్న పన్నును పెంచాలి. సంపద పన్ను, వారసత్వ పన్నును తిరిగి ప్రవేశపెట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతినెల ఏడవ తారీఖు లోపు జీతాలు ఇవ్వాలని ప్రతి ఒక్క ఉద్యోగి ఎలవెన్స్ పెంచాలని వినతి పత్రంలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టు కార్మిక నాయకుడు గద్దల వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, మేరీ, జ్యోతి, జయమ్మ, దివ్య, అఖిల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేలపోలు రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు మండల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బిల్లా సుధీర్ రెడ్డి అండ!



రాయపర్తి మే 07 (ప్రుదయం (ప్రతినిధి): మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర రవి పెద్దనాన్న చిర్ర కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లేతకుల సుమతి యాదవ రెడ్డి, పరామర్శించి ఆర్థిక సహాయం బుధవారం అందించారు. వీరి వెంట వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గద్దెల బాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య ,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, చెడుపాక యాకయ్య, చిర్ర యాకయ్య, ఎల్లయ్య, కొమురయ్య, సామేలు, వెంకటయ్య, కనకయ్య, సారయ్య, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా ఎరువులు పురుగుమందుల యజమానులతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం.

కలెక్టర్ చేతుల మీదుగా పిఓస్ మిషన్ అందుకున్న అరుణ ఫర్టిలైజర్ ప్రొప్రైటర్ వెంకన్న..



పరకాల మే 7 (ప్రుదయం (ప్రతినిధి): హనుమకొండ జిల్లా పరిధిలోని వివిధ మండలాల గ్రామాల ఎరువులు పురుగుమందుల విత్తనముల డీలర్ల ల తో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వర్షాకాలం రబీ పంటలు ఆసన్నమవుతున్న వేళ రైతులను ఉద్దేశిస్తూ వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి వరంగల్ హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ యజమానులతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులను అందించాలని నాణ్యత ప్రమాణాలు కలిగిన ఎరువులను విత్తనాలను ఖచ్చితమైన బిల్లులతో నాణ్యత ప్రమాణాలతో కూడిన కంపెనీలను మాత్రమే క్రయవిక్రయాలు జరుపుతూ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకుండా వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పి ఓ ఎస్ మిషన్ల ఆధారంగా డీలర్ల వద్ద గల ఎరువులను రైతుల ఆధార్ కార్డు వేలు ముద్ర ఆధారంగా ఓటీపీ ద్వారా ఎరువులను కొనుగోలు చేయాలని, నాసిరకం విత్తనాలు అమ్మిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం వ్యవసాయ అధికారులకు సహకరిస్తూ తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని స్టాక్ బోర్డులు స్టాక్ రిపోర్టులను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలని కోరారు. ఈ సందర్భంగా పరకాల పట్టణానికి చెందిన అరుణ ఫర్టిలైజర్ ప్రముఖ ఫర్టిలైజర్ షాప్ యజమాని గండె వెంకటేశ్వర్ల కు కలెక్టర్ చేతుల మీదుగా పి.ఓ.ఎస్ మిషన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడీఏ రవీందర్ నాయక్ అనుమకొండ ఏసీపీ పరకాల ఏసీపీ జిల్లా వ్యవసాయ అధికారులు ఏ ఈ ఓ లు జిల్లాలోని ఫర్టిలైజర్ షాప్ యజమానులు పలువురు పాల్గొనడం జరిగింది.


# కాంగ్రెస్ పార్టీ నిర్మాణంతో పాటు కార్యకర్తలను కాపాడుకుంటాం..

గ్రామ మండల బ్లాక్ అధ్యక్షులను పూర్తిస్థాయిలో నియమిస్తాం.



పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల మే 7 (ప్రుదయం (ప్రతినిధి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టింది అని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు. బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన నిర్వహించిన పరకాల నియోజకవర్గ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ,టీపీసీసీ అబ్జర్వర్లు మస్కూద్ అహ్మద్ అమీర్ అలీ ఖాన్,టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ,ఏఐసిసి ఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని భావిస్తోంది అని అన్నారు. 100శాతం ఏకగ్రీవానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. సంస్థాగత నిర్మాణం బలంగా ఉంటే పార్టీకి ఢోకా ఉండదని భావిస్తున్న పార్టీ పెద్దలు ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మే 20వ తేదీ నాటికి డీసీసీ అధ్యక్షులను మే నెలాఖరు వరకు గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తి చేసేందుకు జిల్లాకు ఇద్దరు పీసీసీ పరిశీలకులుగా వచ్చారని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ గారు నియమితులైన నాటి నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ పని తీరు, పార్టీ పరిస్థితిపై అధ్యయనం చేశారు. ఒక నివేదికను పార్టీ అధిష్ఠానానికి అందించిన నటరాజన్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాలు పార్టీ ముఖ్యులతో సమావేశాలు నిర్వహించారన్నారు. మే నెలా ఖరులోగా గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామ, మండల అధ్యక్ష పదవులకు ఐదుగురి పేర్లను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు ముగ్గురి పేర్లను టీపీసీసీకి పంపించాలని ,పదవుల భర్తీలో సామాజిక సమతౌల్యాన్ని పాటించాలని అన్నారు. ఏ ఒక్క పదవికి కూడా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారి నుండి రెండు పేర్లు పంపొద్దని ఓసి బిసి ఎస్సీ ఎస్టి మైనారిటీ నుంచి ఒక్కొక్కరి పేరు పంపాలని అన్నారు. 2017 నుంచి పార్టీ మారని వారికే అవకాశం కల్పించాలని అధిష్టానం సూచించారని, గ్రామ, మండల, బ్లాక్, జిల్లా కాంగ్రెస్ కమిటీల నియామకాలు పూర్తయిన తర్వాత ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, ఇతరత్రా అంశాల గురించి విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.





# బిజినెస్



## దేశవ్యాప్తంగా పలు ఎయిర్ పోర్టులు మూసివేత..!

ఆపరేషన్ సిందూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్–ఎ–మొహమ్మద్, లష్కరే–ఎ–తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది.పహల్‌గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత సైన్యం. అయితే అంతర్జాతీయ సరిహద్దుకు దగ్గర్లోని ఉగ్రవాదుల స్థావరాలను మాత్రమే భారత్ టార్గెట్ చేసింది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ దూరంలోని బహవల్‌పూర్‌లో ఉన్న జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం మురిడ్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ దూరంలో ఉన్న లష్కరే క్యాంప్‌పై దాడి చేసింది. అయితే ఆపరేషన్ సిందూర్‌లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఆపరేషన్ సింధూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్–ఎ–మొహమ్మద్, లష్కరే–ఎ–తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. కేవలం శ్రీనగర్ మాత్రమే కాదు..సరిహద్దులకు సమీపంలో ఉన్న జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల ఎయిర్‌పోర్టులను కూడా తాత్కాలికంగా మూసివేశారు. ఈ విమానాశ్రయాల ద్వారా వెళ్లే విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పాకిస్తాన్‌పై భారతదేశం వైమానిక దాడి చేసిన నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన ప్రయాణీకులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. దీని ప్రకారం ఈరోజు మధ్యాహ్నం 12 గంటల వరకు దేశవ్యాప్తంగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు చేశారు.. ఇండిగో, స్పైస్ జెట్



ఎయిర్‌లైన్స్ కూడా తమ విమానాలను రద్దు చేసుకున్నాయి. తదుపరి ప్రకటన వచ్చేవరకు ఉత్తర భారతదేశంలోని విమానాశ్రయాలు మూసివేయబడతాయని ప్రకటించాయి. పాకిస్తాన్– పిఓకెలోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం దాడుల తర్వాత ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్, స్పైస్ జెట్ ప్రయాణీకులకు ముఖ్య ప్రకటన చేశాయి.. సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా ఎయిర్‌లైన్స్ ప్రయాణీకులు విమానాశ్రయానికి చేరుకోవటానికి ముందుగానే ఈ ప్రకటన గమనించాలని అభ్యర్థించింది. ఈ మేరకు బికనీర్, శ్రీనగర్, జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల సహా అనేక నగరాలకు విమానాలు రద్దు చేసినట్టుగా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రకటించారు.

## జీఎస్టీ లేకుండా దుబాయ్ రేట్లకు

### చీప్‌గా బంగారం ఎలా కొనాలి?



హైదరాబాద్‌లో 22 క్యారెట్ బంగారం తులం ధర ఇటీవల కొండెక్కిన సంగతి తెలిసిందే. రూ. లక్షకు చేరువై తిరిగి పెరుగుతూ తగ్గుతూ ఊగిసలాడుతోంది. ఆభరణాల కొనుగోలు సమయంలో మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ, తరుగు ఛార్జీలు కలిసి మొత్తం ఖర్చును మరింత పెంచుతాయి. భారతదేశంలో బంగారం కేవలం పెట్టుబడి కాదు, సంస్కృతి, సంప్రదాయాలతో లోతుగా ముడిపడిన భాగం. ముఖ్యంగా మహిళలు పండుగలు, వివాహాలు, శుభ సందర్భాలలో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసి ధరించడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ సాంప్రదాయం బంగారం డిమాండ్‌ను ఎప్పటికీ ఉన్నత స్థాయిలో ఉంచుతుంది. అయితే, భారత్‌లో బంగారం ధరలు గరిష్ఠ స్థాయిలో ఉన్నాయి. దుబాయ్‌లో బంగారం కొనుగోలు చేయడం భారతీయులకు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది, ఎందుకంటే అక్కడ బంగారం స్వచ్ఛత ఉన్నతంగా ఉండడమే కాకుండా ధరలు రీజనబుల్ గా తక్కువగా ఉంటాయి. అదనంగా, దుబాయ్‌లో బంగారం కొనుగోలుపై పన్నులు లేకపోవడం, దిగుమతి సుంకాలు అవసరం లేకపోవడం, పోటీతత్వం వల్ల అందించే ఆఫర్లు దీనిని మరింత లాభదాయకంగా చేస్తాయి. ఈ కారణాల వల్ల చాలా మంది దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తారు, కొందరు చట్టవిరుద్ధ మార్గాలను కూడా ఎంచుకుంటారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ) నిబంధనల ప్రకారం, దుబాయ్‌లో 6 నెలలకు పైగా నివసించిన వ్యక్తులు కస్టమ్స్ డ్యూటీ చెల్లించి 1 కిలో వరకు బంగారాన్ని తమ బ్యాగేజీలో తీసుకురావచ్చు. ఈ పరిమితిని దాటితే, బంగారం సుంకం చెల్లించినదిగా (డ్యూటబుల్ గోల్డ్) నిరూపించి, రెడ్ ఛానెల్ ద్వారా కస్టమ్స్ విధానాలను పాటించాలి. ప్రస్తుతం భారత్‌లో బంగారం దిగుమతి సుంకం 6% గా ఉంది, దీనిని కొందరు తప్పించుకునేందుకు స్మగ్లింగ్‌కు ప్రయత్నిస్తారు, ఇటీవల కన్నడ నటి రన్యా రావు 14 కిలోల బంగారంతో బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన సంఘటన దీనికి ఉదాహరణ. కస్టమ్స్ సుంకం చెల్లించకుండా కూడా కొంత పరిమాణంలో బంగారం తీసుకురావచ్చు, అయితే దీనికి నిర్దిష్ట పరిమితులు ఉన్నాయి. పురుషులు రూ. 50,000 విలువ కలిగిన 20 గ్రాముల వరకు బంగారాన్ని (బార్లు లేదా నాణేల రూపంలో) తీసుకురావచ్చు. మహిళలు రూ. 1 లక్ష విలువ కలిగిన 40 గ్రాముల వరకు బంగారాన్ని (ఆభరణాలు, బార్లు లేదా నాణేల రూపంలో) వ్యక్తిగత వినియోగం కోసం తీసుకురావచ్చు. 15 ఏళ్ల లోపు పిల్లలు కూడా 40 గ్రాముల వరకు బంగారాన్ని (నగలు లేదా బహుమతుల రూపంలో) సుంకం లేకుండా తీసుకురావచ్చు. అయితే, కస్టమ్స్ అధికారులు బంగారం కొనుగోలు వివరాలు, రసీదులు, పిల్లల విషయంలో తల్లిదండ్రుల గుర్తింపు వంటి డాక్యుమెంట్లను పరిశీలిస్తారు. దుబాయ్ నుంచి బంగారం తెచ్చేటప్పుడు చట్టబద్ధమైన మార్గాలను అనుసరించడం ముఖ్యం. హాల్‌మార్క్ ఉన్న బంగారాన్ని కొనుగోలు చేయడం, కొనుగోలు రసీదులను సురక్షితంగా ఉంచడం అవసరం. స్మగ్లింగ్ వంటి అక్రమ మార్గాలు చట్టపరమైన ఇబ్బందులు, జరిమానాలు లేదా జైలు శిక్షకు దారితీయవచ్చు. బంగారం కొనుగోలు సమయంలో దుబాయ్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్లు, సీజనల్ డిస్కౌంట్లను వినియోగించుకోవడం ద్వారా ఖర్చును మరింత తగ్గించుకోవచ్చు. ఈ నిబంధనలను గమనిస్తూ, సరైన ప్రణాళికతో దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకోవడం ఆర్థికంగా, సాంస్కృతికంగా లాభదాయకంగా ఉంటుంది.




## బిఒబికి రూ.5,048 కోట్ల లాభాలు

గడిచిన ఆర్థిక సంవత్సరం (2024–25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) నికర లాభాలు 3 శాతం వృద్ధితో రూ. 5,048 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ. 4,886 కోట్ల లాభాలు నమోదు చేసింది. ప్రభుత్వ రంగంలోని బిఒబి 2024–25కు గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ. 8.35 డివిడెండ్‌ను ప్రకటించింది. ఇందుకు రికార్డ్ తేదిని 2025 జూన్ 6గా తీసుకుంది. గడిచిన క్యూ4లో బ్యాంక్ వడ్డీ ఆదాయం 3.6 శాతం పెరిగి రూ. 29,583.40 కోట్లుగా చోటు చేసుకుంది. మార్కెట్ కాపిటలైజేషన్ ప్రకారం.. రెండో అతిపెద్ద పిఎస్‌యు బ్యాంక్ అయినా బిఒబి క్రితం మార్చి త్రైమాసికంలో వడ్డీ వ్యయం 10 శాతం పెరిగి రూ. 19,622.39 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.26 శాతానికి దిగివచ్చాయి. గతేడాది ఇదే త్రైమాసికం నాటికి 2.92 శాతం జిఎన్‌పిఎ చోటు చేసుకుంది. ఇదే సమయంలో నికర నిరర్థక ఆస్తులు 0.68 శాతంగా ఉండగా.. గడిచిన మార్చి ముగింపు నాటికి 10 బేసిస్ పాయింట్లు తగ్గి 0.58 శాతంగా నమోదయ్యింది. మొత్తం డిపాజిట్లు 10.3 శాతం పెరిగి రూ. 14,72,035 కోట్లకు చేరాయి. గృహ రుణాలు 17.3 శాతం పెరిగి రూ. 1,31,123 కోట్లకు చేరగా.. వాహన రుణాలు 20.3 శాతం పెరిగి రూ. 46,549 కోట్లుగా నమోదయ్యాయి.




## రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ లవర్స్‌కు బ్యాడ్ న్యూస్..

రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 ఒక రిఫైన్డ్ 440cc LS ఇంజన్‌తో వస్తుంది. ఇది శక్తివంతమైన లో–ఎండ్ టార్క్‌ను అందించగలదు. స్క్రామ్ 411తో పోలిస్తే, ఇందులో 6–స్పీడ్ గేర్‌బాక్స్ ఉంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 బైక్‌కు సంబంధించి కస్టమర్లకు ఆందోళన కలిగించే వార్త వచ్చింది. కంపెనీ ఈ మోడల్ బుకింగ్, విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసింది. నిజానికి చాలా మంది యూజర్లు బైక్ కొంత సమయం నడిచిన తర్వాత మళ్లీ స్టార్ట్ కాకుండా ఉందని ఫిర్యాదు చేశారు. స్క్రామ్ 440ని ఈ ఏడాది జనవరిలో లాంచ్ చేశారు. ఇది స్క్రామ్ 411 అప్‌డేటెడ్ వెర్షన్. ఇది హార్లే డేవిడ్‌సన్ X440, ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400X వంటి బైక్‌లతో నేరుగా పోటీపడుతుంది. కంపెనీ ఈ సాంకేతిక సమస్యను సరిచేయడానికి త్వరలో రీకాల్ ప్రకటించవచ్చని భావిస్తున్నారు. ఈ సమస్య స్క్రామ్ 440 అన్ని యూనిట్లలో కాకుండా సుమారు 2% యూనిట్లలో మాత్రమే ఉందని కంపెనీ స్పష్టం చేసింది. అయినప్పటికీ కస్టమర్ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కంపెనీ తాత్కాలికంగా దీని విక్రయాలను నిలిపివేసింది. సమాచారం ప్రకారం.., ఈ ఇంజన్ వైఫల్యం మాగ్నెటోలో ఉన్న వుడ్‌రఫ్‌కీ కి సంబంధించినది. ఇది చిన్నది కానీ ముఖ్యమైన కాంపోనెంట్. ఇది ఇంజన్ రొటేషన్ మెకానిజంలో సహాయపడుతుంది. ఈ కీ సరిగ్గా పనిచేయకపోతే ఇంజన్ క్రాంక్ చేసిన తర్వాత కూడా స్టార్ట్ కాదు. ఈ సమస్య ముఖ్యంగా బైక్‌ను కొంత సమయం ఆపి మళ్లీ స్టార్ట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు ఎక్కువగా కనిపించింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ సంభావ్య రీకాల్ ప్రక్రియపై కూడా ఆలోచిస్తోంది. అలాగే, ప్రభావిత యూనిట్ల కస్టమర్లను వ్యక్తిగతంగా సంప్రదిస్తూ వారిని సర్వీస్ సెంటర్‌కు పిలిచి ఉచిత రిపేర్ ఆఫర్ అందిస్తోంది. బైక్ సైడ్ కవర్, మాగ్నెటో కవర్‌ను తెరిచి వుడ్‌రఫ్ కీని మార్చే ప్రక్రియకు సుమారు 1–2 గంటల సమయం పట్టవచ్చు. కంపెనీ అవసరమైన స్పేర్ పార్ట్‌లను ఇప్పటికే డీలర్‌షిప్‌లకు పంపింది. తద్వారా రిపేర్ పనిలో ఆలస్యం జరగదు.

## ఎలక్ట్రిక్ కారు కొనాలనుకునేవారికి బెస్ట్ ఆప్షన్లు..

మన దేశంలో ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్ పెరుగుతోంది. నెమ్మదిగా పర్యావరణ హిత వాహనాలు తమ ముద్ర వేస్తున్నాయి. అనేక రకాల మోడళ్లు మన దేశంలో అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా సంప్రదాయ పెట్రోల్ డీజిల్ వాహనాల ధరలు పెరుగుతుండటం, వాటి మెయింటెనెన్స్ అధికమవడంతో పాటు పెట్రోల్ రేట్లు కూడా భారీ పెరగడంతో అందరూ ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గుచూపుతున్నారు. చాలా మంది ఈ కార్లపై అనేక రకాల సందేహాలు వ్యక్తపరుస్తున్నప్పటికీ వాటి సేల్స్ మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. అందుకు ప్రధాన కారణం అవి మెయింటెనెన్స్ ఫ్రీ కావడంతో పాటు పూర్తి పర్యావరణ హితం కావడమే. అయితే వీటి ధరలు కాస్త ఎక్కువగానే ఉంటున్నాయి. అయితే రూ. 10లక్షల లోపు కూడా మంచి బ్రాండ్ ఎలక్ట్రిక్ కార్లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో టాటా మోటార్స్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ వంటివి ఉన్నాయి. భారతదేశంలో అత్యంత చవకైన ఎలక్ట్రిక్ కారు ఎంజీ కామెట్ ఈవీ. ఇది రూ. 7 లక్షల (ఎక్స్–షోరూమ్) ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. దీనిలో బ్యాటరీ–యాజ్–ఎ–సర్వీస్ (బీఏఏఎస్) ఎంపికతో వస్తుంది. ఇది మరింత సరసమైనదిగా చేస్తుంది. ఎంజీ కామెట్ ఈవీ ఒక కాంపాక్ట్ డిజైన్‌ను కలిగి ఉంటుంది. ఇది నగర ట్రాఫిక్ లో ప్రయాణించడానికి అనువుగా ఉంటుంది. అంతేకాక రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎక్కువ ఇబ్బంది లేకుండా పార్క్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఈవీ హైవే డ్రైవింగ్‌కు తగినది కానప్పటికీ, నగరంలో, చుట్టుపక్కల రోజువారీ



ప్రయాణానికి బెస్ట్ ఎంపికగా ఉంటుంది. క్యాబిన్ లోపల ఉన్న అనేక రకాల అప్ గ్రేడెడ్ ఫీచర్లు ఉంటాయి. ఇవి ఈ కారును మరింత ఆకర్షణీయంగా మారుస్తాయి. ఈ కారు భారతదేశంలో రెండవ అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ కారు. అలాగే ఇది దేశంలోనే అత్యంత సరసమైన టాటా ఎలక్ట్రిక్ కారు కూడా. ఇది రూ. 7.99 లక్షల (ఎక్స్–షోరూమ్) ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. టాటా టియాగో ఈవీ ఒక కాంపాక్ట్ డిజైన్‌తో వస్తుంది. ఇది నగరంలో, చుట్టుపక్కల రోజువారీ ప్రయాణానికి ఉద్దేశించిన సరసమైన, డబ్బుకు విలువైన ఈవీ కోసం చూస్తున్న వినియోగదారులకు ఆచరణాత్మక ఎలక్ట్రిక్ కారుగా ఉండటానికి వీలు కల్పిస్తుంది. టియాగో ఈవీ ఒకే చార్జ్‌పై 315 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలగుతుంది. టాటా పంచ్ ధర వాస్తవానికి రూ. 10 లక్షల స్లాబ్ కింద లేద. కానీ ఈ ఎలక్ట్రిక్ కాంపాక్ట్ ఎస్‌యూవీ బేస్ వేరియంట్ ధర రూ. 9.99 లక్షలు (ఎక్స్–షోరూమ్)గా ఉంది. ఇది సాంకేతికంగా టియాగో ఈవీ, కామెట్ ఈవీలతో సమానంగా ఉంటుంది. పంచ్ ఈవీ గత రెండు నెలలుగా దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఎలక్ట్రిక్ కారు కూడా ఇదే కావడం విశేషం. ఇది రెండు బ్యాటరీ ప్యాక్ ఎంపికలలో లభిస్తుంది. అవి 25 కేడబ్ల్యూహెచ్, 35కేడబ్ల్యూహెచ్. కాగా 25కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 265 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది మరియు 35 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ఒకే చార్జ్‌పై 365 కిలోమీటర్ల రేంజ్ ని అందిస్తుంది.

## యుద్ధానికి సైరన్

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకు న్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్ నిర్వహించాలని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఈ క్రమంలో జమ్మూ, కశ్మీర్, ఉత్తరప్రదేశ్‌సహా పలు రాష్ట్రాల్లో మంగళవారమే మాక్‌డ్రిల్ ట్రయల్స్ నిర్వహించారు. బు ధవారం నిర్వహించనున్న మాక్ డ్రిల్స్‌లో అధికారులతోపాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీ ర్లు, హెూంగార్డులు, ఎన్‌సిసి/ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు / పాఠశాలల వి ద్యార్థులను దీనిలో భాగస్వాముల్ని చేయనున్నా రు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతోపా టు,విద్యార్థులు, యువకులు, ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హెూంశాఖ ఒక సర్క్యులర్‌లో తెలిపింది. జాతీయ స్థాయిలో బు ధవారం జరగనున్న మాక్ డ్రిల్‌ను 259 ప్రాంతాల్లో నిర్వహించనున్నారు. ఈ డ్రిల్స్ కు సంబంధించి మంగళవారం జరిగిన సమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, సివిల్ డిఫెన్స్ చీఫ్స్ ఉన్నారు. 2010 లో నోటిఫై చేసిన 244 సివిల్ డిఫెన్స్ డిస్ట్రిక్ట్ పైనా ప్రత్యేక దృష్టి సారించారు. రాజస్థాన్, పంజాబ్, జమ్ముకశ్మీర్, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లోని జిల్లాలే ప్రధానంగా అం దులో ఉన్నాయి. 259 లొకేషన్లను మూడు కేటగిరీలుగా విభజించారు. కేటగిరీ 1లో 13, కేటగిరి2 లో 201, కేటగిరి 3లో 45 ప్రాంతాలు ఉన్నాయి.

## భారత్–పాక్ సరిహద్దులో ఉద్రిక్తత..

న్యూఢిల్లీ : భారత్–పాక్ సరిహద్దులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. జమ్ముకశ్మీర్ లోని ఎల్‌వోసి వెంట పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. పూంచ్–రాజౌరి, మెంధార్, భింబర్‌గలీలో కాల్పులు మోతమోగుతోంది. కుప్వారాలో పాక్ రేంజర్ల కాల్పులు జరపడంతో భారత్ తిప్పికొడుతోంది. ఆపరేషన్ సింధూర్‌లో కీలక ఉగ్రనేతల హతమయ్యారు. మురిడ్కేలోని మర్కజ్ తయ్యబాపై ఆర్మీ మెరుపుదాడులు చేయడంతో లష్కరే తోయిబా నేత హఫీజ్ అబ్దుల్ మాలిక్ హతమయ్యాడు. మాలిక్‌తో పాటు మరో ఉగ్ర నేత ముదాసిర్ మృతి చెందినట్టు సమాచారం. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాక్ లో వంద మంది ఉగ్రవాదులు మృతి చెందినట్టు సమాచారం. త్రివిధ దళాల అధికారులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంపై త్రివిధ దళాల అధికారులతో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. పాక్ తీవ్రవాదులపై దాడికి సంబంధించిన వివరాలను అధికారులు వెల్లడించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు రక్షణశాఖ సమీక్షిస్తోంది.

# జాతీయం – అంతర్జాతీయం

## ఫలితమివ్వని ప్రసూతి పథకం



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ప్రసూతి ప్రయోజన పథకం ఆశించిన ఫలితాలను అందించడం లేదు. ఈ పథకం ఏటా కేవలం ఇరవై శాతం శిశు జననాలకే ప్రయోజనం చేకూరుస్తోంది. 2013వ సంవత్సరపు జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద దేశంలోని గర్భిణీ స్త్రీలు అందరికీ ఆరు వేల రూపాయలు అందించాల్సి ఉంటుంది. అయితే దానికి స్వస్తి చెప్పిన కేంద్ర ప్రభుత్వం%ౌ%ప్రసూతి ప్రయోజన పథకాన్ని తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం మార్చిలో రాజ్యసభకు అందజేసిన వివరాల ప్రకారం ఈ పథకం కింద 2024–25లో కేవలం 54 లక్షల మంది లబ్ధిదారులకు మాత్రమే నగదు చెల్లించారు. 2022–23లో 73 లక్షల మంది లబ్ధిదారులకు నగదు అందజేశారు. 2023–24లో మాత్రం కేవలం 22.5 లక్షల మంది మాత్రమే ప్రయోజనం పొందారు. దేశంలో ఏటా 270 లక్షల శిశు జననాలు జరుగుతున్నాయని అంచనా. సంవత్సరానికి 270 శిశు జననాలు జరుగుతుంటే అందులో 90 శాతం మంది శిశువుల తల్లులకు ఆరు వేల రూపాయల చొప్పున నగదు అందజేయాలంటే ప్రభుత్వానికి రూ.14,500 కోట్లు ఖర్చవుతుంది. అయితే ప్రసూతి ప్రయోజన పథకమైన ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై)కు గత కొన్ని సంవత్సరాలగా కేటాయింపులు రెండు వేల కోట్ల రూపాయలు దాటడం లేదు. లబ్ధిదారులకు అందజేస్తున్న నగదు మొత్తాన్ని 2013 నుండి పెంచడం లేదు. వాస్తవానికి ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేస్తే అది మరింత తగ్గింది. ప్రసూతి ప్రయోజనాన్ని కనీసం రూ.12,000కు పెంచాలని ఆహార హక్కు కార్యకర్తలు కోరుతున్నారు.ఎన్ఎఫ్ఎస్ఏ కింద గర్భిణీ స్త్రీలు అందరూ ఆరు వేల రూపాయల చొప్పున ప్రయోజనం పొందుతారని 2017 ఏప్రిల్‌లో మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సుప్రీంకోర్టుకు తెలియజేసింది. అయితే కేంద్రం దీనికి బదులు పీఎంఎంవీవైని అమలు చేసి ఆర్థిక ప్రయోజనాన్ని ఐదు లక్షల రూపాయలకు తగ్గించింది. అది కూడా మొదటి బిడ్డకే. రెండో బిడ్డ బాలిక అయితేనే సాయం లభిస్తుంది. పథకం అమలుకు ప్రభుత్వం అనేక షరతులు విధించింది. మొదటి విడత సాయంగా మూడు వేల రూపాయలు పొందాలంటే ప్రెగెన్సీ నమోదు కావాల్సి ఉంటుంది. ఆరు నెలల లోపు గర్భ పరీక్ష చేయించుకోవాలి. రెండో విడత సాయంగా రెండు వేల రూపాయలు పొందాలంటే శిశు జననాన్ని నమోదు చేయించాలి. శిశువుకు వాక్సినేషన్ కూడా చేయించాల్సి ఉంటుంది. పైగా రేషన్ లేదా బీపీఎల్ కార్డు ఉన్న వారికే పథకం వర్తిస్తుంది. 18 సంవత్సరాల 7 నెలల కంటే తక్కువ వయసున్న మహిళకు ఈ పథకం వర్తించదు. ఆధార్ కార్డు, దానితో అనుసంధానించిన బ్యాంక్ లేదా పోస్టాఫీసు ఖాతా వివరాలు, మొబైల్ నెంబరు, అర్హతకు సంబంధించిన రుజువు వంటి అనేక పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఇలాంటి సవాలక్ష షరతుల కారణంగా అనేక మంది మహిళలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందలేకపోతున్నారు. 2023–24లో కేవలం 2.7 లక్షల మంది మహిళలు (ఒక శాతం) మాత్రమే రెండో విడత ఆర్థిక సాయం పొందారు. తమిళనాడు, ఒడిషా ప్రభుత్వాలు గర్భిణులకు వరుసగా రూ.18,000, రూ.10,000 అందజేస్తున్నాయి.

## అమెరికా ఆంక్షలపై వెనిజులా అధ్యక్షుని ఆగ్రహం



అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ఆంక్షల పట్ల వెనిజులా అధ్యక్షులు నికొలస్ మదురో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ అమలు చేస్తున్న విధానాల వల్ల వెనిజులాలో తమ కంపెనీ కార్యకలాపాలు ప్రభావితమవుతున్నాయని, దీనివల్ల వెనిజులా నుండి తమ కంపెనీ వైదొలగితే అమెరికా ఇంధన భద్రతకు ముప్పు కలుగుతుందని చెవ్‌రాన్ సిఇఓ మైక్ విర్త్ హెచ్చరించారు. ఆ నేపథ్యంలో మదురో స్పందిస్తూ, అమెరికా, వెనిజులాల్లో మితవాద శక్తులు, సంస్థలు విధించే ఆంక్షల కారణంగా వాస్తవ నష్టం చెవ్‌రాన్ కంపెనీకి కలుగుతుందని మదురో పేర్కొన్నారు. వెనిజులాలోని ఫాసిస్ట్ మితవాద రంగాలు, అమెరికాలోని తీవ్రవాద రంగాలు ఈ ఆంక్షలను విధించాయని మదురో గుర్తు చేసుకున్నారు. వీటివల్ల రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం వుంటుందని, పైగా చెవ్‌రాన్ కంపెనీకి కూడా నష్టం జరుగుతుందన్నారు. ఈ చర్యలన్నీ అర్థం లేనివని మదురో తీవ్రంగా విమర్శించారు. చమురు దిగ్గజ కంపెనీతో ఒప్పందాన్ని ఉల్లంఘించేందుకు ట్రంప్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ తీవ్రంగా వ్యాఖ్యలు చేశారు. ఈ కంపెనీతో తాము కుదుర్చుకున్న ఒప్పందాలను గౌరవిస్తామని మదురో పునరుద్ఘాటించారు. చమురు ఉత్పత్తిని పెంచుతామని హామీ ఇచ్చారు. ట్రంప్ ప్రభుత్వం అర్ధంతరంగా తీసుకుంటున్న చర్యల వల్ల వెనిజులాలోకంపెనీ కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని మైక్ విర్త్ ఆందోళన వ్యక్తం చేశారు. మరింత సుస్థిరమైన, శాశ్వతమైన ఇంధన విధానం తీసుకురావాలని ఆయన అమెరికా ప్రభుత్వాన్ని కోరారు.

## అందుకే ఎల్‌ఇటి క్యాంపుపై తొలి దాడి చేశాం



న్యూఢిల్లీ : ఉగ్రవాదులకు పాకిస్తాన్ అండగా నిలుస్తుందని విదేశాంగ సెక్రటరీ విక్రమ్ మిస్త్రీ తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్ లో భారత పర్యటకులపై ఉగ్రదాడి జరిగిందని, ఈ దాడిలో 26 మంది కన్నుమూశారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై భారత విదేశాంగ శాఖ, రక్షణ శాఖ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ఉగ్రదాడి వెనుక లాష్కరే తోయిబా కుట్ర ఉందని మండిపడ్డారు. లాష్కరే తోయిబా అనుబంధ సంస్థ టిఆర్ఎఫ్ ఈ దాడి చేసిందని విక్రమ్ స్పష్టం చేశారు. దాడి చేశామని సోషల్ మీడియాలో టిఆర్ఎఫ్ ప్రకటించిందన్నారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ అండగా నిలువడంతో ఆ దేశంపై దౌత్య, వాణిజ్య పరమైన ఆంక్షలు విధించామన్నారు. చాలా కాలం నుంచి పాకిస్తాన్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మూ కశ్మీర్ లో అభివృద్ధిని అడ్డుకునేందుకే ఉగ్రదాడి జరిగిందని, కశ్మీర్ ఆర్థికాభివృద్ధిని అడ్డుకునేందుకు తీవ్రవాదులు దాడి చేశారని మిస్త్రీ పేర్కొన్నారు.నియంత్రణ రేఖ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముజఫరాబాద్ లోని ఎల్ఇటి క్యాంపుపై తొలి దాడి చేశామని రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎల్ఒసిలోని బింబల్ క్యాంపులో దాడి చేశామని, ఇక్కడే లాష్కరే తోయిబా ఉగ్రవాదులకు ట్రైనింగ్ దువ్యబట్టారు. పాకిస్తాన్ లోని సర్జల్ క్యాంపుపై దాడి చేశామని, సర్జల్ క్యాంప్ ఎల్ఒసికి 8 కిలోమీటర్ల దూరంలో ఉందని, ముర్కిదే క్యాంపుపై దాడి చేశామని, ఇక్కడ నుంచి ముంబై పేలుళ్లకు ప్లాన్ చేశారని, కసబ్ ఇక్కడే ట్రైనింగ్ తీసుకున్నారని రక్షణ శాఖ అధికారులు వివరించారు. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్ చేశారు. సరిహద్దులో భద్రతపై ఒబర్ అబ్దుల్లాతో అమిత్ షా చర్చించారు. ప్రజల కోసం అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పహల్గమ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత వాయు సైన్యం బాంబులతో దాడి చేయడంతో వంద మంది తీవ్రవాదులు హతమైనట్టు సమాచారం.

## 100 డ్రోన్లతో మాస్కోపై ఉక్రెయిన్ దాడి

ఉక్రెయిన్‌పై రష్యా భారీ స్థాయిలో విరుచుకుపడడంతో కీవ్ పెద్ద ఎత్తున ప్రతీకార దాడులు చేస్తోంది. తాజాగా ఉక్రెయిన్ 100కు పైగా డ్రోన్లతో మాస్కో లోని డజనుకు పైగా ప్రాంతాలపై విరుచుకుపడింది. అయితే పలు డ్రోన్లను తాము సమర్థంగా కూల్చేసినట్టు రష్యా పేర్కొంది. డ్రోన్ దాడుల కారణంగా మాస్కోకు సమీపం లోని 4 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మాస్కో లోని ప్రధాన ప్రాంతాల్లో ఉక్రెయిన్ దాడుల వల్ల మరో తొమ్మిది ప్రాంతీయ విమానాశ్రయాలు కూడా స్వల్పంగా ధ్వంసమయ్యాయని, దీంతోవాటిని మూసేయాల్సి వచ్చిందని రష్యా పౌర విమానయాన సంస్థ రోసావియాట్సియా వెల్లడించింది. మరోవైపు రష్యా సరిహద్దు వద్ద ఉన్న ఉక్రెయిన్ లోని ఖార్కివ్ నగరంపై రష్యా దళాలు 20 కి పైగా డ్రోన్లను ప్రయోగించాయి. ఈ దాడిలో నలుగురు గాయపడగా, దాదాపు 100 మార్కెట్ స్టాళ్లు ధ్వంసమయ్యాయి. మరో ప్రాంతంలో మాస్కో బాంబులు ప్రయోగించిన ఘటనలో ఏడుగురు పౌరులు గాయపడినట్టు స్థానిక అధికారులు పేర్కొన్నారు.

## ఉక్రెయిన్ డ్రోన్ దాడులు..



మాస్కో : ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ల దాడిని రష్యా సమర్థవంతంగా తిప్పికొట్టిందని మాస్కో నగర మేయర్ సెర్గి సొబియానిన్ మంగళవారం ప్రకటించారు. దాదాపుగా వందకు పైగా డ్రోన్లను ఉక్రెయిన్ ప్రయోగించినట్లు భావిస్తున్నారు. వాటిలో ఒకటి మాస్కో దక్షిణ ప్రాంతంలో నివాస భవంతిని తాకినట్లు ఆ దాడులకు సంబంధించిన ఫోటోల ద్వారా తెలుస్తోంది. మంగళవారం తెల్లవారు జామున 1.16 గంటలకు ఐదు డ్రోన్లను అడ్డగించినట్లు సొబియానిన్ తెలిపారు. 2గంటల్లోగా మాస్కో వైపు డ్రోన్లను మరో నాలుగింటిని కూల్చివేసినట్లు తెలిపారు. ఈ దాడుల వల్ల ఎలాంటి నష్టం జరగలేదని మేయర్ చెప్పారు. దాడులు జరిగిన ప్రాంతాల్లో అత్యవసర సేవలందిస్తున్నామని, అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2.17 గంటలకు మరో పది డ్రోన్లు వివిధ దిశల నుండి మాస్కో వైపు దూసుకువచ్చాయని, వాటన్నింటినీ కూడా రష్యా వైమానిక రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా నాశనం చేసిందని చెప్పారు. దీంతో మొత్తంగా 19 డ్రోన్లను అడ్డుకున్నట్లైందన్నారు. ఈ దాడుల సందర్భంగా ఒక డ్రోన్ నివాస భవంతిలోని పై అంతస్తును ఢ కొట్టినట్లు ఫోటోల ద్వారా తెలుస్తోంది. దాడుల కారణంగా మాస్కోలోని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. మే 9వ తేదీన విక్టరీ డే సందర్భంగా నిర్వహించే పరేడ్‌ను లక్ష్యంగా చేసుకోవాలని భావిస్తున్నట్లు ఉక్రెయిన్ నేతలు హెచ్చరికలు చేశారు. ఇదిలావుండగా, పరేడ్ సందర్భంగా 72 గంటల పాటు కాల్పుల విరమణ అమలు చేయాలని రష్యా నేత పుతిన్ చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ నో చెప్పింది. ఈ నేపథ్యంలో తమ కాల్పుల విరమణ ప్రతిపాదనకు ఇంకా కాలం చెల్లిపోలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మంగళవారం వ్యాఖ్యానించారు. గత వారం పుతిన్ ఏకపక్ష కాల్పుల విరమణను ప్రకటిస్తూ, 7వ తేది అర్ధరాత్రి నుండి 10వ తేది అర్ధరాత్రి వరకు అన్ని దాడుల కార్యకలాపాలు నిలిపివేస్తామని ప్రకటించారు.

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సహకరిస్తాం



వాషింగ్టన్ : ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతుగా అన్నివిధాలా సహకారమందిస్తామని యుఎస్ హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కాలమానం ప్రకారం కాపిటల్ హిల్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో మైక్ జాన్సన్ మాట్లాడారు. భారత్‌లో జరుగుతున్న పరిణామాల పట్ల సానుభూతి ఉందని అన్నారు. తాము మిత్రదేశాలకు మద్దతుగా ఉండాలని కోరుకుంటున్నామని, భారతదేశం అనేక విధాలుగా తమకు చాలా ముఖ్యమైన భాగస్వామి అని భావిస్తున్నామని అన్నారు. భారత్ మరియు అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు బాగా పనిచేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సుంకాల గురించి తనను ఎవరూ ప్రశ్నించలేదని అన్నారు. భారతదేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతుగా అన్ని విధాలా సహకారం అందిస్తామని పునరుద్ఘాటించారు. జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

## రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం

న్యూఢిల్లీ : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడానికి వీలు కల్పిస్తూ కేంద్ర రహదారుల రవాణాశాఖ సోమవారం రాత్రి నోటిఫికేషన్ జారీ చేసింది. సోమవారం నుంచే ఇది అమలు లోకి వచ్చినట్టు అందులో ప్రకటించింది. రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో ఉచిత వైద్యం అందించాలని సుప్రీం కోర్టు గత జనవరిలో తీర్పువెలువరించిన నేపథ్యంలో కేంద్రం ఇప్పుడు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందుకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం 2025 గా నామకరణం చేసింది. మోటారు వాహనం కారణంగా ఏ రహదారిలో ప్రమాదానికి గురైనా ఈ పథకం కింద ఆస్పత్రుల్లో రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు పొందవచ్చు. రోగులకు ట్రామా, పాలీట్రామా సేవలు అందించగల సామర్థం ఉన్న ఆస్పత్రులనూ ఈ పథకం కిందికి తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌లో సూచించింది. రోడ్డు ప్రమాద బాధితుడిని ఆస్పత్రికి తెచ్చిన వెంటనే వైద్య సేవలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ తమ వద్ద సౌకర్యాలు లేకపోతే వెంటనే మరో ఆస్పత్రికి పంపాల్సి ఉంటుంది. అందుకోసం సదరు ఆస్పత్రివారే రవాణా సౌకర్యాలు కల్పించాలి. బాధితుడు డిశ్చార్జి అయిన తర్వాత వైద్యసేవలు అందించిన ఆస్పత్రి అందుకు సంబంధించిన బిల్లును ప్యాకేజీకి అనుగుణంగా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ స్కీమ్ పర్యవేక్షణకు రోడ్ సెక్రటరీ కింద 11 మంది సభ్యులతో స్టీరింగ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నేషనల్ హెల్త్ అథారిటీ సిఇఒ, ఎంఒఆర్‌టిహెచ్ అడిషనల్ సెక్రటరీ సభ్యులుగా ఉంటారు. 2024 మార్చి 14న కేంద్ర రోడ్డు రవాణా , జాతీయ రహదార్ల మంత్రిత్వశాఖ ఛండీగఢ్‌లో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించింది. ఆ తరువాత ఆరు రాష్ట్రాలకు ఈ పథకాన్ని విస్తరించారు.

## మన జలాలు మనకే నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు




న్యూఢిల్లీ : "సింధునదీ జలాలు ఇదివరకు దేశం దాటి వెళ్లేవి. ఇప్పుడు బయటకు వెళ్లకుండా దేశ ప్రయోజనాలకే వినియోగమవుతాయి" అని ప్రధాని మో డీ మంగళవారం స్పష్టం చేశారు. ఎబిపి న్యూస్ ఈవెంట్‌లో పాల్గొన్న మోడీ పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకోవడాన్ని ప్రస్తావిస్తూ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మీడియాలో ఈ మధ్య జలాలపై జోరుగా చర్చ సా గుతోందని, గతంలో భారతీయ హక్కులు విదేశాల్లో ఉప్పొంగేవని, కానీ ఇక ముందు భారతీయ భూభాగంలో పారే జలాలు ఇక్కడి ప్రజల ప్రయోజనం కో సం, వారి పురోగభివృద్ధి కోసమే మన భూభాగంపైనే ఉప్పొంగి ప్రవహిస్తాయ ని అన్నారు. దశాబ్దాల నాటి సింధుజలాల ఒప్పందం రద్దు అయిన తరువాత బహిరంగంగా దానిపై మోడీ వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి. తమ ప్రభుత్వం గత పదేళ్లలో దేశ ప్రయోజనాల కోసం అనేక కఠినమైన నిర్ణయాలు తీసుకుందని, కా నీ గత ప్రభుత్వాలు ఈ విధంగా దృఢమై న నిర్ణయాలు తీసుకోవడంలో వెనుకంజ వేశాయని వ్యాఖ్యానించారు. ఏదైనా ముఖ్యమైన నిర్ణయం తీసుకునేటప్పుడు ప్ర పంచం ఏం ఆలోచిస్తోందో అని ప్రజలు యోచిస్తుంటారని పేర్కొన్నారు. గత ప్ర భుత్వాలు నిర్ణయం తీసుకునే ముందు తాము ఓట్లు పొందగలుగుతామా లేదా తమ పదవి పదిలమా లేదా అని ఆలోచించేవని అందువల్లనే ముఖ్యమైన సం స్కరణలు ఆలస్యమయ్యేవని విమర్శించారు. ఈ విధంగా ఏదేశం ముందుకు వెళ్లలేదని ప్రధాని పేర్కొన్నారు.

## జర్మనీ ఛాన్సలర్‌గా ఫ్రెడరిక్ మెర్జ్ విజయం



జర్మనీ ఛాన్సలర్‌గా కన్జర్వేటివ్ నేత, క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్ (సిడియు) అభ్యర్థి ఫ్రెడరిక్ మెర్జ్ మంగళవారం ఎన్నికయ్యారు. పార్లమెంట్‌లో రెండో రౌండ్‌లో జరిగిన ఓటింగ్‌లో ఆయన గెలుపొందారు. తొలి రౌండ్‌లో పూర్తి మెజారిటీకి 316 ఓట్లు అవసరం కాగా, ఫ్రెడరిక్ మెర్జ్‌కు ఆరు ఓట్లు తక్కువగా 310 ఓట్లే లభించాయి. 325మంది సభ్యులు గల పార్లమెంట్‌లో ఈసారి ఆయనకు 325ఓట్లు లభించాయి. పార్లమెంట్‌లో స్వంత సంకీర్ణ కూటమికి 328 సీట్లు వున్నందున గెలుపు సులభమేనని భావించిన తరుణంలో అందుకు విరుద్ధంగా ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. మొదటి రౌండ్‌లో రహస్య ఓటింగ్ జరగ్గా ఆయన ఓడిపోయారు. రెండో రౌండ్‌లో 325 ఓట్లు గెలిచి జర్మనీ 10వ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఆపరేషన్ సింధూర్ సక్సెస్..దేశ వ్యాప్తంగా సంబురాలు

శ్రీనగర్: పహల్గమ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ తీవ్రవాదులు స్థావరాలను లక్ష్యంగా చేసుకొని భారత వాయు సైన్యం బాంబులతో దాడి చేసింది. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్ తీవ్రవాదుల అడ్డాలపై దాడులు చేయడంతో వంద మంది ఉగ్రవాదులు చనిపోయినట్టు సమాచారం.

పాక్ ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం దాడి చేయడంతో యావత్ దేశం వ్యాప్తంగా సంబురాలు చేసుకుంటుంది. రాజస్థాన్, జమ్ము కశ్మీర్, పంజాబ్ రాష్ట్రాలలో స్థానికులు పటాసులు పేలువడంతో భారత్ మాతా కీ జై, జైహిందూ అంటూ సంబురాలు చేసుకున్నారు. ఎల్ఒసి వెంట కాల్పుల మోత మోగుతుండడంతో సరిహద్దు గ్రామాల ప్రజల భయంతో వణికిపోతున్నారు. పాక్, భారత్ సైనికులు సరిహద్దుల వెంట కాల్పులకు తెగపడుతుండడంతో ఎల్ఒపిలో ఉన్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాక్, భారత సైనికుల మధ్య భీకర పోరు కొనసాగుతోంది. ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు ఎనిమిది మంది దుర్మరణం చెందారు.

## పౌరుల ఆత్మరక్షణ కోసమే మాక్‌డ్రిల్

న్యూఢిల్లీ : శత్రుయుద్ధ విమానాలు , క్షిపణులు,డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం , ఆత్మరక్షణ కోసం మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. గగనతల దా డుల హెచ్చరిక వ్యవస్థల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు , వాయుసేనతో హాట్‌లైన్, రేడియో కమ్యూనికేషన్‌ను వినియో గం లోకి తెచ్చేందుకు కంట్రోల్‌రూమ్‌లు, షాడో కంట్రోల్‌రూమ్‌ల పనితీరును పరీక్షించేందుకు మాక్‌డ్రిల్ నిర్వహిస్తారు. బ్లా క్‌అవుట్ సమయంలో తీసుకోవాల్సిన చర్యలను నేర్పించడం, వాటి ప్రభావాన్ని అంచనా వేయడం కోసం ఈ డ్రిల్స్ ఉపయోగపడతాయి. ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే ప్లాన్ల ప నితీరును అంచనా వేసుకోవడానికి ఇవి అవకాశం కల్పిస్తాయి.

బుధవారం డ్రిల్స్‌లో కీలక పరిశ్రమలు, ప్రభుత్వ భవనాలు, సైనిక ఔట్‌పోస్టులను విద్యుత్ స్టేషన్లు, కమ్యూనికేషను హబ్స్ కేమోఫ్లాజ్ చేయడాన్ని కూడా సాధన చేయనున్నారు. ఉపగ్రహాలు, ఇతర గగనతల నిఘా నుంచి తప్పించడానికి ఇలా చేయనున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి మాక్‌డ్రిల్స్‌ను కొన్ని దేశాలు నిర్వహించాయి. 2025 మార్చిలో తైవాన్‌లో నిర్వహించారు. ఇక జపాన్‌లో 2023 నవంబర్‌లో జరిగాయి. ఫిన్లాండ్‌లో కూడా రష్యా ఆక్రమణ భయంతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. కాగా బుధవారం నాడు ప్రత్యేకించి సరిహద్దు రాష్ట్రాల్లో శత్రువుల విమానాల దాడి సమయంలో తమను తాము రక్షించుకునే విధానంపై పౌరులు, విద్యార్థులకు ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వనున్నారు. ఎయిర్ రైడ్ సైరన్స్ పనితీరును పరీక్షించడం, సైరన్ ఇచ్చి ప్రజలను ఎలా అప్రమత్తం చేయాలనే అంశంపైనా ప్రధానంగా మాక్‌డ్రిల్ నిర్వహించనున్నారు.ఒడిశాలో పూరీ రథయాత్ర దృష్టా పోలీసులు ప్రత్యేక నిఘా ఏరాపటు చేయడంతో పాటుగా భద్రతను కట్టుదిట్టం చేశారు.

# చక్కని ఆరోగ్యం



## బెల్లం అన్నంతో బోలెడు లాభాలు..

చాలా మంది స్వీట్స్ తినేందుకు ఇష్టపడుతూ ఉంటారు. ఇలా తినడం అస్సలు మంచిది కాదు..కానీ, స్వీట్ అంటే ఇష్టపడేవారు క్రమం తప్పకుండా బెల్లం అన్నం తింటే అద్భుతమైన ప్రయోజనాలు పొందుతారని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజు భోజనం చేశాక ఒక చిన్న బెల్లం ముక్కను నోట్లో వేసుకుంటే జీర్ణ సమస్యలతో పాటు..శరీరంలో అనేక రోగాలను దూరం చేస్తుందని చెబుతున్నారు. బెల్లంలో శరీరానికి అవసరమయ్యే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడానికి బెల్లం అద్భుతమేలు చేస్తుంది. బరువు తగ్గడంలో, మలబద్దకాన్ని తగ్గించడంలో బెల్లం ఎంతగానో ఉపయోగపడుతుంది. బెల్లం తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో ఉండే వ్యర్థాలను బయటకు తోసేస్తుంది. బెల్లాన్ని ఉపయోగించి చేసే తీపి వంటకాలలో బెల్లం అన్నం కూడా ఒకటి. బెల్లం అన్నం తింటే శరీరానికి తగిన మోతాదులో శరీరానికి ఐరన్ లభిస్తుంది. ఇందులో కాల్షియంతో పాటు ఇతర పోషకాలు లభిస్తాయి. ఇవి ఎముకల సమస్యల నుంచి విముక్తి కలిగిస్తాయి. అలాగే ఈ బెల్లం అన్నం తింటే హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. బెల్లం అన్నం తింటే అందులో ఉండే పొటాషియం శరీరానికి లభించి.. రక్తపోటును నియంత్రిస్తుంది. ప్రతి రోజూ ఒక చిన్న ముక్క బెల్లం తిన్న కూడా దాని ఫలితం ఉంటుంది. అలసట తగ్గుతుంది. తక్షణ శక్తి లభిస్తుంది. శరీరంలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కీళ్లనొప్పులు, జాయింట్ పెయినస్‌తో బాధపడుతున్న వారికి బెల్లం, బెల్లం అన్నం తరచూ తీసుకోవటం మంచిది. ఇందులో కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల ఎముకలు బలంగా ఆరోగ్యంగా మారతాయి. బెల్లంలోని గుణాలు జాయింట్ పెయిన్స్‌ని దూరం చేస్తుంది. అలాగే ఇందులో బెల్లం అన్నం తినటం వల్ల శరీరానికి అవసరమైన ఫాస్పరస్ శక్తి ఉత్పత్తికి దోహదం చేస్తుంది. అలాగే బెల్లంలో లభించే మాంగనీస్, జింక్, రాగి అనేక రకాల అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అయితే ఈ బెల్లం అన్నం తినేవారు అతిగా తినకపోవడం చాలా మంచిది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు బెల్లం అన్నం తికపోవడం చాలా మంచిది.

## చర్మంపై ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..?

మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన అవయవం. శరీరం నుండి ఆహారం, నీరు, విషాన్ని ఫిల్టర్ చేయడానికి కాలేయం పనిచేస్తుంది. కాలేయానికి హాని కలిగించే పదార్థాలను తినడం, త్రాగడం వల్ల కాలేయం పనితీరుపై ప్రభావం చూపుతుంది. దీని ప్రభావం మొత్తం శరీరంపై కనిపిస్తుంది. ముఖ్యంగా చర్మంపై ప్రభావం కనిపిస్తుంది.. చర్మంపై సాలెగూడు లాంటి దురద దద్దుర్లు కనిపిస్తాయి. కాలేయాన్ని సురక్షితంగా ఉంచడానికి నిపుణులు ఏం చెబుతున్నారు. కాలేయం మన మొత్తం శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. కాలేయంలో ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే, దాని ప్రభావం మొత్తం శరీరంపై కనిపిస్తుంది. కొన్నిసార్లు ఈ ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. లివర్ ఇన్ఫెక్షన్ చర్మంపై కూడా చాలా చెడు ప్రభావాన్ని చూపుతుంది. కాలేయ సంక్రమణ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సను పొందాలి.. కాలేయ ఇన్ఫెక్షన్ పెరిగితే, అనేక తీవ్రమైన వ్యాధులు మిమ్మల్ని చుట్టుముట్టవచ్చు. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు, చర్మంపై కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను తేలికగా తీసుకోకూడదంటున్నారు వైద్య నిపుణులు.. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉంటే చర్మంపై ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉంటే, అనేక చర్మ సంబంధిత వ్యాధులు



వస్తాయి. చర్మంపై ఎర్రటి దద్దుర్లు రావడంతో పాటు, అవి దురదను కూడా కలిగిస్తాయి. శరీరంలో ఎక్కడైనా దురద ఎక్కువసేపు కొనసాగితే, కాలేయాన్ని ఖచ్చితంగా తనిఖీ చేయాలి. చర్మం దురదను ఎక్కువసేపు నిర్లక్ష్యం చేస్తే, అది తీవ్రమైన కాలేయ వ్యాధికి దారితీస్తుంది. దీనితో పాటు, కామెర్లు కూడా సంభవించవచ్చు. కాలేయ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా అనేక ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయి. వీటిలో హెపటైటిస్ – లివర్ సోరియాసిస్ కూడా ఉన్నాయి. కాలేయం ఒకే సమయంలో బహుళ పాత్రలను పోషిస్తుంది. ఆహారం, నీరు, విష పదార్థాలను ఫిల్టర్ చేసి తొలగించడానికి ప్రత్యేకంగా పనిచేస్తుంది. ఈ విధుల్లో ఏదైనా ఆటంకం ఏర్పడితే, దాని ప్రభావాలు చర్మంపై కనిపించడం ప్రారంభిస్తాయి. కాలేయ పనితీరు తగ్గినప్పుడు, చర్మంపై దురదతో కూడిన దద్దుర్లు కనిపిస్తాయి. దీనితో పాటు, చర్మంపై పాచెస్ లాగా కనిపించే దద్దుర్లు కూడా ఉంటాయి. ఇది శరీరంలో ఎక్కడైనా జరగవచ్చు. ఇవి నిరంతరం దురదకు కారణమవుతాయి. ఈ మొటిమలను గీకడం ద్వారా, అవి పెరిగి పెద్ద ప్రదేశంలో వ్యాపిస్తాయి. ఈ వ్యాధి కాలేయం పనితీరు తగ్గడం వల్ల వస్తుంది. కాలేయానికి చికిత్స చేయకపోతే ఈ వ్యాధి పూర్తిగా తగ్గదు. చర్మంపై అలెర్జీ లేదా దురద దద్దుర్లు ఉంటే, వాటికి చికిత్స చేయించుకోవడంతో పాటు, మీ కాలేయాన్ని కూడా తనిఖీ చేయించుకోండి. దీనితో పాటు, మీ దినచర్య, ఆహారాన్ని మార్చుకోండి. మీ ఆహారంలో వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని నివారించండి. మద్యం, పొగాకు సేవించడం మానేయండి. దీనితో పాటు, కాకరకాయ, లీక్స్, జిన్సెంగ్, పుదీనా, మొక్కజొన్న, కూరగాయలు లాంటివి ఆహారంలో చేర్చుకోండి. దీనితో పాటు, శరరీరాన్ని డీహైడ్రేషన్ బారిన పడనివ్వకండి.. తగినంత నీరు త్రాగుతూ ఉండండి. దీనితో పాటు, మీ దినచర్యను క్రమబద్ధీకరించుకోండి.. వ్యాయామం చేయండి.

## క్యాన్సర్‌కి ఈ పండు దివ్యౌషధం..!

స్టార్ ఫ్రూట్ గురించి ఎప్పుడైనా విన్నారా? దీనిని స్టార్ ఫ్రూట్, కారాంబోలా, కరంబల, కరిమడల్, కమరద్రాక్షి, నక్షత్ర హులి వంటి రకరకాల పేర్లతో కూడా పిలుస్తారు. ఈ పండు శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా ( అవెర్రోవా కారాంబోలా). ఇది ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. ఈ పండు ఎక్కువగా ఉష్ణమండలంలో పండుతుంది. మీరు స్టార్ ఫ్రూట్ గురించి ఎప్పుడైనా విన్నారా? దీనిని స్టార్ ఫ్రూట్, కారాంబోలా, కరంబల, కరిమడల్, కమరద్రాక్షి, నక్షత్ర హులి వంటి రకరకాల పేర్లతో కూడా పిలుస్తారు. ఈ పండు శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా ( అవెర్రోవా కారాంబోలా). ఇది ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. ఈ పండు ఎక్కువగా ఉష్ణమండలంలో పండుతుంది. మైదానాలు, కొండ ప్రాంతాలలో కనిపిస్తుంది. ఇది తినడానికి పుల్లగా ఉన్నప్పటికీ, దీనితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. స్టార్‌ఫ్రూట్.. యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్న పండు. ఇందులో ఫ్లేవనాయిడ్లు, ప్రోయాంతోసైనిడిన్స్, బీటా-కెరోటిన్, గాలిక్ ఆమ్లం ఉంటాయి. ఈ విధంగా యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల సహజంగానే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వాపును తగ్గించడంలో సహాయపడుతుంది.

ఈ రెండు ప్రయోజనాలు గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. స్టార్ ఫ్రూట్ పోషకాలతో సమృద్ధిగా ఉండే పండు. దీని ఫైబర్ కంటెంట్ జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ ప్రేగులలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాకు ఇంధనంగా పనిచేస్తుంది. ఇది ఆరోగ్యకరమైన



పేగు నిర్వహణకు సహాయపడుతుంది. అందువల్ల ఫైబర్ అధికంగా ఉండే ఈ పండు తీసుకోవడం వల్ల పెద్దప్రేగు క్యాన్సర్, ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ (%×దీణ%) వంటి జీర్ణ రుగ్మతల నుంచి రక్షణ పొందవచ్చు. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. కణాల నష్టం నుంచి రక్షిస్తుంది. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల రొమ్ము, అన్నవాహిక, గ్యాస్ట్రిక్, ఊపిరితిత్తులు, ప్యాంక్రియాటిక్, ప్రోస్టేట్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని, క్యాన్సర్ కారకాల నుంచి కణజాలాలను రక్షిస్తుందని పరిశోధనలో తేలింది. సాధారణంగా వయోజన మహిళలు,పురుషులు రోజుకు వరుసగా 75 నుంచి 90 మి.గ్రా విటమిన్ సి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రాము. ఇది క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

## తల్లి పాలల్లో అద్భుత ఔషధ గుణాలు..

ఇటీవలి కాలంలో ప్రతి ఒక్కరూ టీవీ, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు చూడటం వల్ల కంటి ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోంది. అందువల్ల కంటి నొప్పి, వాపు మొదలైన సమస్యలు పెరుగుతున్నాయి. శరీరంలో టాక్సిన్స్ లేదా చెడు రక్తం అధిక స్థాయిలో ఉన్నప్పుడు కొంతమందికి కళ్ళు చీముతో నిండిపోతాయి. శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. కానీ దాని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంత సులభం కాదు. ముఖ్యంగా ఇటీవలి కాలంలో ప్రతి ఒక్కరూ టీవీ, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు చూడటం వల్ల కంటి ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోంది. అందువల్ల కంటి నొప్పి, వాపు మొదలైన సమస్యలు పెరుగుతున్నాయి. శరీరంలో టాక్సిన్స్ లేదా చెడు రక్తం అధిక స్థాయిలో ఉన్నప్పుడు కొంతమందికి కళ్ళు చీముతో నిండిపోతాయి. దీనివల్ల విపరీతమైన నొప్పి, వాపు వస్తుంది. దీనినే కురు అంటారు. ఈ రకమైన కంటి సంబంధిత సమస్యలను నివారించడానికి రకరకాల ముందులు వాడుతుంటారు. వీటన్నింటికి బదులుగా కంటి నమస్యలను నివారించడానికి తల్లి పాలను ఉపయోగించవచ్చు. ఇది మీలో చాలా మందికి ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు. కానీ అది నిజం. ఎక్కువ ఆసుపత్రులు, రవాణా సౌకర్యాలు లేని కాలంలో తలెత్తే ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి మన పూర్వికులు ఎక్కువగా ఇంటి నివారణలను ఆశ్రయించేవారు. అవి ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా



ఆరోగ్య సమస్యకు పరిష్కారాన్ని అందించేవి. కానీ ఇప్పుడు వివిధ రకాల మందులు సులభంగా అందుబాటులో వచ్చాయి. దీంతో ఎవరూ ఈ ఇంటి నివారణలను ఉపయోగించడం లేదు. ముఖ్యంగా తల్లి పాలలో కూడా అనేక ఔషధ గుణాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటివి. కానీ ఇది పిల్లలకు మాత్రమే కాకుండా కొన్ని ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి కూడా ఉపయోగపడతాయి. దీని ఔషధ గుణాలు కంటి సమస్యలను తక్షణమే నయం చేసే శక్తిని కలిగి ఉంటాయి. కంటి నొప్పి, దురద, మంట, కన్ను ఎర్రబడటం, కంటి ఇన్ఫెక్షన్లు వంటి వివిధ కంటి సంబంధిత సమస్యలను నివారించడానికి తల్లి పాలను ఉపయోగించవచ్చు. వీటిని కంటిలోకి పోయడం వల్ల ఈ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కంటిలో ఐదు లేదా ఆరు చుక్కలు వేయడం వల్ల కంటి సమస్యలు తొలగిపోతాయి. అయితే ఈ ఇంటి నివారణను ప్రయత్నించే ముందు వైద్యుడిని సంప్రదించడం మాత్రం మర్చిపోకూడదు.

ఇలా చేసిన తర్వాత కూడా కంటి నొప్పి లేదా మంట తగ్గకపోతే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఆ సమయంలో భరించలేని కడుపు నొప్పి వేధిస్తుందా?

చాలా మంది అమ్మాయిలకు పీరియడ్స్ సమయంలో భరించలేనంత కడుపు నొప్పి వేధిస్తుంది. అంతేకాకుండా పీరియడ్స్ సమయంలో శరీరాలలో అనేక సమస్యలు కూడా తలెత్తుతాయి. అలాంటి సమయాల్లో వచ్చే సమస్యల్లో ఒకటి గ్యాస్ సమస్యలు. చాలా మంది అమ్మాయిలకు పీరియడ్స్ సమయంలో భరించలేనంత కడుపు నొప్పి వేధిస్తుంది. అంతేకాకుండా పీరియడ్స్ సమయంలో శరీరాలలో అనేక సమస్యలు కూడా తలెత్తుతాయి. అలాంటి సమయాల్లో వచ్చే సమస్యల్లో ఒకటి గ్యాస్ సమస్యలు. చాలా మందికి ఋతుస్రావం ప్రారంభమయ్యే రెండు రోజుల ముందు లేదా ఋతుస్రావం సమయంలో శరీరం అసౌకర్యంగా అనిపించడం, కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. అయితే



కొన్ని ఆహారాలు తినడం వల్ల ఈ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు. పీరియడ్స్ సమయంలో బాదం తినవచ్చు. ఇందులో మెగ్నీషియం ఉంటుంది. ఇది అపానవాయువు, గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. అలాగే దిగువ ఉదర కండరాలలో ఉద్రిక్తతను తగ్గిస్తుంది. అవకాడో, చిలగడదుంప, పాలకూర, అరటిపండ్లు వంటి కూరగాయలు, పండ్లు పీరియడ్స్ సమయంలో గ్యాస్ సమస్యలను తగ్గిస్తాయి. శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా కలిగిన పండ్లు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఫలితంగా శరీరంలో సోడియం పేరుకుపోదు. కడుపు ఉబ్బరం కూడా ఉండదు. పీరియడ్స్ సమయంలో అల్లం టీ తాగడం వల్ల వివిధ జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. గ్యాస్ సమస్య తలెత్తదు. కానీ అల్లం టీ మాత్రమే కాదు, పుదీనా ఆకుల టీ కూడా తాగవచ్చు. ఇది పీరియడ్స్ సమయంలో గ్యాస్ సమస్యలను నివారించడానికి కూడా సహాయపడుతుంది. పీరియడ్స్ సమయంలో లేదా ముందు డార్క్ చాక్లెట్ నుంచి ఆపిల్,వివిధ బెర్రీల వరకు ఏదైనా తినవచ్చు. ఇవి గ్యాస్ సమస్యలను నివారించడానికి సహాయపడతాయి. పీరియడ్స్ సమయంలో ఓట్స్ వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు కూడా తినవచ్చు. అప్పుడు మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు ఉండవు.

## కీర దోస తిన్నాక వీటిని తిన్నారంటే..



ఏడాది పొడవునా మార్కెట్లో లభించే అద్భుత ఆహారం కీర. వేసవిలో కీరదోస తినడం శరీరానికి చాలా మంచిది. ఇందులో దాదాపు 95% నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. కీరదోస ఏడాది పొడవునా మార్కెట్లో లభించే అద్భుత ఆహారం. వేసవిలో కీరదోస తినడం శరీరానికి చాలా మంచిది. ఇందులో దాదాపు 95% నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. కీరదోస వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని తప్పుడు మార్గంలో తినడం శరీరానికి లభం కన్నా హానికరం అధికమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కీరదోసలో పొటాషియం, మాంగనీస్, కాల్షియం, భాస్వరం, విటమిన్లు ఎ, బి, సి, కె వంటి పోషకాలు ఉంటాయి. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా దీనిని తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని మెరుగుపరుస్తుంది. కీరదోస వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని తిన్న తర్వాత పాలు తాగడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు వస్తాయి. అలాగే కీరదోస తిన్న తర్వాత నారింజ, నిమ్మకాయలు, ద్రాక్ష వంటి పండ్లు తినడం మంచిది కాదు. దీనివల్ల కడుపులో గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. అరటిపండ్లు, కీరదోస రెండూ తినడం వల్ల చలిగా అనిపించవచ్చు. లేదా కీరదోస తిన్న వెంటనే అరటిపండ్లు తినడం మంచిది కాదు.

దీనివల్ల జలుబు వచ్చే అవకాశం పెరుగుతుంది. కడుపులో శ్లేష్మం ఏర్పడుతుంది. కీరదోస తిన్న వెంటనే నీరు తాగటం కూడా మంచిదికాదు. ఎందుకంటే కీరదోసలో దాదాపు 95 శాతం నీరు ఉంటుంది. అందువల్ల కీరదోస తిన్న తర్వాత నీరు తాగడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి.

## స్నానం నీటిలో చిటికెడు ఇది కలిపారంటే.. ఊహించలేనన్ని అద్భుతాలు..!

స్నానం చేయడం మన దినచర్యలో ఒక ముఖ్యమైన భాగం. కొంతమంది స్నానం చేయడానికి నీటిలో కొద్దిగా రోజ్ వాటర్ లేదా పసుపు లేదా పచ్చి పాలు కలుపుతుంటారు. దీనివల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయ. అదేవిధంగా చాలా మంది నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని స్నానం చేస్తుంటారు. మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో సమృద్ధిగా ఉండే ఉప్పు శరీరానికి కూడా మేలు చేస్తుంది. నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల పరిసరాల నుంచి ప్రతికూల శక్తి తొలగిపోవడమే కాకుండా, శరీరానికి అనేక ప్రయోజనాలు కూడా అందుతాయి. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.

. స్నానపు నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల చర్మం మురికి శుభ్రమవుతుంది. ఇది మృతకణాలను పూర్తిగా తొలగిస్తుంది. వేసవిలో చెమట వల్ల కలిగే రింగ్‌వార్మ్, దురద మొదలైన చర్మ వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. అంతే కాకుండా ఉప్పులో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. పరిగెత్తేటప్పుడు, నడిచేటప్పుడు శరీరంలో ఎక్కడైనా నొప్పి అనిపిస్తే, గోరువెచ్చని నీటిలో ఒక టేబుల్ స్పూన్ ఉప్పు కలిపి స్నానం చేయాలి. ఇది కీళ్ల నొప్పి, మోకాలి నొప్పి,వెన్నునొప్పి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల వాపు కూడా తగ్గుతుంది. ప్రతిరోజూ స్నానం నీటిలో ఉప్పు కలిపి స్నానం చేయడం వల్ల అలసట, ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది అలసటను దూరం చేసి శరీరానికి ఉత్సాహాన్ని ఇస్తుంది. ఉప్పు కలిపిన నీటితో స్నానం చేయడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపుతుంది. అదనంగా ఇది శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.

ఉప్పులో శుభ్రపరిచే లక్షణాలు ఉన్నందున, స్నానపు నీటిలో చిటికెడు ఉప్పు వేసి స్నానం చేయడం వల్ల శరీరం నుంచి ప్రతికూల శక్తి, మలినాలను తొలగించడంలో సహాయపడుతుంది. ముందుగా ఒక బకెట్ తీసుకొని దానిని నీటితో నింపాలి. ఈ నీటిలో ఒక టేబుల్ స్పూన్ ఉప్పు వేసి 15 నిమిషాలు అలాగే ఉంచాలి. నీటిలో ఉప్పు కలిసిన తర్వాత స్నానం చేయాలి. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మానికి మేలు జరగడమే కాకుండా ప్రతికూల శక్తిని తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

# సినిమా




## నాలుగేళ్ల తర్వాత ఓటీటీలోకి వస్తున్న థ్రిల్లర్ సినిమా

పుష్ప సినిమాతో తెలుగు వారికి బాగా దగ్గరైన నటుడు ఫహాద్ ఫాజిల్.. ఆయన విలన్‌గా నటించిన 'ఇరుల్' మలయాళ సినిమా ఇప్పుడు తెలుగులో విడుదల కానుంది. అపరాధి టైటిల్‌తో డైరెక్ట్‌గా ఓటీటీలోకి రానుంది. 2021లో విడుదలైన ఈ మిస్టరీ థ్రిల్లర్ చిత్రానికి నసీఫ్ యూసుఫ్ ఇజుద్దీన్ దర్శకత్వం వహించారు. ఫహాద్ ఫాసిల్‌తో పాటు సౌబిన్ షాహిర్, దర్శన రాజేంద్రన్ వంటి వారు ఇందులో నటించారు. ఈ చిత్రాన్ని ఆంటో జోసెఫ్ ఫిల్మ్ కంపెనీ, ప్లాన్ జె స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. ఇప్పటికే మలయాళ వర్షన్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అపరాధి పేరుతో డైరెక్ట్‌గా ఆహా తెలుగు ఓటీటీలో ఈ చిత్రం మే 8న విడుదల కానుంది. ఈ విషయాన్ని ఆ సంస్థ అధికారికంగా ప్రకటిస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేసింది. అపరాధి సినిమా మొత్తం ఒకే ఇంట్లో కేవలం మూడు పాత్రలతోనే చాలా సస్పెన్స్‌గా జరుగుతుంది. ప్రయోగాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్ నెగెటివ్ షేడ్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో కనిపించాడు. 2021లో కొవిడ్ కారణంగా ఈ చిత్రం డైరెక్ట్‌గా నెట్‌ఫ్లిక్స్‌లో మలయాళ వర్షన్ విడుదలైంది. అప్పట్లో చాలామంది సబ్‌టైటిల్స్‌తో ఈ మూవీని చూశారు. ఈ సినిమా రన్‌టైమ్ కేవలం 91 నిమిషాలే కావడం విశేషం. ఒక ప్రేమజంట జీవితంలోకి ఓ సీరియల్ కిల్లర్ ఎంటర్ అయితే ఎలా ఉంటుందో ఈ చిత్రం చెబుతుంది. కేవలం 30 రోజుల్లోనే ఈ మూవీ షూటింగ్‌ను పూర్తిచేసి ఓటీటీలో విడుదల చేశారు. ప్రేక్షకులను ప్రతి క్షణం సస్పెన్స్‌కు గురిచేసే ఈ చిత్రం సుమారు నాలుగేళ్ల తర్వాత తెలుగులో



## వారసుడిని సిద్ధం చేసిన మహేశ్

మహేశ్ బాబు తన ఇంట్లో నుంచి కొత్త హీరోని లాంచ్ చేసేందుకు సిద్ధమయ్యాడట. ఏంటి మహేశ్ కొడుకు గౌతమ్ ని అప్పుడే హీరోగా పరిచయం చేస్తున్నారా? ఇదంతా ఎప్పుడు జరిగింది? అని అనుకుంటున్నారా? ఇంతకీ సంగతి ఏంటంటే? సూపర్ స్టార్ కృష్ణ వారసుడిగా మహేశ్ బాబు హీరో అయ్యాడు. ఒక్కో సినిమా చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అంతకు ముందు కృష్ణ పెద్ద కొడుకు, మహేశ్ కి అన్నయ్య అయిన రమేశ్ బాబు కూడా హీరోగా పలు చిత్రాలు చేశారు గానీ పెద్దగా నిలదొక్కుకోలేకపోయారు. తర్వాత వ్యాపారాలు చూసుకున్నారు. కొన్నేళ్ల క్రితం అనారోగ్య సమస్యలతో ఆయన చనిపోయారు. రమేశ్ బాబుకి జయకృష్ణ అని ఓ కొడుకు ఉన్నాడు. ఇప్పుడు ఆ అబ్బాయినే హీరోగా లాంచ్ చేసే ప్లాన్ లో మహేశ్ ఉన్నాడని తెలుస్తోంది. ఇందుకోసం 'ఆర్‌ఎక్స్ 100', 'మంగళవారం' సినిమాల ఫేమ్ దర్శకుడు అజయ్ భూపతిని తీసుకున్నారని సమాచారం. మహేశ్ బాబుని లాంచ్ చేసిన నిర్మాత అశ్వనీదత్.. జయకృష్ణని కూడా హీరోగా పరిచయం చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్. ప్రస్తుతం అంతా ఫిక్స్ అయినప్పటికీ, త్వరలో ఈ విషయమై క్లారిటీ ఇస్తారు. ఇకపోతే మహేశ్.. రాజమౌళి సినిమా బిజీలో



## చిరు - అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్ళేది అప్పుడేనా?

అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను షురూ చేసిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజ పేరైన శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి తాజాగా ఒక అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమా షూటింగ్‌ను మే 22 నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు. అలాగే అనిల్ రావిపూడి ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్‌ను వైజాగ్‌లో రాస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి సరసన నయనతార, క్యాథరీన్ త్రెసా నటించనున్నారని సమాచారం. అలాగే, సీనియర్ నటుడు వెంకటేష్ ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

## మెట్ గాలా అనగానే మొదటిసారి భయపడ్డాను



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ మొట్టమొదటిసారిగా మెట్ గాలా 2025 వేడుకలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ వేడుకలకు హాజరైన తొలి భారతీయ నటుడిగా రికార్డు సృష్టించారు. న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్స్‌లో జరిగిన ఈ వేడుకలో తొలిసారి కనిపించి ప్రపంచం దృష్టిని ఆకర్షించారు కింగ్ ఖాన్ షారుక్. ఈ సందర్భంగా వేడుకలో తన అనుభవాలను పంచుకున్నారు. తాను ఈ వేడుకకు హాజరయ్యేముందు చాలా భయపడ్డానని షారుఖ్ తెలిపాడు. ప్రముఖ డిజైనర్ సబ్యసాచి తనను ఒప్పించడంతోనే తాను మెట్ గాలాకు వచ్చానని ఆయన చెప్పారు. షారుఖ్ మాట్లాడుతూ.. ఏదైన వేడుకకి వెళ్లాలంటే నాకు చాలా సిగ్గు. అందుకే ఎక్కువ రెడ్ కార్పెట్ ఈవెంట్‌లకు హాజరు కాలేదు. ఇది నాకు మొదటిసారి. నిజానికి నేను చాలా నర్వస్‌గా ఉన్నాను, ఇప్పుడే ఇక్కడి నుంచి పారిపోవాలని ఉందని అని అన్నారు. అయితే, తన పిల్లలైన ఆర్యన్, సుహానా, అబ్రామ్ ఈ వేడుక గురించి చాలా ఉత్సాహంగా ఉన్నారని షారుఖ్ తెలిపారు. "నా పిల్లలు మెట్ గురించి చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నారు. బహుశా వాళ్ల కోసమే నేను ఇక్కడకు వచ్చాను. సబ్యసాచి నన్ను రమ్మని అడిగినప్పుడు వాళ్లు 'వావ్!' అన్నారు. నన్ను పిలిచారని వాళ్లు ఆశ్చర్యపోయారో, లేక నేను బాగా కనిపిస్తానని అనుకున్నారో నాకు ఇంకా అర్థం కాలేదు" అని షారుఖ్ నవ్వుతూ చెప్పారు. సబ్యసాచి మాట్లాడుతూ.. షారుఖ్ ఖాన్ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ వ్యక్తుల్లో ఒకరని, ఆయనకు లెజెండరీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని అన్నారు. షారుఖ్‌ను బ్లాక్ డాండీగా చూపించడం తమ ఉద్దేశమని, ఆయనను ఆయనలాగే చూపించాలని తాము కోరుకున్నామని సబ్యసాచి తెలిపారు. షారుఖ్ ఖాన్ మెట్ గాలాలో ధరించిన దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయన ఒక పొడవైన బ్లాక్ కోటు, టస్మానియన్ సూపర్‌ఫైన్ ఉన్నితో తయారు చేయబడిన చొక్కా మరియు ప్యాంటు ధరించారు. దీనికి తోడుగా ఆయన మెడలో 'కె' అనే అక్షరం ఉన్న లాకెట్టు మరియు చేతిలో పులి తల ఆకారంలో ఉన్న కర్రను పట్టుకున్నారు. షారుఖ్ మొదటిసారి మెట్ గాలాకు హాజరు కావడంతో ఆయన అభిమానులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయన లుక్ మరియు ఆయన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## రూ.160 కోట్ల క్లబ్‌లో మోహన్ లాల్ 'తుడరుమ్'.. ఒకేసారి రెండు బ్లాక్ బస్టర్‌లు



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన తాజా చిత్రం 'తుడరుమ్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. విడుదలైన మొదటిరోజు నుంచే హౌజ్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం తాజాగా 11 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 160 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. కేవలం ఇండియాలోనే రూ. 75 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. ముఖ్యంగా మలయాళ భాషలో విడుదలైన వెర్షన్‌కు ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది. మార్చి 27న ఎంపురాన్ అంటూ వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న మోహన్ లాల్ ఈ సినిమా తర్వాత నెల రోజులు కూడా గ్యాప్ తీసుకోకుండానే తుడరుమ్‌ని విడుదల చేశాడు. ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే పాజిటివ్ రావడంతో జనాలు థియేటర్లకి క్యూ కడుతున్నారు. దీంతో ఎల్2 ఎంపురాన్ తర్వాత తుడరుమ్ చిత్రం మోహన్‌లాల్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిందని ప్రేక్షకులు చెబుతున్నారు. 'తుడరుమ్' చిత్రానికి థరుణ్ మూర్తి దర్శకత్వం వహించగా.. ఈ సినిమాలో మోహన్‌లాల్ సరసన శోభన నటించింది. ప్రకాష్ వర్మ, బిను పప్పు వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు.



# యుద్ధానికి సిద్ధమా?



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైతే గెలుపు ఓటములు అనేవి తర్వాత సంగతి.. ముందుగా యుద్ధం చేయాలంటే భారీగా నిధులు కలిగి ఉండాలి. అది కూడా బిలియన్లు, ట్రిలియన్లలో నగదు ఉండాలి. మరి భారత్, పాకిస్థాన్ దేశాలకు అంత భారీగా నిధులు ఉన్నాయా? అదీకాక యుద్ధాల వల్ల భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సైతం సంభవిస్తుంది. అలాగే భారీగా ఆయుధ సంపత్తి సైతం కలిగి ఉండి తీరాలన్నది సుస్పష్టం. అంతేకాదు.. ఈ యుద్ధం తర్వాత ఏ దేశమైనా మళ్లీ తిరిగి కోలుకోవాలంటే చాలా ఏళ్లు పడుతుంది. అది కూడా అంత ఆషామాషీ వ్యవహారం కాదన్న సంగతి అందరికీ తెలిసిందే.

**యుద్ధం ప్రారంభమే కాకూడదు..**

ఇక యుద్ధం అనేది ప్రారంభమే కాకూడదు. ఓ వేళ ప్రారంభమైతే.. దానిని ఆపే శక్తి ఆ యుద్ధాన్ని ప్రారంభించిన ఆ దేశాల చేతుల్లో ఉండదన్న విషయం కూడా విధితమే. అందుకు గత చరిత్రలోనే కాదు.. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ల మధ్య జరుగుతోన్న యుద్ధాన్ని పరిశీలిస్తే పరిస్థితులు ఇట్టే బోధపడతాయి. దాదాపు 1990లో ఓ సంస్థ సర్వే ప్రకారం పాకిస్థాన్ తో సుమారు 1000 గంటలపాటు భారత్ యుద్ధం చేస్తే.. అందుకు రూ. 27 వేల కోట్ల ఖర్చువుతుందని ఓ అంచనా. దాదాపు 4 దశాబ్దాల క్రితం జరిగిన తర్వాత ఈ సర్వేను పరిశీలిస్తే.. ప్రస్తుతం ఇదే సమయంలో పాక్ తో యుద్ధానికి దిగితే భారత్ కు అయ్యే ఖర్చు విలువ దాదాపు కొన్ని వందల రెట్లు పెరిగే అవకాశముంది. నాడు యుద్ధ ఖర్చు వేల కోట్లలో ఉంటే.. నేడు అది లక్షల కోట్లలోకి ఎగబాకిందన్నది సుస్పష్టం. అలాగే పాకిస్థాన్ కు సైతం దాదాపుగా ఇదే రీతిలో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కానుంది.

**ఆ రంగానికే భారీగా నిధులు..**

అలాగే ప్రతి ఏటా బడ్జెట్ కేటాయింపుల్లో రక్షణ రంగానికి భారీగా కేంద్రం నిధులు కేటాయిస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. గతేడాది అంటే.. 2024-25 మధ్య రక్షణ రంగానికి రూ. 6.21 లక్షల కోట్లు కేటాయించింది. ఒకవేళ యుద్ధం జరిగితే మాత్రం ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుదన్నది ఎవరు కాదనలేని సత్యం. ఇక భారత్ లో విదేశీ మారక నిల్వలు సైతం రూ.681.15 బిలియన్ డాలర్లు ఉన్నాయి. ఇవి కూడా యుద్ధ అగ్ని గుండంలో సమిధి కాక తప్పదనే వాదన కూడా వినిపిస్తోంది.

**ఒక వేళ యుద్ధం జరిగితే మాత్రం..**

ఈ యుద్ధం కారణంగా రెండు దేశాల్లోని దాదాపు అన్ని రంగాలపై పన్నులు విధించే అవకాశముంది. ఇది సామాన్యుడిపై సైతం భారం పడే అవకాశముంది. ఇది ప్రపంచ మార్కెట్ లో భారత్ తయారు చేసే ఉత్పత్తులపై పడే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్ లో జీఎస్టీ పేరిట ప్రతి దానిపై పన్ను పోటు తప్పడం లేదు. ఇక యుద్ధం జరిగితే మాత్రం పన్ను పోటు అలా ఇలా కాదు.. ఓ రేంజ్ లో ఉంటేందనే వాదన ఉంది. అలాగే సబ్సిడీ మీద ప్రభుత్వం పలు పథకాలను అందిస్తోంది. వీటికి సైతం దాదాపుగా కోత పడే అవకాశముంది. అలాగే రుణాల కోసం అంతర్జాతీయ ద్రవ్య నిధుతోపాటు ప్రపంచ బ్యాంకుల ముందు ఈ దేశాలు మోకరిల్లే పరిస్థితి ఏర్పడుతోంది.

**వార్ ట్యాక్స్ అంటే..**

యుద్ధం అంటేనే విపత్కర పరిస్థితుల్లో చోటు చేసుకుంటుంది. సాధారణ సమయంలో ప్రజలపై పన్నులను ప్రభుత్వం విధిస్తోంది. కానీ యుద్ధం జరిగితే మరిన్ని నిధులు ప్రభుత్వానికి అత్యవసరమవుతాయి. అలాంటి వేళ.. వార్ ట్యాక్స్‌ను ప్రభుత్వం విధిస్తుంది. అది కూడా ఎందుకంటే.. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. సైనికులు కోసం.. యుద్ధ సామాగ్రి కోసం, వారికి ఆహారం అందించడం కోసం, సైనికులను తరలించేందుకు తదితర అంశాలు చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం. అందుకు భారీగా నిధులు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వార్ ట్యాక్స్ విధించే అవకాశముంది.

**ఇప్పటికే పరిస్థితి దారుణం..**

ఇప్పటికే భారత్, పాకిస్థాన్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇరుదేశాలూ పలు ఆంక్షలు విధించుకున్నాయి. అందులో భాగంగా ఇరు దేశాలు తమ గగనతలంలో ప్రత్యర్థి దేశాల విమాన రాకపోకలపై నిషేధం విధించుకున్నాయి. ఈ కారణంగా భారత్ నుంచి యూరప్, బ్రిటన్, ఉత్తర అమెరికా దేశాలకు వెళ్లే విమానాలు.. పాక్ గగన తలం నుంచి కాకుండా.. మరో మార్గం ద్వారా పయనిస్తున్నాయి. ఈ విధంగా నిషేధం విధించిన కొద్ది రోజులకే ఇరు దేశాల విమానయాన సంస్థలకు బిలియన్ల డాలర్ల మేర నష్టం వాటిల్లిన సంగతి అందరికీ తెలిసిందే. ఆయా విమానాల దూరాభారం పెరగడం, అధిక సమయం ప్రయాణించడంతో పాటు విమానయాన సంస్థలకు అదనపు సిబ్బందిని ఉద్యోగాల్లోకి తీసుకోవాల్సి ఉంది. తద్వారా ఏడాదికి రూ. 6 వందల మిలియన్ల మేర ఖర్చువుతోందని అంచనా వేస్తున్నారు.

**ఒక్కటి కాదు.. అన్ని రంగాలకు దెబ్బే..**

మరోవైపు గతంలో పాక్ తో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. ఈ సింధు జలాలతోపాటు దాని ఉపనదుల నీటిని సైతం పాక్ లో పంటల సాగుకు వినియోగిస్తారు. ఈ నీరు ఆ దేశానికి వెళ్లక పోవడంతో.. ఆ దేశంలో పంట భూములు ఏడారిగా మారే అవకాశముంది. యుద్దం జరిగితే.. అది కాశ్మీర్ పర్యటకంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కాశ్మీర్ పర్యాటకంపై వేలాది కుటుంబాలు జీవనోపాధిని పొందుతున్నాయి. అవి సైతం కోల్పోయే పరిస్థితి ఏర్పడనుంది. దీంతో రాష్ట్రంలో ఆదాయం భారీగా తగ్గనుంది. ఏదీ ఏమైనా యుద్ధం జరిగితే మాత్రం.. ఆ ప్రభావం ప్రజలపై పన్నుల రూపంలో నడ్డి విరచనున్నాయన్నది ఎవరి కాదనలేని సత్యం. ఎందుకంటే.. యద్దంలో గెలిచినా.. ఓడినా ఆ ప్రభావం ఆ దేశ ప్రజలపై ఏదో రూపంలో ప్రభావం చూపనున్నదన్నది సుస్పష్టం.

# నేడు కేంద్ర కేబినేట్ కీలక సమావేశం



ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్‌ల మధ్య పరిస్థితులు భగ్గుమంటున్నాయి. ప్రతిదాడి కోసం భారత్ పక్కాగా ప్రణాళికలు రెడీ చేస్తుంది. ఈ తరుణంలో మే 7న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో సరిహద్దుల్లో భద్రతా పరిస్థితులతో పాటు పలు విషయాలపై చర్చించనున్నారు. ఇప్పటికే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రధాని మోదీ 48 గంటల్లోనే రెండుసార్లు భేటీ అయిన విషయం తెలిసిందే. అనంతరం జరగనున్న ఈ కేబినేట్ మీటింగ్‌పై అందరిలో ఆసక్తిని కలిగిస్తుంది. ఉగ్రదాడి జరిగిన సమయం నుంచి దేశంలో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. పాక్ విషయంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ప్రపంచదేశాలు అన్నీ ఆసక్తిగా గమనిస్తున్నాయి. దేశ భద్రతపై ప్రధాని మోదీ గత కొన్ని రోజులుగా వరుస భేటీలు నిర్వహిస్తుండటంతో పాక్‌లో అలజడి రేగుతుంది. ఇలాంటి సమయంలో మరోసారి కేబినేట్ సమావేశం జరగనుంది. దాయాది దేశానికి ఎలా బుద్ధి చెప్పాలి వంటి అంశాల గురించి చర్చించనున్నారు. భారత్‌పై పాక్ వైమానిక దాడులకు దిగితే ఎలా వ్యవహరించాలి..? ప్రజలు ఆందోళనకు గురికాకుండా ఎలాంటి సూచనలు చేయాలి..? దేశంలో అత్యవసరమైన కీలకమైన కర్మాగారాలు ఎక్కడ ఉన్నాయి..? ఏదైనా ప్రమాధం జరిగితే హుటాహుటిన ప్రజల్ని తరలించే మార్గాలు ఏంటి..? వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ప్రధాని మోదీ ఇప్పటికే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అజిత్ ధోవల్‌తో పాటు హెూంమంత్రి అమిత్‌షాలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల కేబినేట్ కమిటీ (సీసీఎస్) పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా సింధూజలాల ఒప్పందంపై ఆంక్షలు. దౌత్య సంబంధాల తగ్గింపు, అటారీ సరిహద్దు మూసివేత, పాక్ జాతీయుల వీసా రద్దు, గగనతలాన్ని మూసివేయడం వంటి నిర్ణయాలను భారత్ తీసుకుంది.

# పాత బంకర్లను పునురుద్ధరిస్తున్న ఇండియన్ ఆర్మీ

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. పాక్ ఉగ్రవాదులను వెంటాడి వేటాడుతామంటూ భారత్ భీషణ ప్రతిజ్ఞ చేయడంతో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఢిల్లీ ముంబై సహా దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌కు భారత్ సిద్ధమవుతుండగా, ఇదే సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి దశాబ్దాల నాటి పాత బంకర్లను పునరుద్ధరించే పనులను ఇండియన్ ఆర్మీ చేపట్టింది. కంచుకోట లాంటి ఈ బంకర్లను 1965, 1971 యుద్ధ సమయాల్లో ఆర్మీ వినియోగంలోకి తెచ్చింది. ఇప్పుడు మరోసారి వాటిని పునరుద్ధరిస్తూ ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది.

**బంకర్లలో షెల్టర్**

జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దుల వద్ద బలగాలు మరింత అప్రమత్తత పాటిస్తున్నాయి. అత్యవసర పరిస్థితి అంటూ వస్తే సరిహద్దులకు సమీపంలోనే జనవాసాలను ఖాళీ చేయించి వారిని కొత్తగా నిర్మించిన అండర్‌గ్రౌండ్ బంకర్లకు తరలించనున్నారు. సున్నిత ప్రాంతాలైన ఉరి నుంచి నౌషెరా సెక్టార్ వరకూ ప్రజలను ఆ బంకర్లకు తరలిస్తారు. ఎల్ఐసీ, అంతర్జాతీయ సరహద్దులకు సమీపంలోని ఈ బంకర్లలో నీటి సరఫరా, కనీస అవసరాలను అందుబాటులో ఉంచనున్నారు. యుద్ధం అంటూ మొదలైతే ఆ ప్రభావం మొదటగా ఎల్ఓసీ వెంబడి ప్రజలపై పడే అవకాశం ఉండటంతో ముందస్తు భద్రతా చర్యలను ఆర్మీ చేపడుతోంది.



**ఎయిర్ రైడ్ సైరన్ టెస్ట్**

కాగా, శ్రీనగర్‌లో దాల్‌లేక్ సమీపంలో ఎయిర్ రైడ్ సైరెన్ మాక్ డ్రిల్స్‌ను మంగళవారంనాడు నిర్వహించారు. హైఅలర్ట్ పరిస్థితుల్లో స్థానిక అధికారులు, భద్రతా అధికారులను అప్రమత్తం చేయడానికి లౌడ్ సైరన్ డ్రిల్స్ జరిపారు. జమ్మూకశ్మీర్‌లోని పూంచ్, రాజౌరి జిల్లాలో భద్రతను మరింత ఎక్కువ చేశారు. కీలకమైన మార్గాల్లో వాహనాల తనిఖీలను మరింత కట్టుదిట్టం చేశారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు కేంద్రం కొత్త పథకం



రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త పథకం ఉపశమనం కలిగించనుంది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ పథకం కింద బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం ఎప్పటి నుంచి మే 5, 2025 సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ పథకానికి 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఎవరైనా మోటారు వాహనం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైతే, ఈ పథకం కింద దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వారికి ఉచిత చికిత్స లభిస్తుంది . ప్రమాద బాధితుడు ప్రభుత్వ లేదా నియమిత ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స పొందవచ్చు. డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పథకం కింద, బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుంచి తదుపరి ఏడు రోజుల వరకూ గరిష్ఠంగా రూ. 1,50,000 వరకు ఉచిత చికిత్స అందుతుంది. ప్రభుత్వం "నియమించిన" ఆసుపత్రులలో మాత్రమే ఈ సౌకర్యం పూర్తిగా వర్తిస్తుంది. ఒక నివేదిక ప్రకారం, ఈ పథకాన్ని అమలు చేయడానికి జాతీయ ఆరోగ్య అథారిటీ రాష్ట్ర పోలీసులు, ఆసుపత్రులు, రాష్ట్ర ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. దాదాపు 4 లక్షల మంది తీవ్రంగా గాయపడుతున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం, రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువగా నష్టపోతోంది ద్విచక్ర వాహనదారులు, పాదచారులే.

## అందుకే కశ్మీరీ ట్రిప్‌ను ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు



**రాంచీ:** కశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు ఇంటెలిజెన్స్ శాఖ నివేదిక ఇవ్వడం వల్లే ప్రధాని మోదీ తన పర్యటనను రద్దు చేసుకున్నట్లు కాంగ్రెస పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తెలిపారు. రాంచీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెహల్గామ్ దాడి ఘటనలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, దానికి ప్రభుత్వానిది బాధ్యత కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వైఫలం జరిగినట్లు ప్రభుత్వం అంగీకరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ బాధ్యత తీసుకోలేమా అని ఆయన అడిగారు. ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చినా, పెహల్గామ్‌లో కేంద్ర ప్రభుత్వం ఎందుకు అదనపు భద్రతను పెంచలేదని ఖర్గే ప్రశ్నించారు. కానీ పెహల్గామ్ ఘటన నేపథ్యంలో ప్రభుత్వానికి అండగా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందన్నారు. పార్టీ కన్నా ముందు దేశం నిలుస్తుందన్నారు. రాజకీయ విభజనల కన్నా.. జాతి ఐక్యత కీలకమని అంగీకరించారు.

## సీఎం మమతా బెనర్జీ వేప మొద్దుల్ని దొంగలించారా?



**కోల్‌కతా:** ఆలయంలో విగ్రహం కోసం ఒడిశా నుంచి సీఎం మమతా బెనర్జీ వేప మొద్దుల్ని దొంగలించారా? అంటే అవుననే అంటున్నారు ఒడిశా బీజేపీ నేతలు పశ్చిమ బెంగాల్ దిఘూలో జగన్నాథుడి పాలరాతి విగ్రహం ప్రతిష్ఠాపన జరిగింది. ఈ ఆలయంలో విగ్రహం కోసం ఒడిశా నుంచి మమతా వేప మొద్దులు దొంగిలించదని ఒడిశా బీజేపీ నేతలు మమతా బెనర్జీపై ఆరోపణలు చేశారు. అయితే, ఆ ఆరోపణల్ని దీదీ ఖండించారు. బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నా ఇంట్లోనే నాలుగు వేప చెట్లు ఉన్నాయి. దొంగిలించాల్సిన పనిలేదని వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో జగన్నాథ స్వామిని పూజించడం నేరమా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ, ఒడిశా బీజేపీ పాలనలో పశ్చిమ బెంగాల్ వలసకూలీలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.

## వరల్డ్ బెస్ట్ ఇండియన్ మద్యం బ్రాండ్.. ఫుల్లు రూ. 2వేలే!

భారతీయులు స్వభావ సిద్ధంగా బలమైన, గాఢమైన రుచులను రంగులను ఇష్టపడతారు అందుకేనేమో మన దేశంలో మద్యం వినియోగంలో విస్కీ, బ్రాందీ, రమ్, బీర్ లకే ఎక్కువ డిమాండ్. అయితే విస్కీ, బ్రాందీ, రమ్‌లకు బ్రిటిష్ పాలన నాటి నుంచే ఆదరణ బాగా ఉంది. ముఖ్యంగా విస్కీ,ఎప్పటి నుంచో మద్యం ప్రియులకు ప్రధాన ఎంపికగా నిలిచింది. రమ్ బ్రాందీ విస్కీలు అందరికీ అందుబాటు ధరలలో సులభంగా లభించే మద్యం రకాలుగా మారాయి. వోడ్కా కూడా ఇటీవలి కాలంలో పుంజుకుంటుండగా. వీటన్నింటి తర్వాత స్థానం వైన్‌కు దక్కింది. అయితే మన దేశంలోని మద్యపాన ప్రియుల్లో అనేకమంది దాదాపుగా మర్చిపోయిన ఒక మద్యం వెరైటీ ఒకటి ఉంది అది జిన్. లైట్ కలర్‌లో, సున్నితమైన రుచులతో ఉండటంతో, భారతీయ అభి'రుచుల'ను అది అంతగా సంతృప్తి పరచలేకపోయింది. అంతేకాకుండా జిన్ గురించి ప్రచారం కూడా తక్కువే. అందుకే చాలా మందిలో జిన్ ను ఎలా తాగాలో, ఏ కాక్‌టెయిల్స్‌లో ఉపయోగించాలో అవగాహన లేకపోయింది. దాంతో పెద్దగా ఎవరూ పట్టించుకోని రకంగా జిన్ మిగిలిపోయింది. అయితే ఇప్పుడిప్పుడే విస్తరిస్తున్న గ్లోబల్ కాక్‌టెయిల్ కల్చర్ జిన్ వినియోగానికి ఊపునిస్తోంది. తరచుగా కాక్‌టెయిల్స్‌లో కలుపుకుని జిన్‌ను సేవించడం ఓ ప్రత్యేకమైన వెస్ట్రన్ డ్రింకింగ్ కల్చర్. ఇలాంటి శైలి ఇప్పుడ మను నగరాల్లో మాత్రమే క్రమంగా అభివృద్ధి చెందుతోంది. గ్రేటర్ దాన్, హాపుసా వంటి భారతీయ క్రాఫ్ట్ జిన్‌ల ఆవిర్భావంతో, నగరాల్లో యువత, ప్రయోగాలకు వెరవని ఆల్కహాల్ ప్రియుల వల్ల జిన్ కు ఆదరణ పెరుగుతోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.